

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

11-1-2025 శనివారం సంపుటి: 30 సంచిక: 344 పేజీలు: 10+4 వెల: 6.50


అంతరిక్షంలో చైనా 'త్రీ గోర్జెస్' డ్యామ్!

5లో

ఇండియా కూటమి తాత్కాలికం కాదు.. శాశ్వతం: ఫరూక్

# 26నుంచి నాలుగు కొత్త పథకాలు



## కలెక్టర్లు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

## పంటలు వేయకపోయినా వ్యవసాయయోగ్య భూములకు 'భరోసా'

## రాష్ట్రంలో 'వన్ రేషన్, వన్ స్టేట్' అమలు చేస్తాం

## భూమిలేని కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా

## కలెక్టర్ల సదస్సులో సీఎం రేవంత్ దిశానిర్దేశం



శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన కలెక్టర్ల సదస్సులో సిఎం రేవంత్, డి.సిఎం భట్టి, మంత్రి ఉత్తమ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి10:** పేదల సంక్షేమం..రాష్ట్ర అభివృద్ధి తమ ప్రభుత్వానికి రెండుకళ్లలాంటివని ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం పేదలకోసం పని చేస్తుందనే నమ్మకం... విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపైనే ఉందని అన్నారు. జిల్లా కలెక్టర్లే ప్రభుత్వానికి అస లైన ప్రతినిధులని, ప్రభుత్వానికి మంచి పేరు రావాలన్నా, గొప్ప పేరు రావాలన్నా కలెక్టర్లే నిర్ణయాత్మక పాత్రను పోషిస్తారని ముఖ్యమంత్రి అన్నారు.సచివాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్లసదస్సులో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలు, ఆయా పథకాలకు అవసరమైన వివరాల సేకరణ, లబ్దిదారుల జాబితాల తయారీపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలై నందున ఈ జనవరి 26న జరిగే గణతంత్ర వేడుక లకు అత్యంత ప్రాధాన్యముందని, అదే రోజున నాలుగు అత్యంత ప్రతిష్టాత్మకమైన పథకాల అమ లుకు ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుడుతుందని సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఇటీవల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల గణన సర్వేను విజయ వంతంగా పూర్తిచేసినందుకు అన్నిజిల్లాల కలెక్టర్లను అభినందించారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు, అమలు చేసే పథకాలన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లేది కలెక్టర్లేనని.. వారి పనితీరే ప్రభుత్వ పని తీరుకు కొలమానమవు తుందని అన్నారు. కలెక్టర్లు ఎప్పటికప్పుడు తమ పనితీరును మెరుగుపరుచుకోవాలని >>2

## నేనూ మనిషినే.. తప్పులు సహజం

### - ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 10:** రాజనీతి కలిగిన వ్యక్తులు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందని, ప్రజాసేవ చేయాలన్న మిషన్ తీసుకోవడం కోసం రావాలని, సొంతలక్ష్యాలు నెరవేర్చుకోవడంకోసం కాదని ప్రధాని మోడీ అన్నారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమ యంలోచేసిన పాతప్రసంగాలను ప్రస్తావించిన మోడీ అప్పుడు నేనే ఏదో అని ఉంటాను. పొరపాట్లుజరుగుతాయి. నేనూ మనిషినే భగ వంతుడిని కాదు కదా అని వ్యాఖ్యానించారు. ప్రముఖ వ్యాపారవేత్త జెరోధా వ్యవస్థాపకుడు నిఖిల్‌కామత్ నిర్వహించిన పోడ్‌కాస్ట్‌లో మోడీ రెండు గంటలపాటు కామత్‌ప్రశ్నలకు సుదీర్ఘ సమాధానాలిచ్చారు. తొలి >>2



## బెనిఫిట్‌షోలు రద్దని మళ్లీ పర్మిషనా?

### సర్కార్ తీరును తప్పుపట్టిన హైకోర్టు

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త :** రాష్ట్రలో కొత్త సినిమాలకు సంబంధించి బెనిఫిట్ షోలు రద్దని ప్రకటించి, మరి మళ్లీ అదనపు షోలు వేసుకునేందుకు ప్రత్యేక పర్మిషన్లు ఇవ్వడం ఎందుకని హైకోర్టు ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వ తీరును తప్పు పట్టింది. తెలంగాణలో సినిమా టికెట్ల ధరలు, ప్రత్యేక ప్రదర్శనలపై దాఖలైన పిటిషన్‌పై ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. రామ్ చరణ్ నటించిన గేమ్ చేంజర్ సినిమాకు టికెట్ల ధరల పెంపు, ప్రత్యేక ప్రదర్శనలపై శుక్రవారం తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రదర్శనలకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. తాజా పరిణామాల దృష్ట్యా బెనిఫిట్ షోలు రద్దు చేశామంటూ, పరోక్షంగా ప్రత్యేక షోలకు అనుమతి ఇవ్వడమేం టని తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రశ్నిం >>2

## వ్యవసాయ కార్పొరేషన్ల ప్రక్షాళన!

### కొన్నింటిని మూసివేసే అవకాశం

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త :** వ్యవసాయ శాఖలో ఉన్న కార్పొరేషన్ల అన్నిం టినీ కలిపిఒకే కార్పొరేషన్‌గా చేసే దిశగా అడు గులు పడుతున్నాయి. ఇందుకు సంబంధించి ఇప్పటికే వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు కసరత్తు మొదలుపెట్టినట్టుగా సమాచారం. ఈ జాబితాలో ఆగ్రోస్, హాకా, హార్టికల్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, సీడ్ కార్పొరేషన్, సీడ్ సర్టిఫికేషన్, గిడ్డంగుల కార్పొరేషన్ ఉన్నట్టుగా సమాచారం. కాగా వ్యవసాయ శాఖ అనుబంధ కార్పొరేషన్ల పనితీరుపై రాష్ట్రసర్కార్ తీవ్ర అసంతృప్తిగా ఉన్నట్టు తెలుస్తోంది. కొన్ని కార్పొరేషన్లతో రాష్ట్ర ఖజానాకు నయాపైసా లాభంలేదని, ఇదే సమయంలోరైతులకు కూడా పెద్దగా ఉపయోగపడినా దాఖలాలు లేవనే అభి ప్రాయంలో ఉంది. మరీ ముఖ్యంగా ఆగ్రోస్, హాకా, సీడ్ కార్పొరేషన్, సీడ్ సర్టిఫి కేషన్, గిడ్డంగుల కార్పొరేషన్ల పని >>2



## కెటిఆర్, అరవింద్ ఒత్తిడివల్లే నిధుల బదలీ

### నేను నిమిత్తమాత్రుడినే: ఎసిబికి వాంగ్మూలం ఇచ్చిన బిఎల్ఎన్ రెడ్డి

### కొనసాగుతున్న 'ఫార్ములా' విచారణలు



**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫార్ములా ఈ కార్ రేసు కేసుకు సంబంధించి ఎసిబి మొదటి దఫా విచారణ పూర్త య్యింది. ఈ కేసులో మూడవ నిందితుడుగా వున్న హెచ్ఎండిఎ విశ్రాంత చీఫ్ ఇంజనీర్ బిఎల్ఎన్ రెడ్డిని ఎసిబి అధికారులు శుక్రవారం నాడు ఆరు గంటల పాటు సుధీర్ఘంగా విచారించారు. ఉదయం 11 గంటలకు బిఎల్ఎన్ రెడ్డి బంజారాహిల్స్‌లోని ఎసిబి ప్రధాన కార్యాలయానికి వెళ్లగా సాయంత్రం ఐదు గంటల వరకు ఆయనను అధికారులు విచారించారు. ఎసిబిఅధికారుల బృందం బిఎల్ఎన్ రెడ్డిని 30కి పైగా ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేశారని తెలిసింది. ఇడి అధికారుల ప్రశ్నలకు బిఎల్ఎన్ రెడ్డి కొంతమేర ఇబ్బందులకు గురైనా ఆ తరువాత ఏమాత్రం సంకోచించకుండా అప్పట్లో జరిగిన విషయాలను వివరించారని సమాచారం.

తాను హెచ్ఎండిఎలో ఒక ఉద్యోగిని మాత్రమేనని, అప్పట్లో తనకు బాస్‌గా వున్న సీనియర్ ఐఎఎస్ అధికారి అర్వింద్ కుమార్ ఆదేశాల మేరకే నిధులను బదలాయించానని చెప్పారని తెలిసింది. ఇదే సమయంలో అప్పటి మంత్రి కెటిఆర్ నుంచి కూడా తనకు ఒత్తిళ్లు వచ్చాయని, ఈ క్రమంలోనే తాను హెచ్ఎండిఎకు చెందిన 55 కోట్ల రూపాయ లను ఎఫ్ఇఒకు బదలీ చేసినట్లు ఆయన అంగీకరిం చారని తెలిసింది. నిధుల బదలాయింపు చట్ట ప్రకారం జరగలేదని, అయితే పై అధికారిగా వున్న అర్వింద్ కుమార్ ఆదేశాలను తాను పాటించాల్సి వుందని ఆయన చెప్పినట్లు తెలిసింది. ఫార్ములా ఈ కార్ రేసు గురించి తనకు పెద్దగా తెలియదని, ఈ రేస్ జరుగుతున్న సమయంలో తాను పదవీ విరమణకు దగ్గరగా వున్నానని, ఆ >>2

## యాసంగిలో 9.68 లక్షల ఎకరాలకు సాగునీరు: మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్, జనవరి 10,ప్రభాతవార్త:** శ్రీరామసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు చివరి వరకు సాగునీరు నీరు విడుదల చేసేందుకు ఆన్ అండ్ ఆఫ్ విధానం ఆచరిం చాలని రాష్ట్రపౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జలసౌధలో ఆయన ఎస్సారెస్పీ ప్రాజెక్టు అధికారులతో సమీక్ష నిర్వహించారు. యాసంగిలో 9.68లక్షల ఎకరాలకు సాగు నీరు అందిం చాలని ఆయన సూచించారు. ఎస్సారెస్పీ నుంచి చివరి తడి ఎప్రిల్ 8వరకు వస్తుందని ఆయన వివరించారు. ఎల్ఎండికి ఎగువన 5,40,171 ఎకరాలకు సాగునీరు ఎస్సారెస్పీనుంచి నిజామాబాద్,జగిత్యాల,పెద్దపల్లి,కరీంనగర్ జిల్లాకు అందుతుందని అదేవిధంగా ఎల్ఎండి కింద 361078ఎకరాకలకు వరంగల్, కరీంనగర్, జిల్లాలోని పంటపొలాలకు ఎస్సారెస్పీ నీరు పారుతోందని తెలిపారు. ఎల్ఎండికి ఎగువన 77.76టిఎంసిలు నీరు అవసరం ఉందని ఎల్ఎం డికి దిగువన 49.89 టిఎంసిలు అవసరం అవుతాయని ఆయన >>2

## న్యూయార్క్‌ను తలపించేలా 'ఫోర్త్‌సిటీ' నిర్మాణం

### హైదరాబాద్‌లో పెట్టుబడులకు తరలిరండి: సిఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశంలో సిఎం రేవంత్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి10:** తెలంగాణను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేలా ప్రణాళిక రూపొందించామని, తెలంగాణఏర్పడి దశాబ్దం గడుస్తోంది.. తెలంగాణ అభివృద్ధికి సంబంధించి మాకో కల ఉంది.. అదే తెలంగాణ రైజింగ్ అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.హైదరాబాద్‌లో నిర్మించ తలపెట్టిన ఫోర్త్ సిటీ... న్యూయర్క్, లండన్, టోక్యో, సియోల్, దుబాయ్ వంటి నగరాలతో పోటీ పడేలా ఉంటుందని పేర్కొన్నారు. శుక్రవారం గచ్చిబౌలిలో నిర్వ హించిన సిఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో సిఎం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారతదేశం లోనే గొప్ప నగరంగా ఫ్యూచర్ సిటీని నిర్మించాలను కుంటున్నామని,ఇందులోసేవారంగం మాత్రమే ఉంటుందని సిఎం తెలిపారు. ఫ్యూచర్ హైద >>2

## సంక్రాంతి ప్రత్యేక రైళ్లు

**తార్నాక, జనవరి 10 ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగ సీజన్ దృష్ట్యా అదనపు రద్దీని తగ్గించడానికి ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే శుక్రవారం వెల్లడించింది. వివిధ గమ్యస్థానాల మధ్య జనవరి నెలలో సంక్రాంతి ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. ఇప్పటివరకు జోన్ సంక్రాంతి సీజన్లో 188 ప్రత్యేక రైళ్లను ప్రకటించింది, మరో 178 ప్రత్యేక రైళ్లు జోన్‌గుండా వెళుతున్నాయి. దీనితో మొత్తం 366 ప్రత్యేక రైళ్ల సర్వీసులు ఉన్నాయి. ఈ రైళ్లలో ఎక్కువ భాగం రద్దీగా ఉండే సెలవు దినాలలో నడపబడుతున్నాయి మరియు ఈ రైళ్లు రెండు తెలుగురాష్ట్రాల మధ్య మాత్రమే కాకుండా ఇతర ప్రసిద్ధ గమ్యస్థానా లకు కూడా నడపబడుతున్నట్లు అధికారులు చెప్పారు. చర్లపల్లి నూతన రైల్వే టెర్మి నల్ ప్రారంభోత్సవాన్ని పరిగణనలోకి >>2

## మంటల్లో అమెరికా

### రెండు రాష్ట్రాల్లో మొదలై వ్యాపిస్తున్న కార్చిచ్చు

### లాస్ ఏంజెల్స్, కాలిఫోర్నియాలో భారీ నష్టం

### పదికి పెరిగిన మృతులు



కాలిఫోర్నియాలో వ్యాపించిన కార్చిచ్చులో దగ్ధమవుతున్న వాహనాలు

**లాస్‌ఏంజెల్స్, జనవరి 10:** అమెరికాలోని లాస్ ఏంజెల్స్, కాలిఫోర్నియా రాష్ట్రాల్లో కొనసాగుతున్న కార్చిచ్చుకు భారీనష్టం వాటిల్లుతోంది. పొగ, మంటలు అంతరిక్షంలోని ఉపగ్రహాలకు కూడా స్పష్టంగా కనిపిస్తున్నాయి. పూర్తిగా కాలి బూడిద అయిన గృహాలతో ఈప్రదేశం మరుభూమిని తలపిస్తోంది. తాజాగా మృతుల సంఖ్య పెరిగి పదికి చేరింది లాస్‌ఏంజెల్స్ కౌంటీ మెడికల్ ఎగ్జామినర్ గణాంకాలను వివరిస్తూ మృతులను ఇంకా గుర్తించాల్సి ఉందన్నారు. మాక్సర్ సంస్థ విడుదలచేసిన శాటిలైట్ చిత్రాల్లో పాలిసాడ్స్ ఫైర్, ఎటన్‌ఫైర్ సృష్టించిన భీభత్సాన్ని కళ్లకు కట్టాయి. దహనమైన ప్రదేశాలను ఫోటోల్లో ప్రత్యేకమైన రంగులో కనిపించేటట్లు ఈసంస్థ రూపొందించింది. చెట్లు,చేమలు ఈ చిత్రాల్లో ఎరుపురంగులో కనిపించాయి. నలుపురంగులో దగ్ధం అయిన ప్రాంతాలు కనిపిస్తున్నాయి. మంటలకు కాలిపోయిన దగ్ధమైన ప్రాంతాలు కూడా కనిపించాయి. పాలిసాడ్స్, ఎటన్‌ఫైర్‌లు కలిపి మొత్తం 34 వేల ఎకరాలను కాల్చి బూడిదచేసాయి. కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్ కారణంగానే అపార నష్టం వాటిల్లిందని కొత్త అద్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విమర్శించారు. >>2



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన ప్రైవేటు బస్సు

### ఘోర ప్రమాదం

## లారీని ఢీకొన్న ప్రైవేటు బస్సు

### ఐదుగురు స్పాట్‌లోనే మృతి

### మరో నలుగురి పరిస్థితి విషమం

### 17 మందికి గాయాలు

### మంచు కమ్ముకొనడం వల్లే ప్రమాదం

### సూర్యాపేట జిల్లా చివ్వేల ఐలాపురం వద్ద దుర్ఘటన

### మృతులంతా ఒడిశా వాసులుగా గుర్తింపు

**నడిగూడెం (సూర్యాపేట), జనవరి 10, ప్రభాతవార్త, :** బతుకు తెరువు నిమిత్తం వెళ్తూ రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడ్డారు. ఉపాధి నిమిత్తం పక్క రాష్ట్ర మైన ఒడిశా నుండి ప్రైవేటు బస్సులో బయలుదేరిన వారు అనుకోకుండా జరిగిన రోడ్డుప్రమాదంలో క్షతగా త్రులుగా మారారు. గాఢ నిద్రలో ఉన్న వారు జరిగిన ప్రమాదంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ప్రయాణంలో ఉన్న సమయంలో ఒక్కసారిగా పెద్ద శబ్దం రావడంతో ఏమి జరిగిందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రైవేట్ ట్రావెల్స్ తీవ్రస్థా యిలో దెబ్బతింది. బస్సు ముందు భాగమంతా నుజ్జు నుజ్జు అయింది. ఒడిశానుండి హైదరాబాదుకు వెళ్తున్న ప్రైవేటు బస్సు సూర్యాపేట జిల్లా చివ్వెంల ఐలాపురం వద్ద ఆగి ఉన్న లారీని వెనకనుండి బలంగా ఢీకొట్ట డంతో ఐదుగురువ్యక్తులు అక్కడికక్కడేమృతి చెందారు. మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉండ టంతో మెరుగైన వైద్యంనిమిత్తం హైదరాబాద్ >>2

## భద్రాద్రిలో 'వైకుంఠ' శోభ

### కనులారా వీక్షించిన అశేష భక్తజనం

### దర్శించిన మంత్రి తుమ్మల, ఇతర ప్రజాప్రతినిధులు

**భద్రాచలం, జనవరి 10, ప్రభాతవార్త :** బంగారు గరుడ వాహనంపై శ్రీమన్నారాయణుడు, స్వర్ణగజ వాహనంపై సీతా మహాలక్ష్మి అమ్మవారు, పసిడి హనుమద్‌వాహనంపై లక్ష్మణ స్వామి వార్లు భక్తుల జయజయ ధ్వానాలతో మంగళవాయిద్యా లతో శ్రీస్వామి వారి అంతరాలయం నుంచి విహరిస్తూ శుక్ర వారం ఉదయం 5 గంటలకు వేదఘోష నడుమ వైకుంఠ ద్వారం ద్వారా భక్తజనులకు దర్శనమిచ్చిన దృశ్యం భూలోకంలో వైకుం ఠాన్ని తలపించింది. దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్స >>2




భద్రాచలంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల దృశ్యం



శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన సదస్సుకు హాజరైన కలెక్టర్లు

# నాలుగు కొత్త పథకాలు

>> సూచించారు. కొంతమంది కలెక్టర్లు ఇప్పటికీ ఆఫీసుల్లోనే కూర్చొని పని చేయాలనుకుంటున్నారని, క్షేత్ర స్థాయి పర్యటనలకు వెళ్లాలని గతంలో చెప్పిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. సమస్యలు వచ్చినప్పుడు సమర్థవంతంగా ఎదుర్కోవాలని అప్రమత్తం చేశారు. జనవరి 26 తరువాత జిల్లాలో పర్యటించనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఆకస్మిక తనిఖీలు చేస్తానని, ప్రభుత్వ వ్యవస్థలో ఎక్కడ నిర్లక్ష్యంకనిపించినా కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. క్షేత్రస్థాయి అధికారులను కూడా అప్రమత్తం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా ఐఏఎస్ అధికారులతో పాటు ఐపీఎస్ అధికారులు కూడా నెలలో ఒక్కసారైనా బాలికల హాస్టల్స్ విజిట్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అక్కడే రాత్రి బసచేయాలని చెప్పారు. విద్యార్థుల అవసరాలను, ఏమైనా సమస్యలుంటే తెలుసుకొని పరిష్కరించాలనిసూచించారు. ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయికి చేరేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

రైతు భరోసాను ఎకరానికి రూ.12 వేలకు పెంచటంతో పాటు, భూమి లేని నిరుపేద కూలీ కుటుంబాలకు రూ.12 వేల నగదు సాయం అందించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేస్తామన్నారు. ఏళ్లకేళ్లుగా రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డులతో పాటు గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. చారిత్రాత్మకమైన ఈ పథకాలను సమర్థంగా అమలు చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపైనే ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ పథకాల అమలుకు రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో గ్రామ సభలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో వార్డు సభల నిర్వహించాలని సూచించారు. ఈ పథకాల్లో లబ్ధిదారుల ఎంపికకు సేకరించిన వివరాలు, తయారు చేసిన జాబితాలను గ్రామసభల్లోనే వెల్లడించాలని ఆదేశించారు. గతంలో రైతు బంధు పేరిట భారీ ఎత్తున ప్రజాధనం దుర్వినియోగం అయిందని, గత ప్రభుత్వం వ్యవసాయ యోగ్యం కాని భూములకు పంట పెట్టుబడి సాయం అందించిందని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఈసారి అలాంటి పొరపాటు జరగకూడదని ముఖ్యమంత్రి హెచ్చరించారు. అర్హులైన రైతులందరికీ రైతు భరోసా చెల్లించాలని, అదే సమయంలో అనర్హులు ఒక్కరు కూడా లబ్ధి పొందకుండా చూడాల్సిన బాధ్యత కలెక్టర్లపై ఉందని అన్నారు. ప్రతి జిల్లాకు, ప్రతి మండలానికో నోడల్ ఆఫీసర్లను నియమించాలన్నారు. అధికారుల బృందాలు క్షేత్ర స్థాయికి వెళ్లి అనర్హులను గుర్తించాలని చెప్పారు. ఈ సందర్భంగా పలు జిల్లాల కలెక్టర్లు లేవనెత్తిన సందేహాలను ముఖ్యమంత్రి నివృత్తి చేశారు. వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా చెల్లించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వ్యవసాయానికి అక్కరకు రాని భూములను గుర్తించి,వాటిని మాత్రమే ఈ పథకం నుంచి మినహాయించాలన్నారు. రియల్ భూములు, లే అవుట్ భూములు, నాలా కన్వర్ట్ అయిన భూములు, మైనింగ్ భూములు, గోదాములు ఫంక్షన్ హాళ్ల నిర్మించిన భూములు, వివిధ ప్రాజెక్టులకు, అభివృద్ధి పనులకు ప్రభుత్వం సేకరించిన భూములు ఈ అనర్హత జాబితాలోకి వస్తాయని వివరించారు. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల రెవెన్యూ రికార్డులు, డిటిసిపి లే అవుట్ రికార్డులు, సంబంధిత విభాగాల రికార్డుల్లో ఉన్న వివరాల ఆధారంగా ఈ జాబితాలను తయారు చేయాలన్నారు. విలేజ్ మ్యాప్ లతో పాటు అధికారులు ఫీల్డ్ కు వెళ్లి వీటిని ధ్రువీకరించుకొని వీటిని గ్రామ సభలో ప్రచురించాలని చెప్పారు. రైతులకు ఎలాంటి అనుమానాలు అపోహలకు తావు లేదని, పంట వేసినా.. వేయకున్నా.. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరం భూమికి రైతు భరోసా అందుతుందని సిఎం స్పష్టత ఇచ్చారు.

భూమి లేని నిరుపేద ఉపాధి కూలీ కుటుంబాలను ఆదుకునేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించినట్లు సిఎం చెప్పారు. ఆ కుటుంబానికి ఏడాదికి రూ.12 వేల నగదు సాయం అందిస్తామన్నారు. ఏడాదిలో కనీసం 20 రోజులు ఉపాధి హామీ పనులు చేసిన భూమి లేని కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని చెప్పారు. గతంలో ఉన్న అర్హత నిబంధనల ప్రకారమే రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు జారీచేస్తామన్నారు. ఒక వ్యక్తికి ఒకేచోట రేషన్ కార్డు ఉండాలని, ఒకే వ్యక్తికి వేర్వేరు ప్రాంతాల్లో రేషన్ కార్డులు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను సిఎం ఆదేశించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో వన్ రేషన్ వన్ స్టేట్ విధానాన్ని తీసుకురాబోతున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు లబ్ధి దారుల జాబితాలను కూడా గ్రామ సభల్లో వెల్లడించాలన్నారు. గూడు లేని నిరుపేదలకు ఇళ్లను నిర్మించి ఇవ్వాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే ఇందిరమ్మ యాప్ ద్వారా గుర్తించిన 18.32 లక్షలమంది వివరాలను జిల్లాలకు పంపించామన్నారు. అందులో అత్యంత నిరుపేదలుగా గుర్తించిన వారికి మొదటి ప్రాధాన్యమివ్వాలని చెప్పారు. తొలి విడత నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేశామని, ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన వారి జాబితాలను వెంటనే సిద్ధం చేయాలని చెప్పారు. జిల్లా ఇంచార్జ్ మంత్రుల ఆమోదంతో ఈ అర్హుల జాబితాను గ్రామసభల్లో ప్రచురించాలన్నారు.ఈ నెల 11 నుంచి 15 లోగా ఈ పథకాల అమలుకు కావాల్సిన ప్రిపరేటరీ వర్క్ పూర్తి చేయాలని సిఎం సూచించారు. జిల్లా ఇన్ ఛార్జీ మంత్రుల సారథ్యంలో అన్ని జిల్లాల్లో కలెక్టర్లు, నోడల్ అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. 24వ తేదీలోగా గ్రామ సభలు పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ల సదస్సులో సిఎంతో పాటు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క, రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, అన్ని శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# 'ఫోర్త్‌సిటీ' నిర్మాణం

>> రాబాద్‌ని కాలుష్య రహిత సిటీగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఆర్టీసీలోకి 3,200 ఇవి బస్సులను తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఎలక్ట్రిక్ వాహనాలకు రిజిస్ట్రేషన్, రోడ్డు పన్నును తొలగించామన్నారు. దేశంలోనే ఎలక్ట్రిక్ వాహనాలు అత్యంత వేగంగా అమ్ముడవుతున్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని పేర్కొన్నారు. ప్రకృతి విపత్తులను ఎదుర్కొవడానికి హైదరాబాద్ సిద్ధమవుతోందని, వరదలు లేని నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తున్నామని చెప్పారు. 360 కిలోమీటర్ల మేర రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం జరుగుతుందని, దాని చుట్టూ రీజినల్ రింగ్ రైల్‌కు ప్రణాళికలు వేస్తున్నామన్నారు. తెలంగాణ అభివృద్ధిలో తోడ్పడాలని అందరికి విజ్ఞప్తి చేస్తున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో 2050 సంవత్సరానికి అవసరమయ్యే తాగు నీటి అవసరాలకు కావాల్సిన కార్యాచరణను ఇప్పటి నుంచే ప్రారంభించామన్నారు. మూసీ పునరుజ్జీవనంతో 55 కిలో మీటర్ల వరకు మంచినీటితో ప్రవహించేలా చేయనున్నామన్నారు. ఓఆర్ఆర్,ఆర్ఆర్ఆర్‌లను అనుసంధానించే రేడియల్ రోడ్లు కూడా నిర్మించబోతున్నామని, ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్,డిఫెన్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, సోలార్ వంటి పరిశ్రమలు ఏర్పాటు కాబోతున్నాయని వెల్లడించారు. ఈ ప్రాంతాలు తయారీ రంగానికి కేంద్రంగా ఉండబోతున్నాయని తెలిపారు. తెలంగాణకు తీరప్రాంతం లేదని, అందుకే రాష్ట్రంలో డ్రైపోర్టు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఎపిలోని బందర్ ఓడరేవుతో అనుసంధానం చేస్తూ ప్రత్యేక రహదారితో పాటు రైల్వే కనెక్షన్ ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ప్రపంచంలో హైదరాబాద్‌ను చైనాకు ప్లస్ సిటీగా మార్చే వ్యూహంతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఔటర్ రింగ్ రోడ్ బయట ఉన్న గ్రామీణ తెలంగాణలో వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం, కోల్డ్ స్టోరేజీలు, గిడ్డంగుల వంటి పైన దృష్టి పెడతామన్నారు. మన ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందాలని, మార్కెట్లు స్వేచ్ఛగా పనిచేయాలని మేము కోరుకుంటున్నాం.

తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు మాతో కలిసి రండి..రండి.. కలిసి అద్భుతాలు సృష్టిద్దాం అని పిలుపునిచ్చారు. పెట్టుబడులు పెట్టేందుకు ప్రభుత్వంతో కంపెనీలు కలిసి వస్తే అద్భుతాలు సృష్టించవచ్చని, భారతదేశంలోనే కాదు.. ప్రపంచంలోనే అత్యున్నత వ్యాపార సౌలభ్యాన్ని నేను మీకు అందిస్తానని తెలిపారు.

**సిఐఐ ప్రతినిధులతో సిఎం రేవంత్ ముఖాముఖి**

సిఐఐ ప్రతినిధులతో సిఎం రేవంత్‌రెడ్డి ముఖాముఖి నిర్వహించారు. చంద్రమండలానికి వెళ్తున్నాం.. కానీ భూమిపైన ఎలా ఉండాలో మాత్రం తెలుసుకోలేకపోతున్నామని పేర్కొన్నారు. కాలుష్యకారక వాహనాలను ఔటర్ రింగ్ రోడ్డు అవతలికి తరలిస్తున్నామని తెలిపారు. తెలంగాణలో స్వయం సహాయక సంఘాల్లో 67 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని, ప్రభుత్వ కార్యాలయాల్లో స్వయం సహాయక మహిళా సంఘాలతో క్యాంటీన్లు ఏర్పాటు చేయించామన్నారు. మహిళా సంఘాలతో సోలార్ పవర్ స్టేషన్లు ఏర్పాటు చేయిస్తున్నామని, 1000 మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తి చేసేలా మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నామన్నారు.

# మంటల్లో అమెరికా

>> ఒకచిన్నచేపను కాపాడేందుకు దక్షిణ కాలిఫోర్నియాకు నీటిసరఫరాను తగ్గించి తీవ్రనష్టానికి కారణమయ్యారని ట్రంప్ ఆరోపించారు. న్యూసమ్ రాజీనామాచేయాలని డిమాండ్‌చేసారు. తాజాగా ఎలాన్ మస్క్ కూడా ట్రంప్ ఆరోపణల్లో వాస్తవం ఉందన్నట్లు పరోక్ష వ్యాఖ్యలుచేసారు. 2019లో కాలిఫోర్నియాలో అటవీనిర్వహణ విషయంలో న్యాసమ్‌ను ట్రంప్ తప్పుపట్టారు. ఆయన తనను కలిసినపుడు అటవీభూముల్లో ఎండిపోయిన ఆకులు వంటివి తొలగించి శుభ్రంచేయించాలనిసూచించారు. ఏటా కాలిఫోర్నియాలో కార్చిచ్చులు వ్యాపించడం ఆయన ఫెడరల్ ప్రభుత్వం వద్దకు నిధులకోసం రావడం షరామామూలయిందని విమర్శించారు. ఇక అది ఎంతమాత్రం అనుమతించమని అన్నారు.

ఎటిఎం కార్డుసైజులో ఉండే అరుదైన పప్ ఫిష్ అనే చేపను రక్షించేందుకు కొన్నేళ్లనుంచి కాలిఫోర్నియాకు నీటిసరఫరాలో కోతలు విదించారు. ఈ చేప సంరక్షణ కారణంగా దాదాపు లక్షల ఎకరాల్లో రైతుల పంటలు కూడా ప్రభావితం అవుతున్నాయి. హాలివుడ్‌సైన్‌కు కూడా ప్రమాదం వచ్చినందన్న వార్తలు వచ్చాయికానీ ఫ్యాక్ట్‌చెక్‌సంస్థ ఒకటి అవేమీ నిజం కాదని తేల్చింది. 8వ తేదీ హాలివుడ్ హిల్స్‌లో మంటలు వచ్చాయి.

తొమ్మిదవ తేదీ ఇవి హాలివుడ్‌సైన్‌సమీపానికి చేరాయి. కానీ వీటిని అగ్నిమాపక శాఖ ఆర్పివేసింది. ప్రస్తుతానికి హాలివుడ్‌సైన్ సజావుగానే ఉందని ట్రస్ట్‌చైర్మన్ జెఫ్‌జెర్రీనామ్ అన్నారు.

# భద్రాద్రిలో 'వైకుంఠ' శోభ

>> వాలు గత నెల డిశంబరు 31,2024న అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి పర్వదినాన, అతి ప్రధానమైన శ్రీవైకుంఠ ఏకాదశి పరమపవిత్ర దినం సకల జగత్‌కు సృష్టి స్థితి, లయ, కారుకుడైన శ్రీమన్నారాయణుడికి ప్రతీ ప్రథమైన రోజు, సూర్యుడు ధనూరాశిలో ప్రవేశించిన కాలం దేవతులకు బ్రహ్మముహూర్త కాలం అయిన ముక్కోటి దేవతలు తరలివచ్చి తరించే ఘట్టం ఉత్తరద్వార దర్శన మహోత్సవం వైభవోపేతంగా జరిగింది. వేకువజామున భద్రాద్రి రాముడు సీతా,లక్ష్మణ సమేతుడై ఉత్తరద్వారంలో దర్శనమిచ్చారు. భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయంలో మంగళవాయిద్యాలు, వేదఘోష నడుమ తెరుచుకున్న వైకుంఠ ద్వారం భక్తులందరిని కనువిందు చేశాయి. తెల్లవారుజామున 4.30 నిమిషాల నుంచి శ్రీవైకుంఠ ఏకాదశి వైభవం (ప్రవచనం)ను అర్చకస్వాములు నిర్వహిస్తుండగా భక్తులందరూ భక్తి పారవశ్యంతో శ్రీస్వామి వారి దర్శనభాగ్యం కోసం ఎదురుచూస్తుండగా సరిగ్గా 5 గంటలకు వివిధ మంగళవాయిద్య - ఘంటా - వేద ఘోషా పురస్సరముగా వైకుంఠ ద్వారం తెరుచుకుంది. వైకుంఠ ద్వారం నుంచి భద్రాద్రి రాముడు వైకుంఠ రాముడై భక్తులను ఆశీర్వదించారు. దీంతో భక్తులు తన్మయత్వంతో పులకరించిపోయారు. ఉదయం 5 గంటల నుంచి 5.11 గంటల వరకు వినతాసుతవాహన కీర్తనతో నాదసర్వము, 5.11 గంటల నుంచి 5.20 గంటల వరకు ఆరాధన, శ్రీరామ షడక్షరీ మంత్ర సంపుటిత అష్టోత్తర శతనామార్చనను అర్చకస్వాములు వైభవోపేతంగా జరిపారు. అదేవిధంగా 5.20 గంటల నుంచి 5.30 గంటల వరకు చతుర్వేదముల విన్నపములు, 5.30 గంటల నుంచి 5.40 గంటల వరకు ద్వార దర్శన ప్రాశస్త్యము వివరించారు. అనంతరం 5.40 గంటల నుంచి 6 గంటల వరకు గద్యత్రయము విన్నపము, తిరుప్పల్లాండు మంగళాశాసనమ్, 108 వత్తులతో హారుతులు ఇచ్చారు. భక్త రామదాసు కాలం నుంచి వస్తున్న సంప్రదాయం ప్రకారం భద్రాచలం తహసిల్దార్ శ్రీనివాస్ మూలవరులకు స్నపనం నిర్వహించారు. 6 గంటల నుంచి "అదుగో ! కోదండపాణి " కీర్తనతో వైకుంఠ ద్వారము నుంచి శ్రీస్వామి వారి ఉత్థాపన అనంతరం తిరువీధి సేవకు బయలుదేరారు. చలువ చప్పర వాహనంపై పెరియాళ్వార్, నమ్మాళ్వార్, మరో వాహనంపై అందాకమ్మవారు, హనుమద్ వాహనంపై లక్ష్మణస్వామి, గజ వాహనంపై సీతమ్మవారు, గరుఢ వాహనంపై శ్రీరామచంద్రమూర్తుల తిరువీధి సేవ మేళతాళాలు, భాజా భజంత్రీలు, వేదమంత్రోచ్చారణల మధ్య శోభయమానంగా సాగింది. దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి వేదికపై శ్రీస్వామి వారికి జరుగుతున్న పూజా కైంకర్యాలను పర్యవేక్షించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ అన్ని ఏర్పాట్లను చేశారు. ఎప్పటికప్పుడు యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ప్రతి సెక్టారులో ఏర్పాట్లును పర్యవేక్షణకు జిల్లా అధికారులను, లైజన్ అధికారులను నియమించారు. బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు పర్యవేక్షించారు. వేడుకలలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం ఐటిడిఏ పిఓ బి.రాహుల్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఉత్తర ద్వారం ఘట్టాన్ని తిలకించారు. అనంతరం భక్తులందరూ ఉత్తర ద్వారం గుండా దేవస్థానంలోని గర్భగుడిలోకి ప్రవేశించి స్వామి వారి దర్శనం చేసుకున్నారు.

# తప్పులు సహజం

>> రెండు పర్యాయాలు ప్రధానిగా తన అనుభవాలను కూడా ఈ పోడ్‌కాస్ట్‌లో ప్రధాని పంచుకున్నారు. కాగా ప్రధానిమోడీ తొలిసారి ఒక పోడ్‌కాస్ట్ ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆరంభంలో ప్రధానిని ఇంటర్వ్యూ అంటే కొంత భయపడ్డానని చెప్పినకామత్ ఏకంగా రెండు గంటలపాటు ఇంటర్వ్యూనిర్వహించారు. ప్రధానిమోడీ కూడా అందుకు బదులుగా ఇదే నా తొలిపాడ్‌కాస్ట్ అని ప్రజలు ఎలా స్వీకరిస్తారో తెలియడంలేదని చెప్పడంతో ఇరువురిమధ్య నవ్వులు విరిసాయి. నిఖిల్‌కామత్‌మాట్లాడుతూ తనది బ్యాడ్ హిందీ అని తన హిందీభాష సరిగ్గాలేకుంటే క్షమించాలని మోడీకితెలిపాడు. తాను సౌత్ ఇండియన్ నని ఎక్కువగా బెంగళూరులో పెరిగానని మా అమ్మది మైసూరు కావడంతో ఇక్కడ వారంతా ఎక్కువ కన్నడం మాట్లాడారని, తండ్రిదేమో మంగుళూరు, స్కూలులో హిందీ నేర్చుకున్నా భాషపై పట్టుసరిగా లేదని మోడీకి సంజాయిషీ ఇచ్చుకున్నాడు. మోడీ స్పందిస్తూ నీముందే కూర్చుని మాట్లాడటం నాకు బెరుకుగా ఉంది. ఇదొక కఠినమైన పరీక్ష. ఇదే నా తొలిపాడ్‌కాస్ట్ ప్రజల్లోకి ఎలావెళుతుందో చూడాలి.

# మళ్లీ పర్మిషనా?

>> చింది. అలాగే అర్ధరాత్రి ఒంటి గంట దాటిన తర్వాత తెల్లవారు జామున షోలకు అనుమతి ఇవ్వడంపై పునఃసమీక్షించాలని హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. ప్రేక్షకుల భద్రతద్రను దృష్టిలో ఉంచుకుని బెనిఫిట్, ప్రత్యేక షోలకు అనుమతించొద్దని స్పష్టం చేసింది. నిర్మాత భారీ బడ్జెట్‌తో సినిమాలుతీసి ప్రేక్షకుల నుంచి వసూలు చేసుకోవడం సరైందికాదని కోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. ఈ విషయంపై తదుపరి విచారణను 24కు వాయిదా వేసింది.

# జడ్చర్లలో మరో ఘోర ప్రమాదం - ముగ్గురు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి10:** మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శుక్రవారం రాత్రి పొద్దుపోయాక హైదరాబాద్ నుంచి కర్నూల్ వెడుతున్న ట్రావెల్ బస్సును జాతీయ రహదారిలో లారీ ఢీ కొట్టింది. దీంతో అక్కడిక్కడ ముగ్గురు మృతి చెందారు. పలువురు తీవ్ర గాయాలకు గురయ్యారు.

# సాగునీరు

>> తెలిపారు.ప్రస్తుతం ఎస్సా రెస్పీలో 80,50టిఎంసిలు ఉన్నాయని అదేవిధంగా మిడ్ మానేరు 23.28టిఎంసిలు, దిగువమానేరులో 26.61 టిఎంసిల నీరు నిల్వఉందని తెలిపారు. కాకతీయ,లక్ష్మీ కెనాల్స్ ద్వారా నీటిని పకడ్బందిగా తరలించాలని ఎక్కడ కాలువలపై మోటార్లపెట్టి నీటి చౌర్యంచేయడం లేదా కాలువలకు గండిపెట్టడం వంటివి చేయకుండా నిరంతరం ముఖ్యంగా రాత్రివేళలో గస్తీ ఏర్పాటు చేసుకోవా లని ఆయన సూచించారు. చౌటపల్లి హనుమంత రెడ్డి లిఫ్ట్‌ఇరిగేషన్ ప్రాజెక్టునుంచినీటి తరలించారు.



శుక్రవారం భువనేశ్వర్‌లో జరిగిన ప్రవాసీ భారతీయ దివస్‌లో పురస్కారాలు ప్రదానం చేస్తున్న రాష్ట్రపతి ముర్ము

# ఒత్తిడివల్లే నిధుల బదలీ

>> సమయంలో పై అధికారుల ఆదేశాలను మన్నించాల్సి వుందని, ఇదే విషయాన్ని తాను ఇడి అధికారులకు కూడా చెప్పానని బిఎల్ఎన్ రెడ్డి వెల్లడించినట్లు తెలిసింది. బదిలీ చేసిన 55 కోట్ల రూపాయల నిధుల్లో 45 కోట్ల రూపాయలను హిమాయత్‌నగర్‌లోని ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు నుంచి లండ న్‌లోని మరో ప్రైవేటు సంస్థకు విదేశీ కరెన్సీ రూపంలో వెళ్లిందని, విదేశీ సంస్థకు విదేశీ కరెన్సీ రూపంలో నగదు బదలాయించే క్రమంలో ఆర్‌బిఐ అనుమతి తీసుకోవ డం అవసరమని, అయితే ఈ విషయంలో నిబంధనలను కాలరాచినట్లు తనకు తరువాత తెలిసిందని బిఎల్ఎన్ రెడ్డి ఎసిబి అధికారులకు చెప్పినట్లు సమాచారం. మొదటి రేస్ పూర్తయిన వెంటనే తక్కువ సమయంలోనే రెండవ రేస్ వుండడంతో ఇది రద్దు కాకుండా వుండాలంటే నిధుల బదలాయింపు తప్పనిసరి అని అర్వింద్ కుమార్ తనకు చెప్పడంతో తాను నిబంధనలను పక్కకుపెట్టి ముందుగానే చెల్లింపులు చేయడం జరిగిందని బిఎల్ఎన్ రెడ్డి చెప్పినట్లు తెలిసింది. మొదటి రేస్ తరువాత ఏఎస్ నెక్స్ట్ కంపెనీ పార్ట్ వర్షిప్ నుంచి తప్పుకుందని, దీని తరువాత భాగస్వామ్యం లేకపోవడంతో హెచ్ఎండిఏ నేరుగా రంగంలో దిగి డబ్బులు చెల్లించినట్లు బిఎల్ఎన్ రెడ్డి వివరించారని తెలిసింది. సర్కారు విభాగమైన హెచ్ఎండిఏ ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాల్సిందేనని, అయితే కొన్నిసార్లు పై అధికారుల నుంచి ఒత్తిళ్లు వస్తుంటాయని, అటువంటి సమయంలో తాము ఏమీ చేయలేని పరిస్థితులు తలెత్తుతాయని బిఎల్ఎన్ రెడ్డి చెప్పారని తెలిసింది. కాగా విచారణ సందర్భంగా బిఎల్ఎన్ రెడ్డి ఎసిబి అధికారులతో ధైర్యంగానే వ్యవహరించినట్లు తెలిసింది. ఇడి అధికారులు అడిగిన ప్రశ్నలే మీరు అడుతున్నారు, తాను కూడా వారికి చెప్పిన సమాచారం , వివరాలను చెబుతున్నట్లు బిఎల్ఎన్ రెడ్డి పేర్కొన్నట్లు సమాచారం. కాగా బిఎల్ఎన్ రెడ్డి విచారణతో ఫార్ములా ఈ కార్ రేసులో ముగ్గురు నిందితుల నుంచి ఎసిబి అధికారులు వాంగ్మూలం తీసుకున్నట్లయ్యింది. ఈ కేసులో మొదట బుధవారం నాడు ఐఎఎస్ అధికారి అర్వింద్ కుమార్‌ను నాలుగు గంటలకు పైగా విచారించి వాంగ్మూలం తీసుకున్న ఎసిబి అధికారులు గురువారం నాడు మాజీ మంత్రి కెటిఆర్‌ను ఇదే తరహాలో ఏడు గంటలకు పైగా విచారించి వాంగ్మూలం నమోదు చేశారు. కాగా శుక్రవారం నాడు హెచ్ఎండిఏ విశ్రాంత చీఫ్ ఇంజనీర్ బిఎల్ఎన్ రెడ్డిని ఆరు గంటల పాటు విచారించి ఆయన వాంగ్మూలం తీసుకున్నారు. దీంతో ఈ కేసులో మొదటి దఫా విచారణ ముగిసినట్లయ్యింది. దీనిపై ఒకటి రెండు రోజుల్లో ఎసిబి డిజి విజయ్ కుమార్ సర్కారుకు ఒక నివేదిక ఇవ్వనున్నారని తెలిసింది. కాగా రెండవ దఫాగా ముగ్గురిని మరోసారి విచారించే వీలుందని తెలిసింది. రెండవ దఫా విచారణ సందర్భంగా ఒకరిద్దరిని అరెస్టు చేయవచ్చని ప్రచారం జరుగుతోంది.

# కార్పొరేషన్ల ప్రక్షాళన

>> తీరుపై ప్రభుత్వం సంతృప్తికరంగా లేదు. ఈ సంస్థలు అవినీతికి అడ్డాలుగా మారుతున్నాయనే అభిప్రాయమూ ప్రభుత్వంలో ఉన్నట్టు సమాచారం. దీంతోనే ఆయా సంస్థలను ప్రక్షాళన చేసేందుకు సిద్ధమవుతోంది. ఆయా సంస్థల లాభనష్టాలు, వాటి లావాదేవీల నిర్వహణ తదితర వాటిని పరిశీలిస్తోంది. ఒకవేళ వీటిని మూసివేస్తే వాటి పరిధిలో చేపట్టే పనులను ఏ కార్పొరేషన్లకు అప్పగించాలనే అంశాన్ని పరిశీలిస్తున్నట్టు సమాచారం. మరోపక్క ఈ ఆ ఆరు కార్పొరేషన్లు ఒక్కోటి ఒక్కో చట్టం ప్రకారం ఏర్పడ్డాయి. దీనికి తోడు ఇప్పటికే వీటిలో కొన్నింటికి చైర్మన్లను కూడా నియమించారు. ఈ నేపథ్యంలో వీటి మూసివేత అంత సులువు కాదనే పలువురు అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడైంది.

# తిరుమల వెంకన్నను దర్శించుకున్న టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్

**హైదరాబాద్,జనవరి 10,ప్రభాతవార్త:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా కుటుంబసమేతంగా కలిసి తిరుమల వెంకటేశ్వరస్వామిని శుక్రవారం టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ దర్శించుకున్నారు. తిరుమలలో ఆయనకు అపూర్వసాగతంలభించింది. బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ వెంట పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుతోపాటు పలువురు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు కూడ దర్శనం చేసుకున్నారు.

# లారీని ఢీకొన్న ప్రైవేటు బస్సు

>> తరలించారు. మరో 17 మందికి గాయాలు కావడంతో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స జరిపించారు. మృతి చెందిన ఐదుగురు ఒడిశా రాష్ట్ర వాసులుగా గుర్తించారు. అదేవిధంగా పరిస్థితి విషమంగా ఉన్నవారికి హైదరాబాదులో చికిత్స చేయిస్తున్నారు. ఒడిశా నుండి హైదరాబాదుకు వెళ్తున్న సిజి 17 కె ఎస్ 7719 నంబర్ గల ప్రైవేట్ బస్సులో సుమారు 32 మంది ప్రయాణికులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఒడిశా నుండి బయలుదేరిన బస్సు సూర్యాపేట, ఖమ్మం జాతీయ రహదారిపై చివ్వెంల మండలం ఐలాపురం స్టేజి వద్ద ఆగి ఉన్న లారీని వెనకనుంచి బస్సు బలంగా ఢీ కొట్టింది. శుక్రవారం తెల్లవారుజామున ఈ సంఘటన చోటు చేసుకున్న నేపథ్యంలో ప్రయాణికులంతా గాఢ నిద్రలో ఉన్నారు. ఒక్కసారిగా పెద్ద శబ్దం రావడంతో అవాక్కయ్యారు. జరిగిన సంఘటనను పరిశీలిస్తే బస్సు వేగంగానే ఢీకొట్టుకున్నట్లు అర్థమవుతుంది. ఒకవైపు మంచు కూడా కురుస్తుంది. మరోవైపు బస్సు వేగంగా వస్తున్నట్లు జరిగిన ప్రమాదము ద్వారా తెలుస్తుంది. మృతులంతా ఒడిశా రాష్ట్రంలోని జైన పూరికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. ఈ ప్రమాదంలో డ్రైవర్ సునీల్ కొరడ(37), ప్రయాణికులు హరిజన్(51), సుల హరిజన్(46), సునామని హరిజన్(61), ప్రత్యూష ప్రభాత్ హరిజన్(17) మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాలను వెంటనే సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. పరిస్థితి విషమంగా ఉన్న నలుగురిని మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించగా గాయపడ్డ 17 మంది సూర్యాపేట ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇది ఇలా ఉండగా సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పరిశీలించారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను, కారణాలను సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పి రవిని అడిగి తెలుసుకున్నారు. తిరిగి ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. పలు సూచనలు చేశారు. రూరల్ సీఐ రాజశేఖర్ కూడా సంఘటనా స్థలాన్ని సందర్శించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చివ్వెంల ఎస్సై మహేశ్వర్ తెలిపారు. బతుకుతెరువు నిమిత్తం వెళ్తున్న వారు రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడడంతో చూసేవారి హృదయాలను కలిచి వేసింది. జరిగిన ప్రమాదం దావానంలా వ్యాపించడంతో చుట్టుపక్కల వారు తండోపతండాలుగా తరలివచ్చారు. జరిగిన సంఘటనను చూసి ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడో పుట్టి బతుకుతెరువుకు కోసం వెళ్తున్న వారు మృత్యు కౌగిలికి చేరుకోవడం పట్ల పలువురు విలపించారు.

# సంక్రాంతి ప్రత్యేక రైళ్లు

>> తీసుకుని ఈ స్టేషన్ నుంచి నర్సాపూర్, కాకినాడ, శ్రీకాకుళం మొదలైన స్టేషన్‌ల వైపు 59 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నారు. ఇందులో 16 జనసాధరణ రైళ్లు చర్లపల్లి నుండి విశాఖపట్నం, తిరిగి చర్లపల్లి వరకు సాధారణ కోచ్ లతో ప్రత్యేకంగా నడపబడుతున్నాయి. అన్ రిజర్వ్ కోచ్‌లల్లో ప్రయాణించాలనుకునే ప్రయాణీకులు తమ టిక్కెట్లను మొబైల్ యాప్లో యూటీస్ ద్వారా జనరల్ కౌంటర్ల వద్ద క్యూలో నిలబడకుండా కొనుగోలు చేసే సౌకర్యం ఏర్పాటుచేశారు. రైలు నంబర్ 20833, 20834 సికింద్రాబాద్ విశాఖపట్నం సికింద్రాబాద్ వందే భారత్ రైలుకు జనవరి 11, 2025 నుండి శాశ్వత ప్రాతిపదికన 4 అదనపు చైర్ కార్ కోచ్‌లను పెంచుతున్నారు.దీని ద్వారా అదనపు ప్రయాణీకులకు వసతి కల్పిస్తుంది.నర్సాపూర్, కాకినాడ, విశాఖపట్నం, శ్రీకాకుళం, మచిలీపట్నం, తిరుపతి, బెర్హంపూర్, జైపూర్, గోరఖ్‌పూర్, కటక్, మధురై, అర్సికెరె మొదలైన ప్రముఖ ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు నడపబడుతున్నాయి. జోన్ అందించే అదనపు ప్రయాణ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని వారి ప్రయాణాన్ని సురక్షితంగా, సౌకర్యవంతంగా, ఇబ్బంది లేకుండా చేసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ఈ సందర్భంగా రైలు వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు. సంక్రాంతి రద్దీని నిర్వహించడానికి మరియు అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా సమీకరించడం ద్వారా ప్రయాణికులను సాఫీగా రవాణా చేయడానికి జోన్ అనేక చర్యలు తీసుకుంటోందని, జోన్ రోలింగ్ స్టాక్, రూట్, సిబ్బంది మొదలైన అందుబాటులో ఉన్న వనరులతో ప్రత్యేక రైళ్లను ప్రవేశపెట్టిందని జీఎం వెల్లడించారు.

## వారం - వర్జ్యం

తేది : 11-01-2025, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
ద్వాదశి ఉ.8.22
రోహిణి మ.12.28
వర్జ్యం : సా.5.49-7.21
దు.ఉ.6.48-8.21
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** సహోద్యోగులతో అకారణంగా విరోధాలు ఏర్పడవచ్చు. షేర్లు క్రయ విక్రయాలలో అనుకూలం.

**వృషభం :** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. దేవాలయ సందర్శనం చేసుకుంటారు.

**మిథునం:** ఆర్థిక పరిస్థితిలలో అనుకూలమైన మార్పులు గోచరిస్తున్నాయి. సన్నిహిత వర్గం మరింత చేరువ అవుతుంది.

**కర్కాటకం :** పనులలో ఆటంకాలు ఎదురై చికాకు కలిగించవచ్చు. ఆరోగ్య సమస్యలు ఎదురైన అధిగమిస్తారు.

**సింహం:** పట్టుదలతో ముఖ్యమైన వ్యవహారాలు పూర్తి చేస్తారు. ఆలోచనలు మాత్రం స్థిరంగా ఉండవు.

**కన్య:** కొత్త వస్తువులు, గృహం, స్థలం కొనుగోలు యత్నాలు వాయిదా వేస్తారు. రుణఒత్తిడులు ఉంటాయి.

**తుల :** వృత్తి, వ్యాపారాలలో ఆటుపోట్లు తప్పవు. పండితులు, ప్రముఖులను కలుస్తారు. ప్రయాణాలు.

**వృశ్చికం:** ఆర్థిక లావాదేవీలు అంతంతమాత్రంగా ఉంటాయి. కీలక నిర్ణయాలపై ఆచితూచి వ్యవహరించండి.

**ధనుస్సు:** కుటుంబ సమస్యలు ఏర్పడినా ముందుకు సాగి అధిగమిస్తారు. శుభకార్యాలు సానుకూలపడతాయి.

**మకరం:** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉన్నా ఋణాలు చేయాల్సి ఉంటుంది. పనులు పూర్తి.

**కుంభం:** దీర్ఘకాలిక సమస్యలు కొంతమేరకు పరిష్కారం కాగలవు. వాహనాల విషయంలో జాగ్రత్త.

**మీనం:** ప్రింటింగ్ స్టేషనరీ వ్యాపారస్థులకు అనుకూలంగా ఉంటుంది. సోదరుల కలయిక.

# ఒకే కుటుంబంలో ఐదుగురి హత్య

**మీరట్, జనవరి 10:** ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు హత్యకు గురయ్యారు. భర్త, భార్య ముగ్గురు కుమార్తెలు దారుణ హత్యకు గురైనట్లు పోలీసులు తెలిపారు. లిసారి గేట్‌పోలీస్‌స్టేషన్‌పరిధిలోని సోహెల్ గార్డెన్‌లో ఈ విషాధ ఘటన జరిగింది. ఇంట్లోనే ఐదుగురి మృతదేహాలను వెలికి తీసారు. భర్త మొయిన్, భార్య అస్మా మృత దేహాలు ఇంటి ఫ్లోర్‌పై ఉన్నాయి. ఇక ముగ్గురు కుమార్తెల మృతదేహాలు ఒక బెడ్‌లో దాచి పెట్టి నట్లు గుర్తించారు. పిల్లల శవాలను మంచంలో దాచిపెట్టి వారి ఆచూకీ తెలియకుండాచేసే ప్రయత్నాలుచేసినట్లు పోలీసులు గుర్తించారు. హత్య సమాచారం తెలుసుకున్న పోలీసులు ఫోరెన్సిక్ బృందాలు ఆ ఇంటికి చేరుకున్నారు. ఇంటిని కార్డన్‌సర్చ్‌చేసి సాక్ష్యాధారాలుసేకరించారు. క్రైమ్‌సీన్‌ను క్షుణ్ణంగాపరిశీలించారు. ఒకేసారి ఐదుగురు కుటుంబసభ్యుల్ని చంపడం వెనుక ఉన్న మిస్టరీని ఛేదించేందుకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ విషాధ ఘటనతో స్థానికప్రజలు షాక్‌లోకి వెళ్లారు. చాలా శాంతియుతంగా ఉండేప్రాంతంలో ఇలాంటి హేయమైన ఘటన ఎలా జరి గిందని భావిస్తున్నారు. మేస్త్రీగా పనిచేస్తున్న మొయిన్‌కుటుంబంపై ఎవరు ఫోకస్ పెంచారని ఆరా తీస్తున్నారు. హత్యకు సంబంధించిన ఎలాంటి సమాచారం అయినా తమతో పంచుకోవాలని పోలీసులు కోరారు.




# రాష్ట్రంలో ఎరువుల కొరత లేదు

## 3.65 లక్షల టన్నుల యూరియా అమ్మకాలు

## వ్యవసాయ మంత్రి నాగేశ్వరరావు

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రస్తుత యాసంగి సీజనులో ఎరువుల కొరత ఎక్కడా లేదని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు స్పష్టం చేశారు. ఈ మేరకు ఈ సీజనులో ఎరువుల లభ్యతపై సమీక్ష నిర్వహించినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యాసంగి సీజనుకు గాను అంచనా వేసిన ఎరువులు, అందుబాటులో ఉన్న ఎరువులు మరియు లభ్యతపై మంత్రి వివరిస్తూ ఈ యాసంగి సీజనుకుగాను 9.80 లక్ష టన్నుల యూరియా, 1.50 లక్ష టన్నుల డ్రై అమ్మోనియమ్ ఫాస్ఫేట్ (డీఏపీ), 7.00 లక్ష టన్నుల కాంప్లెక్స్, 70 వేల టన్నుల మ్యూరో ఆఫ్ పొటాష్ (ఎంఒపీ), 60 లక్ష టన్నుల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ (ఎస్ఎస్‌పి) ఎరువులు అవసరమవుతాయని అంచనా వేయడము జరిగిందని వివరించారు. ఇక రాష్ట్ర వ్యాప్తంగా ఈ యాసంగి సీజన్ మొదలు నుంచి ఈ రోజు వరకు 3.65 లక్ష టన్నుల యూరియా, 1.10 లక్ష టన్నుల డీఏపీ, 3.79 లక్ష టన్నుల కాంప్లెక్స్, 24 వేల టన్నుల ఎంఒపీ, 19 వేల టన్నుల ఎస్ఎస్‌పి ఎరువులను రైతులు కొనుగోలు చేసారని తెలిపారు. కాగా, 3.61 లక్ష టన్నుల యూరియా, 24 వేల టన్నుల డీఏపీ, 2.15 లక్ష టన్ను ల కాంప్లె, 38వేల టన్నుల ఎంఒపీ, 17 వేల టన్నుల ఎస్ఎస్‌పీ ఎరువులు రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయన్నారు.ఎరువులను ఆయా జిల్లా కేంద్రాల నుండి మండల కేంద్రాలకు, గ్రామాలకుఅవసరాల మేరకు అడ్వాన్స్‌గా పంపించేందుకు ఏర్పాట్లుచేసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# ఆరోపణలు రుజువు చేస్తే రాజీనామా

## నిరూపించకపోతే రాజకీయ సన్యాసం తీసుకో

## గొంగిడి సునీతకు ప్రభుత్వ విప్ అయిలయ్య సవాల్

**భువనగిరి, జనవరి 10, ప్రభాతవార్త:** ఆరోపణలు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా.. నిరూపించకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటావా.? అని ప్రభుత్వ విప్పు బిల్లు ఐలయ్య మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కి సవాల్ విసిరారు. శుక్రవారం యాదాద్రి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని దాతరపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న సందర్భంగా విలేకరుల అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య స్పందించారు.మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పై ఘూటైనా ఆరోపణలు చేయడంతో పాటు చేసిన ఆరోపణలు రుజువు చేయకపోతే రాజకీయ సన్యాసం పుచ్చుకోవాలని ఆయన సవాల్ విసిరారు. గొంగిడి సునీత మతి స్థిమితం కోల్పోయి అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. నియోజకవర్గం లో బీర్ల అయిలయ్య బదులు నీళ్ల అయిలయ్య అని ఆలేరు ప్రజలు పేరు మార్చినారన్నా రు.కొలనుపాక ల్యాండ్ ఇష్యూతో తనకు సంబంధం లేదని, బీర్ల అయిలయ్య బినామీలు ఎవరో నిరూపించాలని ఆయన డిమాండ్ చేశారు.150 డాక్యుమెంట్లలో తన అనుచరుల పేర్లు ఒక్కటి ఉన్నా రాజీనామా చేస్తా,నిరూపించకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటవా.? అని బీర్ల ఐలయ్య గొంగిడి సునీతను ప్రశ్నించారు. కేటీఆర్ తప్పు చేసిండు కాబట్టే ప్రశ్నించా,బీసీ ఎమ్మెల్యేను కాబట్టే ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజాధరణ చూసి గొంగిడి సునీత ఓర్వడం లేదని,దమ్ముంటే చేసిన ఆరోపణలను పది రోజుల్లో నిరూపించాలని, నేను చేసిన సవాల్ ను స్వీకరించి గొంగిడి సునీత బహిరంగ చర్చకు రావాలని ఆయన డిమాండ్ చేశారు.

# నేటినుండి ఆర్ద్రోత్సవాలు

**ఇంద్రకీలాద్రి, జనవరి 10, ప్రభాతవార్త:** దుర్గమ్మ ఆలయంలో ఈనెల 11 నుండి అనగా శనివారం నుండి 13వ తేదీ వరకు ఆర్ద్రోత్స వాలు నిర్వహిస్తామని ఇఒ కె రామచంద్రమోహన్ వెల్లడించారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో వేంచేసియున్న శ్రీ శివకామసుందరి నటరాజస్వామివార్ల ఉపాలయంలో ఆర్ద్రోత్స వాలు నిర్వహిస్తామని ఇఒ తెలిపారు. 12వ తేదీన లింగోద్భవ కాలంలో రాత్రి 9.30కు మహన్యాసం, అభిషేకాది సేవలు, నిర్వహిస్తామన్నారు. రాత్రి 7గంటలు శ్రీ శివకామసుందరి శ్రీ నటరాజ స్వామివార్ల దివ్య కళ్యాణోత్స వం నిర్వహిస్తామన్నారు. రాత్రి 11గంటలకు ఆర్ద్రోత్స వం (అభిషేకం, అన్నాభిషేకం) జరుగుతాయన్నారు. ఈనెల 13న ఉత్తర ద్వార దర్శనం, సాయంత్రం ఉత్స వర్లకు నగరోత్స వం నిర్వహిస్తామన్నారు. 12న జరిగే కళ్యాణోత్స వంలో భక్తులు రు.1,116ల టికెట్టు పొంది పాల్గొనవచ్చున్నారు. దుర్గమ్మవారికి శుక్రవారం కామారెడ్డికి చెందిన రంజిత్‌కుమార్, శైలజ శిష్యబృందం ఏకదంతాయ, అఖిలాండేశ్వరి, అయిగిరి నం దిని నందిత, నవదుర్గానమోస్తుతే, శివాష్టకం, కాలభైరవాష్టకం, ఢమరుకంలను అద్భుతంగా నర్తించి దుర్గమ్మకు నీరాజనం సమర్పించారు.

## ఐదు రాష్ట్రాల్లో సైబర్ క్రైం

# పోలీసుల స్పెషల్ ఆపరేషన్

## రూ.5.29 కోట్ల లూటీ కేసుల్లో 23 మంది నేరగాళ్ల అరెస్టు

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** నగర సైబర్ క్రైం పోలీసులు మహారాష్ట్ర, గుజరాత్, యుపి, కర్నాటక, ఎపిలో స్పెషల్ ఆపరేషన్ నిర్వహించి 23 మంది బ డా సైబర్ నేరగాళ్లను అరెస్టు చేశారు. తెలంగాణలో ఇటీవల కాలంలో వెలుగు చూసిన 30 సైబర్ నేరాలకు సంబంధించిన ఐదు కోట్ల 29 లక్షల 98 వేల ఆరు రూపాయల సైబర్ నేరాలకు సంబంధించిన కేసుల్లో వీరు నిందితులు. పట్టుబడ్డ నిందితుల నుంచి 40 వేల రూపాయల నగదుతో పాటు 25 సెల్‌ఫోన్లు, 45 సిం కార్డులు, 28 చెక్ బుక్కులు, 23 క్రెడిట్ కార్డులు, ఒక లాప్‌టాప్, మూడు క్యూ ఆర్ కోడ్ స్కానర్లు, షెల్ కంపెనీలకు సంబంధించిన ఐదు స్టాంపులు జప్తు చేశారు. ఈ నిందితులపై దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో 359 కేసులున్నాయి. దీనికి సంబంధించిన వివరాలను సైబర్ క్రైం డిసిపి కవిత శుక్రవారం మీడియాకు వెల్లడించారు. బాధితుల నుంచి ఈ నేరగాళ్ల కాజేసిన సొమ్ములో 39 లక్షల రూపాయలను జప్తు చేయించి బాధితులకు అందజేశారు. వీరిని పట్టుకునేందుకు ఐదు బృందాలు ఐదు రా ష్ట్రాలల్లో దాడులు నిర్వహించాయి. ట్రేడింగ్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్టు సహ పలు రకాల సైబర్ నేరాలలో వీరు ఆరితేరారు. కాగా రూ.2.95 కోట్ల ట్రేడింగ్ ఫ్రాడ్‌కు స ంబంధించిన కేసులో మరో ఇద్దరు నేరగాళ్ల పట్టుబడ్డారు. బెంగళూరుకు చెందిన సమీర్ హు ఒదేకర్, దీపక్ సంపత్‌లు ఈ కేసులో నిందితులుగా తేలింది. వీరి వద్ద ఒ క లాప్‌టాప్, ఏడు ఫోన్లు, 21 డెబిట్ కార్డులు, 18 చెక్ బుక్కులు, 15 సిం కార్డులు, మూ డు క్యూ ఆర్ కోడ్ స్కానర్లు, షెల్ కంపెనీలకు సంబంధించిన నాలుగు స్టా ంపులు జప్తు చేశారు. కాగా ఇంకో ఘటనలో ఢిల్లీకి చెందిన కమలేష్ కుమారి అనే 60 ఏళ్ల వృద్దురాలిని సైబర్ నేరగాళ్లకు సహకరించినందుకు అరెస్టు చేశారు. ఒక స ్వచ్ఛంద సంస్థ నడిపే ఈమె అప్పుల్లో కూరుకు పోవడంతో సైబర్ నేరగాళ్ల జరిపే నే ం ప వ్రా రి తో లావాదేవీలకు తన బ్యాంకు ఖాతాను ఇచ్చింది. సైబర్ నేరగాళ్ల నగరానికి చెందిన ఓ వ్యక్తిని ట్రేడింగ్ ఫ్రాడ్ ద్వారా కోటీ 90 లక్షల రూపా య లను కాజేశారు. ఈ నగ దును సదరు నేరగాళ్ల ఢిల్లీకి చెందిన వృద్దురాలు కమలేష్ కుమారి ఖాతాకు రప్పించి ఆనక ఆమెకు కొంత కమీషన్ ఇచ్చి మిగతా నగదును తాము డ్రా చేసుకున్నారు. ఈ కేసులో కమలేష్ కుమారిని అరెస్టు చేశారు. మరో కేసులో డిజిటల్ ఫ్రాడ్ కు సంబంధించి ఇద్దరు నేరగాళ్లను అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి రెండు సెల్‌ఫోన్లు, రెండు షెల్ కంపెనీల స్టాంపులు, ఒక బ్యాంకు చెక్‌బుక్కును జప్తు చేశారు. ఎసి పి శివమారుతి నేతృత్వంలో పోలీసు బృందాలు ఈ నేరగాళ్లను అరెస్టు చేశాయి.

# కెటిఆర్ ఏమైనా స్వాతంత్ర్య సమరయోధుడా?

## కాంగ్రెస్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?

## ఢిల్లీకి వెళ్లి కప్పం చెల్లిస్తున్న కెసిఆర్

## కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్

**కరీంనగర్, ప్రభాతవార్త:** ఫార్ములా-ఈ రేస్ స్కాంలో మాజీమంత్రి కేటీఆర్ వ్యవహారిస్తున్న తీరుపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కొడుకేమైనా దేశం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడా? ఆయన జైలుకు వెళితే బీఆర్ఎస్ నాయకులు గొడవ చేయడానికి? కేబినెట్ అనుమతి లేకుండా సర్కార్ సొమ్మును అప్పనంగా విడుదల చేయాల్సిన అవసరమేముంది? అని ప్రశ్నించారు. పైగా సీఎంను పట్టుకుని లొట్టపీసు సీఎం, చిట్టినాయుడు, సన్నాసిగాడు అని తిడుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?అని ప్రశ్నించారు. కేటీఆర్ తిడుతున్నా సీఎం పట్టించుకోకుండా విచారణ పేరుతో అరెస్ట్ చేయకుండా జాప్యం చేస్తున్నారంటే తనకు అనేక అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు.

శుక్రవారం కరీంనగర్ వివిధ కార్యక్రమాల్లో పాలోన్న ఆయన మీడియాతో మాట్లాడారు... కేసీఆర్‌తో రేవంత్ రెడ్డి లోపాయికారీ ఒప్పందం చేసుకున్నట్లు అనుమానమొస్తుందన్నారు. బీఆర్ఎస్ సర్కార్ చేసిన స్కాంలు తెరపైకి వచ్చినప్పుడల్లా కేసీఆర్ ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పెద్దలకు కప్పం కట్టి వస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలను ఎండగట్టడంతోపాటు కేసీఆర్ కుటుంబ అవినీతిని ప్రజల్లోకి తీసుకెళ్లే విషయంలో బీజేపీ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీమంత్రి కేటీఆర్ ఒక్కటేనా? అనే అనుమానం వస్తోందన్నారు. సీఎంను పట్టుకుని లొట్టపీసు సీఎం, చిట్టి నాయుడు, సన్నాసి అని తిడుతుంటే ఎందుకు పట్టించుకోవడం లేదు? వీళ్ల మధ్య ఏమైనా లోపాయికారీ ఒప్పందం జరిగిందా? ఈ పార్ములా సహ అనేక అవినీతి ఆరోపణలున్నా ఎందుకు అరెస్ట్ చేయడం లేదని అన్నారు.పైగా అడ్డగోలుగా మాట్లాడుతుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? పైగా అరెస్ట్ చేస్తే బీఆర్ఎస్ నేతలు గొడవ చేయాలనుకుంటున్నారనీ తెలిపారు. కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డోడు, కేబినెట్ ఆమోదం లేకుండా కోట్లు నిధులు విడుదల చేయడానికి అంత ఆత్రం ఎందుకు? ఆర్థిక శాఖ అనుమతి లేకుండా ఎట్లా రిలీజ్ చేసిండు? తప్పు చేసి కప్పి పుచ్చుకోవడానికి రూ.700 కోట్ల లాభం వచ్చినట్లు డ్రామాలాడుతున్నరు? అని విమర్శించారు.

700 కోట్ల లాభం ఎట్లా వచ్చిందో లెక్క చెప్పు, ఆ లాభం వచ్చిన సొమ్ము యాడ ఉందో ప్రజల ముందుంచు అని అన్నారు. నేను అడుగుతున్నా... ఫీజు రీయంబర్స్ రాక లక్షల మంది విద్యార్థులు అల్లాడుతుంటే ఈఫార్ములాపై చూపిన ఆత్రం విద్యార్థులపై ఎందుకు చూపలేదు? ఆరోగ్యశ్రీ నిధుల విడుదలపై ఎందుకు చూపడం లేదు? కేటీఆర్ విషయంలో కాంగ్రెస్ చేస్తున్నదంతా లొట్టపీసు వ్యవహారమే అని ఎద్దేవా చేశారు. ఎందుకంటే బామ్మర్ది ఫాంహౌజ్ కేసులో డ్రగ్స్ తో దొరికినా హడావుడి చేసి చివరకు ఏమి చెయ్యలేదని వాఖ్యనించారు.ఫోన్ ట్యాపింగ్ కేసు, కాళేశ్వరం, ధరణి భూముల వ్యవహారంపైనా హడావుడి చేసి చివరకు ఏమి చెయ్యలేదన్నారు. ఎందుకంటే కేసీఆర్ కాంగ్రెస్ నుండి వచ్చినోడే, కాంగ్రెస్ కథలన్నీ తెలుసన్నారు.ఏదైమైనా స్కాం తెరమీదకు రాంగనే ఢిల్లీకి పోయి కప్పం కట్టి వస్తున్నడని ఆరోపించారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే, ఈ రెండు పార్టీల రాజకీయ డ్రామాలను ఎండగడతామన్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ నేతల అవినీతిని, కేసీఆర్ కుటుంబ బండారాన్ని పూర్తిగా ప్రజల ముందుంచి తీరుతామన్నారు. ఈ విషయంలో రాజీలేని పోరాటం బిజెపి చేస్తుందన్నారు. తిరుమల ఘటన దురదృష్టకరం, మనసును తీవ్రంగా కలిచి వేసిందన్నారు.

ఘటన కారణాలపై విచారణ జరుగుతోందన్నారు. బాధ్యులపై ఇప్పటికే ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు ఇకపై అలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నానని స్పష్టం చేశారు.

# సంస్కృతి, కళలు, సంస్కారాలే సమాజానికి చైతన్యం

## మంత్రి జూపల్లి కృష్ణారావు

## ప్రజల ఆలోచనల్లో మార్పు, చైతన్యానికి కవులు, రచయితలు కలాలకు పదునుపెట్టి, గళాలు విప్పాలి

**హైదరాబాద్ (రవీంద్ర భారతి), జనవరి 10, ప్రభాతవార్త :** సంస్కృతి అంటే ఆటపాటలు, నృత్యం, సంగీతం, సాహిత్యం, కవిత్వం, భా షలకు మాత్రమే పరిమితం కాదని, సంస్కృతి అంటే ప్రజల జీవన విధానం, అస్థిత్వమని, ఈ సృష్టిలో సంస్కృతి, సాంస్కృతిక కళలు, సం స్కారాలే సమాజాన్ని చైతన్య పరుస్తాయని సాం స్కృతిక, పర్యాటక, క్రీడా శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. కవులు, రచయితలు, సాహితీవేత్తలు, కళాకారులు కలాలకు పదునుపెట్టి ఆటపాటలతో తమ గళాలువిప్పి సమాజాభివృద్ధి, ప్రజల్లో చైతన్యం, ఆలోచనలో మార్పు తీసుకొచ్చేందుకు రూపకల్పన చేయడానికి నడుంబిగించాలని జూపల్లి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ, శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం వరకు రవీంద్రభారతిలో కవులు, కళాకారులు, రచయితలు, సాహితీ వేత్తలతో విధ్వంస జీవన విధానం-సాంస్కృతిక చైత్యనం శీర్షికన జరిగిన సదస్సులో మంత్రి జూపల్లి కృష్ణారావు ఆయా ప్రముఖులతో కలిసి జ్యోతి ప్రకాసనంచేసి ప్రసంగించారు. మనిషి చరిత్ర మరువద్దు.. సంస్కారాన్ని విడొద్దు, సమస్యలకు పారిపోవడం కాదు ఎదుర్కోవాలన్నారు. యువత మత్తుపదార్థాలు, మాదక ద్రవ్యాలకు బానిసలై ఉజ్వల భవిషత్తును చేజేతులా నాశనం చేసుకుంటున్నారని, వీటికి విరుగుడుగా సమాజంలో సామాజికి చైతన్యం తీసుకురావాల్సిన, సాంస్కృతిక పునరుజ్జీవనంపై దృష్టిసారించాల్సి ఉందని మంత్రి కృష్ణారావు స్పష్టం చేశారు.ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ మనం రాజ్యాంగ నీడన జీవిస్తున్నామని, ఆ రాజ్యాంగ విలువలు మనం నిర్మించబోయే సంస్కృతికి ప్రాతిపదిక కావాలన్నారు. కుల మత ప్రాంతాలకు అతీతంగా ఎదుటి వాళ్లను గౌరవించాలని చెప్పారు. ఈ సందర్భంగా అతిథుల చేతుల మీదుగా పదేండ్ల పండుగ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ముందుగా సభకు రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ స్వాగతం పలుకగా తెలంగాణ సాంస్కృతిక సారధి అధ్యక్షురాలు డా. జి.వెన్నెల, సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు ఆచార్య అలేఖ్య పుంజాల తదితరులు మాట్లాడారు.




సదస్సులో ప్రసంగిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు, కోదండరామ్, మామిడి హరికృష్ణ, అలేఖ్య పుంజాల, వెన్నెల, అందెశ్రీ తదితరులు

# చిరువ్యాపారికి రూ.250 కోట్ల కరెంటు బిల్లు!

**హమీర్‌పూర్(హిమాచల్), జనవరి 10:** హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలోని హమీర్‌పూర్‌జిల్లా బెహార్విన్ జట్టన్ గ్రామానికి చెందిన లలిత్‌ధీమాన్‌కు డిసెంబరు బిల్లు కట్టాలని 210,42,08,405 రూపాయలు బిల్లువేసి పం పించారు. ఈ బిల్లుచూసి అతడు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాడు. అంతకు ముందు కేవలం నెలకు రూ.2,500 మాత్రమే కరెంటు బిల్లు చెల్లించాడు. ఇంతలోనే ఈ భారీ మొత్తం బిల్లు చూసి ఆతడికి ఏంచేయాలో కూడా అర్థంకాలేదు. ఈ విషయంపై వెంటనే విద్యుత్ బోర్డు కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేసాడు. ఆతడి ఫిర్యాదును పరిశీలించిన అధికారులు సాంకేతిక లోపం కారణంగా అధిక విద్యుత్ బిల్లు వచ్చిందని గుర్తించాడు. డిసెంబరు 2023 కరెంటు బిల్లు రూ.4,047గా తెలపడంతో వ్యాపారవేత్త ఊపిరి పీల్చుకున్నాడు. వెంటనే చెల్లించేసాడు.



# కెటిఆర్‌పై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు

**హైదరాబాద్ (పంజగుట్ట), జనవరి 10, ప్రభాతవార్త:** సీబీఐ విచారణ అనంతరం అనుమతి లేకుండా ర్యాలీ నిర్వహించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై బంజారాహిల్స్ పోలీసులు కేసునమోదు చేశారు. గురువారం సీబీఐ కార్యాలయానికి విచారణ నిమిత్తం కేటీఆర్ వెళ్లారు. విచారణ ముగిసిన అనంతరం అనుమతి లేకుండా ర్యాలీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా భారీగా ట్రాఫిక్‌జామ్ అవడంతో స్థానికంగా తీవ్రఇబ్బందులు పడ్డారు. తెలంగాణ భవన్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. అనుమతులు లేకుండా ర్యాలీ నిర్వహించడంతో బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు.

# రాష్ట్రానికి గ్రాంట్లలో కోత

## బడ్జెట్‌లో భారీ అంచనాలే

## కానీ.. వచ్చింది రూ.3,899 కోట్లే

## కొన్నేళ్లుగా తగ్గుతున్న గ్రాంట్-ఇన్-ఎయిడ్

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త :** రాష్ట్రానికి గ్రాంట్ ఇన్‌ఎయిడ్ విడుదలలో కేంద్రం పక్షపాత ధోరణితో వ్యవహరిస్తోంది. గత నాలుగేళ్లుగా రాష్ట్రానికి రావాల్సిన గ్రాండ్ ఇన్ ఎయిడ్ నిధుల్లో కోత పడుతోంది. ఆర్థిక శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం 2024-25 వార్షిక అంచనా బడ్జెట్‌లో కేటాయించిన 21,636 కోట్ల రూపాయలతో పోలిస్తే, అక్టోబరు నెలాఖరు వరకు రాష్ట్రం కేవలం 3,899 కోట్ల రూపాయల మేర గ్రాంట్స్ ఇన్ ఎయిడ్‌ను అందుకుంది. అదే 2023-24లో 41,259 కోట్ల రూపాయల బడ్జెట్ అంచనాకు వ్యతిరేకంగా 9,729 కోట్ల రూపాయలు, 2021-22లో బడ్జెట్‌లో 38,669 కోట్ల రూపాయలు వస్తుందని అంచనా వేయగా, కేవలం 8,619 కోట్ల రూపాయలు రాగా, ఇలా తగ్గిన కేటాయింపుల ఈ ధోరణి గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతోంది. బిజెపి లేదా దాని మిత్రపక్షాలు పరిపాలిస్తున్న రాష్ట్రాలు కేటాయింపులలో మెరుగ్గా ఉన్నాయనేది ఆర్థిక శాఖ వివరాలు స్పష్టం చేస్తున్నాయి. ఈనేపథ్యంలో 1,200 కోట్ల రూపాయలు, 1,600 కోట్ల రూపాయల మ్యాచింగ్ గ్రాంట్‌లను విడుదల చేయడంలో రాష్ట్రం జాప్యం చేయడం వల్ల రాష్ట్రం వివిధ పథకాల కింద 4 వేల కోట్ల రూపాయల నుండి 5 వేల కోట్ల రూపాయల మేర కేంద్ర నిధులను కోల్పోయే అవకాశం ఉంది. కీలకమైన గ్రాంట్లు, వాటి అమలు కోసం రాష్ట్రం 20-50 శాతం నిధులను అందించాలి. అయితే వీటి గడువు పొడిగింపు కోసం వచ్చిన అభ్యర్థనలను కేంద్రం తిరస్కరించడంతో తెలంగాణ అభివృద్ధి ప్రాజెక్టులు ప్రమాదంలో పడ్డాయి. కాగా సీఎస్ఎస్ కింద 2022-23లో 5,387 కోట్ల రూపాయలు, 2023-24లో 6,158 కోట్ల రూపాయలు మాత్రమే తెలంగాణకు కేంద్రం నుంచి అందాయి. అయితే, ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ. 15,168 కోట్ల మేర కేటాయింపులు చేసింది. కేంద్రం తన వాటాను విడుదల చేసినప్పటికీ, ప్రభుత్వం ఇంకా మ్యాచింగ్ గ్రాంట్‌లను విడుదల చేయలేదు. నిధులు అందు కోవడానికి రాష్ట్రం తన వాటాను మ్యాచింగ్ గ్రాంట్‌లలో అందించాలని కేం ద్రం వైఖరి స్పష్టం చేస్తోంది. కాగా తగ్గుతున్న పన్నుల రాబడి, పెరుగుతున్న ఆర్థిక ఒత్తిళ్ల నేపథ్యంలో కేంద్రం నుండి కీలకమైన నిధులు రాకపోవడంతో రాష్ట్ర ఖజానా ఆర్థిక పరిస్థితి మరింత ఇబ్బందులు పాలవుతోంది.

# మల్టీజోన్-2 పరిధిలో 187 మంది ఎఎస్‌ఐలకు ఎస్‌ఐలుగా పదోన్నతులు

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు శాఖలో 1989, 1990లో కానిస్టేబుళ్లుగా చేరి అంచలంచలుగా పదోన్నతులు అందుకుని ప్రస్తుతం ఏఎస్‌ఐలు గా వున్న మూడు జోన్లకు చెందిన 187 మందికి ఎస్‌ఐలుగా పదోన్నతులు లభించాయి. వీరంతా మల్టీ జోన్ 2 పరిధిలోని ఐదు, ఆరు, ఏడవ జోన్లకు చెందిన అధికా రులు. మల్టీ జోన్ 2 ఐజి సత్యనారాయణ శుక్రవారం ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. జోన్ 5లో 41 మంది పదోన్నతులు అందుకోగా ఇందులో రాచకొండ కమిషనరేట్‌లో 22 మంది, నల్లగొండలో 12 మంది, సూర్యాపేట్‌లో ఏడుగురు వున్నారు. జోన్ 6 నుంచి 142 మంది పదోన్నతులు అందుకున్నారు. ఇందులో హైదరాబా ద్ కమిషనరేట్‌లో 20 మంది, సైబరాబాద్‌లో 76 మంది, సంగారెడ్డిలో 30 మంది, వికారాబాద్‌లో 10 మంది, సిఐడిలో నలుగురు, ఇంటెలిజెన్స్‌లో ఇద్దరు వున్నారు. జోన్ ఏడు నుంచి నలుగురు పదోన్నతులు అందుకున్నారు. ఇందులో నాగర్‌కర్నూలులో ఇద్దరు, వనపర్తిలో ఒకరు, మహబూబ్‌నగర్ నుంచి ఒకరు పదోన్నతులు అందుకున్నారు. పదోన్నతులకు అర్హులైన వారి జాబితాను పోలీసు శిక్షణా విభాగం డిజి అభిలాష్ బిస్త్ రూపొందించగా దానికి డిజిపి జితేందర్ ఆమోదం తెలిపారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
VISAKHAPATNAM
Tender Notice No: 2/2024-25/SE(MECH)/EE(MECH)/DB-II/GVMC DT:10.01.2025
Number of Works: 1, Value of Works: Rs.191.15 Crores
Tender Opening Date: 11.01.2025, Closing Date: 31.01.2025
Note: Further details at http://www.tender.apeprocurement.gov.in
O/o. the EE (Mech) Cell: 9966333342
Note: For any other details required in respect of above Tender Notice, please contact E.E (MECH) @ www.tender.apeprocurement.gov.in website
Sd/- Commissioner, GVMC, Visakhapatnam

సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్
ఆపరేషన్ బంజారాహిల్స్ సర్కిల్
టెండర్ ప్రకటన 12/2024-25 (పత్రికా ప్రకటన)
TGSPDCLకు టెండర్లు వేయుట ఉద్దేశించి, (1) మోతీనగర్‌లో యూసుఫ్‌గూడ డిప్యూటీ కమిషనర్ (GHMC)కు 54 kw యొక్క నాన్-డొమెస్టిక్ లోడ్ 1నం.కు సరఫరా యొక్క విస్తరణ (2&3) CBD గ్రీన్ ల్యాండ్స్‌లో వివిధ రకాల కేబుల్ జాయింటింగ్ కిట్స్ యొక్క తయారీ (4) ఎస్.ఆర్. నగర్‌లో లక్ష్మీ హోటల్ వద్ద DTR 100 KVA యొక్క స్థాపన (5) CBD బంజారాహిల్స్‌లో 11 KV CTI ఫీడర్ మధ్య ఇంటర్ లింకింగ్ లైన్ పనుల కొరకు అనుభవం ఉన్న వివిధ కాంట్రాక్టర్లు నుండి మరియు సీల్డ్ బిడ్స్ ఆహ్వానిస్తోంది. తదుపరి వివరాలకు, దయచేసి www.tgsouthernpower.org వీక్షించండి.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్ బంజారాహిల్స్ సర్కిల్
DIPR.No.8968-PP/CL/Advt/1/2024-25, తేది: 10.01.2025

బహిరంగ ప్రకటన
తెలంగాణ, సంగారెడ్డిలో నివసిస్తున్న 26 సంవత్సరాల వయస్సు గల శ్రీ యశ్వంత్ థాల్లా (మా రికార్డుల ప్రకారం) ఉద్యోగి కాదని మరియు / లేదా ఇకపై SBICAP సెక్యూరిటీస్ లిమిటెడ్ "SSL"తో ఏ విధంగానూ దీర్ఘ సంబంధం కలిగి లేరని ఇందుమూలంగా ప్రజలకు ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగింది.
SSLతో వ్యవహరించే నెపంతో ఎవరైనా అతని / ఆమె వ్యక్తిగత సామర్థ్యంలో పేర్కొన్న శ్రీ యశ్వంత్ థాల్లాతో ఏదైనా వ్యక్తిగత లావాదేవీలు నమోదు చేసిన సందర్భంలో SSL బాధ్యత / పూచీ వహించదు.
దయచేసి గమనించండి, శ్రీ యశ్వంత్ థాల్లాకు ఏ విధంగానైనా SSLకు ప్రాతినిధ్యం వహించే అధికారం లేదు. అతనితో వ్యవహరించే ఏ వ్యక్తి లేదా సంస్థ అయినా, వారి స్వంత బాధ్యత మరియు బాధ్యతతో అలా చేయాలి.
కోసం మరియు తరపున
SBICAP సెక్యూరిటీస్ లిమిటెడ్
12వ అంతస్తు, B వింగ్,
మారథాన్ ఫ్యూచరెక్స్, N M జోషి మార్గ్,
లోయర్ పరేల్, ముంబై - 400013.

# కొత్తగూడెం ఎయిర్‌పోర్టు స్థల పరిశీలనకు కేంద్రం బృందం రాక

## కొత్తగూడెంలోని పలు ప్రాంతాల్లో పర్యటన

## బృందం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

## వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల వెల్లడి



**కొత్తగూడెం, జనవరి 10, ప్రభాతవార్త:** కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు తధ్యమని, ఈనెల 20న కొత్తగూడెంలోని పలు మండలాలలో ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా బృందాలు పర్యటిస్తాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఇటీవల కేంద్ర పౌర విమానయాన శాఖ గౌరవ మంత్రి రామ్మోహన్ నాయుడుని కలిసి కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని కోరిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. నిర్మాణానికి సంబంధించి గతంలో సూచించిన కొత్తగూడెం పరిసర ప్రాంతంలో భూములు అనుకూలంగా లేవని అనుమతి నిరాకరించగా, కొత్తగూడెం పరిధిలోని కొత్తగూడం, చుంచుపల్లి, సుజాతనగర్ మండలాలలో పలు భూములను గుర్తించామని, అక్కడ సర్వే నిర్వహించాలని ఇటీవల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు లేఖ రాశారు. ఆ లేఖకు కేంద్ర మంత్రి బదులిస్తూ, ఎయిర్ పోర్టు నిర్మాణానికి సాధ్యసాధ్యాల పరిశీలనకు ప్రత్యేక బృందం రావాల్సి ఉంటుందని, అందుకు అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని లేఖలో పేర్కొన్నారు. దీనికి స్పందించిన మంత్రి తుమ్మల, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలను స్వయంగా కలిసి అంశాన్ని వారికి వివరించారు. తక్షణమే స్పందించిన ముఖ్యమంత్రి అందుకు అవసరమయ్యే నిధుల విడుదలకు ప్రత్యేక జీవో విడుదల చేశారు. దీంతో నిధులు మంజూరయ్యాయి. ఈ అంశాన్ని మంత్రి తుమ్మల కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకి లేఖలో వివరించారు. అలాగే త్వరితగతిన సర్వే నిర్వహించేల ఆదేశాలు జారీ చేయాలని కోరారు. జిల్లాలో అనువైన స్థలంకోసం సర్వే నిర్వహించేందుకు పలు ప్రాంతాలను గుర్తించామని ఆ భూముల సాధ్యాసాధ్యాలు నిర్ధారించేలా చొరవ చూపాలని కోరారు.

### 20న ప్రత్యేక బృందం జిల్లాలో పర్యటన

మంత్రి తుమ్మల విజ్ఞప్తి మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయ ఏర్పాటు సాధ్యాసాధ్యాల పరిశీలనకు ప్రత్యేక బృందం వస్తున్నట్లు వెల్లడించారు. ఈ బృందం పర్యటనకు కావలసిన అన్ని ఏర్పాట్లు చూడాలని జిల్లా కలెక్టర్ ని మంత్రి తుమ్మల ఆదేశించారు. ఎక్కడ కూడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా రెవెన్యూ యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. కొత్తగూడెం పరిసరాల్లో విమానాశ్రయం ఏర్పాటు చేస్తే జిల్లా రూపు రేఖలు మారనున్నాయన్నారు. ఇప్పటికే కొత్తగూడెం పాల్వంచ కలిపి కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదించిందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

### విమానాశ్రయంతో రూపురేఖలు మారనున్న కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. విమానాశ్రయం ఏర్పాటుతో కొత్తగూడెం జిల్లా రూపు రేఖలు మారుతాయన్నారు. వేలాదిమంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మంత్రి పేర్కొన్నారు. వాణిజ్యపరంగా, పర్యాటకపరంగా, పారిశ్రామికపరంగా అభివృద్ధికి విమానాశ్రయం ఎంతో దోహదం చేస్తుందన్నారు. దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం, సింగరేణి గనులకు పేరుగాంచిన కొత్తగూడం మరియు అశ్వాపురంలో భారజల పరిశ్రమకు దేశ విదేశాల నుంచి పర్యాటకులు సైతం వచ్చేందుకు ఈ విమానాశ్రయం ఎంతగానో దోహదపడుతుందన్నారు. విమానాశ్రయం ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రహదారులు, భవనాల శాఖ మంత్రి గౌరవ కోమట రెడ్డి వెంకటరెడ్డి సహకారం మరవలేనిదన్నారు.

వార్త

ఇరవయ్యేళ్ల వయసులోనే యువకుడు కింద లెక్కకాదు. ప్రపంచంలో ఎక్కడ అన్యాయం జరిగినా స్పందించేవారే యువకులు.

-జార్జ్ వాషింగ్టన్

# కోడి పందాలు

సంక్రాంతివేళ కోడి పందాలకు షరా మామూలే! విశేష ప్రాముఖ్యత ఉంది. అది గ్రామీణ సంప్రదాయానికి ఆటపట్టు. తెలుగు రాష్ట్రాలలో కోడి పందాలు గ్రామీణ సంప్రదాయ మనికఒకరంటే, ఆ సందర్భంగా జరిగే జూదపు వ్యవహారం చట్టవిరుద్ధమని మరొకరంటారు. ఇలా అనే రెండు వర్గాల వాదనలనూ కాదనలేం. అలా అని ఏ విధంగానూ ఆపలేం. సంక్రాంతి బరిలో కోడి పందాలంటే అదో ఉత్సాహం. ఇలా ఊరికే ఉత్సాహాన్ని ఎవరూ ఆపలేమని ఏనాడో నిర్ధారణ అయిపోయింది. దానిఉనికి కోల్పోకుండా తెలుగు సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడుతున్న గ్రామీణ ప్రజానీకానికి కృతజ్ఞతలు చెప్పకుండా ఉండలేము. ప్రధానంగా ఒకప్పుడు గోదావరితీర ప్రాంత ప్రజలకుసంక్రాంతి వేళ ఇది ఓ ఆటవిడుపు సంప్రదా యంగా ఉండేది. కాగా ఇప్పుడు దాదాపు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ప్రాంతాలకూ విస్తరించింది. గత చరిత్ర చూస్తే 'పందెంకోళ్ల' ఆట కట్టించడం ఎవరికీ వీలుకాలేదు. ప్రభుత్వంలో పాలకులెవరున్నా వాటిని తాము ప్రోత్సహించేది లేదని గట్టిగా చెప్పడమో పోలీసువారి ద్వారా హెచ్చరికలు జారీ చేయడమో తప్ప ఏవిధంగానూ కోడిపందాలు జరుగకుండా నిరోధించలేని పరిస్థితి. ఇదొక సంప్రదాయంలాకాక 'జూద' వ్యసనాన్ని ప్రోత్సహించే విధంగా ఉంటుందని అభియోగాలు, అనుమానాలు తలెత్తినప్పుడల్లా ధర్మాసనాల జోక్యమూ తప్పటం లేదు. ఇదంతా షరామామూలే. ఈ యేడాది ఇంతవరకు తెలుగు రాష్ట్రాలలో తమ పందెం బరులను ముస్తాబు చేసుకుంటున్నారు. అసలు సిసలు కోళ్లను 'పందెం'లోకి పంపాలంటే వాటి పోషణ ఆషామాషీకాదు. వాటిని పోషించడమూ, పందానికి తయారు చేయడానికి ఏ కుక్కుటశాస్త్రమూ అక్కర్లేదు. గ్రామీణులకు వెన్నతో పెట్టిన విద్య. తెలుగునాట ఏగ్రామానికి వెళ్లినా, పందెపు కోళ్ల రెక్కల చప్పుడు వినిపిస్తుంది. సంక్రాంతి తిరునాళ్లంతా ఇదే ముచ్చట. పందెగాళ్ల చేతిలో ఆప్యాయంగా ఒదిగిపోయిన కోళ్లను చూస్తే నిజంగానే ముచ్చటేస్తుంది. సంక్రాంతి వేళ హరిదాసుల కీర్తనలు, భోగి మంటల స్వాగతంతోపాటు పందెంకోళ్ల పిలుపులు మనల్ని అలరిబస్తుంటాయి. ఆనక అవే కోళ్లు పందెం బరిలోకి దిగి నువ్వా!నేనా అని పోటీపడితే దాని పౌరుషాన్ని చూసి ఎగిరిగంతేయడమే గ్రామీణ రైతులకు ఆనందాన్నిస్తుంది. అదో క్రీడేతప్ప. ఆటవిక వ్యవహారం కాదని గ్రామవాసులు నమ్మబట్టే కోడి పందాలకు ఇప్పటికీ ఆదరణ ఉంది. పందెం బరిలో దిగాక ఎదురొచ్చే కోడిపై ఎత్తుకు ఎగిరి తన్నడం పందెంకోడి నైజం. పందెం కోళ్లగా దేగ, పచ్చకాకి, సితువా వంటి జాతులను ఇందుకోసం వినియోగిస్తారు. నిజానికి కోడి పందాలు ప్రాచీన కాలం నాటి సంప్రదాయమే. కానీ ఇప్పుడది ఆధునికత సంతరించుకొంది. ఈ క్రీడలో ప్రాణనష్టమేదీ ఉండదు. కానీ పందెంలో పాల్గొన్నవారు కోట్లాది రూపాయలు పందెంకాస్తారు. పందెం సొమ్ము జమ చేయడంలో కూడా వారిలో ఎలాంటి తిరకాసు ఉండదు. 'మాటంటే మాటే'. కానీ కోట్లాది రూపాయలు చేతులు మారే ఈ ఆటలో ఓడిన వారు ఆస్తులు కోల్పోయిన సందర్భాలు తారసపడుతుంటాయి. ఆయేటికాయేడు పందెం నిబంధనలు మారినా పందెం సొమ్ము పెరుగుతుండడమే ఇక్కడ అభ్యంతరకరంగా చెబుతుంటారు. పందెం ఓడిన వాడు కాని, గెలిచినవాడు కాని ఈ ఆటపై ఎలాంటి ఆరోపణలు చేసిన సందర్భాలు లేవనే చెప్పాలి. కనుక ఎవరినీ నిందించలేం. పందెం బరిలున్నచోట మట్కా, జూదాలు, పందాలుపై పందాలు ఉంటాయి. ప్రపంచ దేశాల్లో సైతం అనాది కాలంనాటి ఇలాంటి పోటీలకు అడ్డుకట్ట వేయడం సాధ్యంకాలేదు. గోదావరిజిల్లాలో ప్రధానంగా కోనసీమలో కొబ్బరిచెట్ల నడుమ బరులు ఏర్పాటవుతుంటాయి. ఇరుగు పొరుగు రాష్ట్రాల నుంచి ప్రముఖులు కూడా పాల్గొనడం పందాలాడడం ప్రత్యేకత. సంక్రాంతి బరిలోకి తమ కోడి పుంజును దింపాలంటే దాదాపు ఆరు నెలల నుంచే జాతి కోళ్లను మచ్చిక చేసుకొని దానిపై లక్షలాది రూపాయలు పెట్టుబడిపెడ్తారు. వాటిని పందెంకోళ్లుగా మార్చే ప్రక్రియలో పందెగాళ్ల ఎన్నోతిప్పలు పడాల్సి వస్తుంది. సాధారణంగా తీసుకునే ఆహారానికి రెట్టింపు ఆహారాన్ని తినిపించాలి. దీనికే భారీఎత్తున ఖర్చవుతుంది. ఒక్కో కోడికి లక్ష రూపాయలు ఖర్చవుతుంది. కోడి పుంజుల ఎంపికలో యజమానులు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. ప్రత్యేక మేతగా జీడిపప్పు, బాదం,పిస్తాలను ఆహారంగా ఇస్తారు. కొత్తగా విదేశీ పుంజులనుకూడా బరిలోకి తెచ్చే ప్రయత్నం జరుగుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో సంక్రాంతికి యువజన చైతన్యం చేకూర్చే కబాడీ, ఖోఖో వంటి ఆటలకు ప్రాధాన్యముంటుంది. కోడి పందాల్లో కొత్త పోకడలు రాకుండా చూసేందుకు అన్ని ఏర్పాట్లున్నా గుండాట, పేకాట, మూడుముక్కలాట వంటి ఆటలు దారితప్పకుండా పోలీసు నిఘా ఏర్పాటుతో పందెగాళ్లకు అవగాహన కల్పించే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. చట్టబద్ధత ఏదీలేకున్నా తెలుగునాట ఆబాలగోపాలం పందెం బరిలకు ఒకసారైనా వెళ్లి వద్దా మన్న ఉత్సుకత ఉంటుంది. గత కొన్ని సంవత్సరాలుగా మహిళలు కూడా పందెంబరులకు వచ్చి గోదాలోకి దిగుతున్నారు. పందాలు కట్టారంటే ఎవరైనాసరే అక్కడికక్కడే సెటిల్మెంట్ జరిగిపోతుంది. కనుక ఎలాంటి గొడవలుండవు. తెలుగురాష్ట్రాలో ఈ యేడాది కోడిపందాలు దాదాపు 400 కోట్ల రూపాయలమేరకు జరుగుతాయని అంచనా. ఈ నేపథ్యంలో అనుమతులు, నిబంధనలు పెడుతూ వాటిని ఆచరించలేని వారి మీద నియంత్రణ చర్యలు తీసుకుంటూ ఆపైన నిబంధనల ఉల్లంఘన పేరిట కేసులు పెట్టే కన్నా పోలీసులు సంయమనం పాటిస్తే మంచిది.

విజయాన్ని నిరంతరం నిలబెట్టుకోవడమే విజేతకు ఎదురయ్యే అసలైన సవాలు.



రవీంద్రనాథ్ ఠాగూర్

స్నేహంపై ఆధారపడ్డ వ్యాపారం కన్నా వ్యాపారపరంగా ఏర్పడ్డ స్నేహమే మంచిది.



అరిస్టాటిల్

# ప్రజావాక్కు



### పునరావృతం కాకూడదు

జనవరి 8న తిరుపతి పుణ్యక్షేత్రంలో తొలిసారిగా టికెట్ టోకెన్ల కోసంభక్తులు పరుగులుపెడుతుండగా సంభవించినతొక్కిసలాటలో ఆరుగురు మరణించడం విచారకరం. వీరు నిజంగా భక్తులా?ముమ్మాటికీ కాదు. భక్తులే అయితే సంపూర్ణ క్రమశిక్షణను పాటిస్తారు. వీరి నిర్లక్ష్యం వల్ల మరణాలుజరిగితే వెంటనే దేవస్థానం వారిని, పోలీసులను, ప్రభుత్వాన్ని ఆడిపోస్తారు. ఎందెందు వెతికినా అందందే గలడనికదా మనవేదాలు, ఇతిహాసాలు, పురాణాలు అంతిమంగా బోధించేవి. అందరికి అన్నీతెలుసు. అయినా మనం మూర్ఖత్వాన్ని వీడం. అదే మన దౌర్బల్యం. పుణ్యతిథులలో దైవదర్శనం చేసుకోవాలనుకోవడంలో తప్పు లేదు. రేపుఘనంగా జరగబోయే మహా కుంభమేళ ప్రశాంతంగా ఏ ప్రమాదాలు జరగకుండా ముగియాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### ట్రాఫిక్ సమస్యలను తీర్చాలి

శేరిలింగంపల్లి మండలం, గోపంపల్లితండానుండి వట్టినాగులపల్లి వెళ్లే మార్గంలో ఎన్టిఆర్ నగర్ చౌరస్తాలో ప్రతి రోజు ఉదయం 7.0గంనుండి 11గం వరకు ట్రాఫిక్ ఇబ్బంది గా మారింది. ప్రతిరోజు పనికోసం ఎదురుచూసే అడ్డా కూలీలతో ప్రధాన రహదారి నిండిపోయి, ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడుతున్నది. ఈ మార్గం గుండా ప్రతిరోజు ఉదయం 8గం నుండి 11గం వరకు ఎందరో సాఫ్ట్వేర్ ఉద్యోగస్తులు, ఓఆర్ఆర్ ద్వారా విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులు, వివిధ పాఠశాలలు, కళాశాలల బస్సులు, ఇతర అత్యవసర పనులపైవెళ్లేవారు ప్రయాణంచేస్తారు. ఎన్టిఆర్నగర్చౌరస్తా దాటటానికి సుమారు10ని. నుండి15ని. సమయం పడుతున్నది. విషయంలో హైదరాబాద్ మహా నగరపాలక సంస్థ, ట్రాఫిక్ పోలీస్ విభాగం తగిన చర్యలు తీసుకోవాలి.

-ఎస్వీఆర్. కృష్ణ ప్రసాద్ , గోపంపల్లి

### సోషల్ మీడియాపై నియంత్రణ అవసరం

చిన్నారులే ఏజాతికైనా జాతిసంపద. అటువంటి చిన్నారుల కోసం ఆస్ట్రేలియా గట్టి నిర్ణయమే తీసుకుంది. 16 ఏళ్ల లోపుపిల్లలకు సోషల్మీడియా నిషేధించాలని సంకల్పించింది. విద్యార్థులు రోజూ గంటలకొద్దీ కాలాన్ని సోషల్ మీడియా వేదికలపై గడుపుతున్నారు. ఈప్రభావం విద్యార్థుల చదువులపైనే కాక ఆరోగ్యంపై కూడా పడుతుంది.

-సి. చంద్రశేఖర్, నెల్లూరు జిల్లా

### ప్రీ రీలీజ్ ఈవెంట్స్ని ఓ.టీ.టీకి ఇస్తే?

ఒక అభిమానికి సినిమాపై అభిమానం కంటే తన జీవితం, తన కుటుంబం ముఖ్యం. ఈ మధ్యన మన తెలుగు సినిమాల ప్రీరిలీజ్ ఈవెంట్లలలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ఈవెంట్స్కి వెళ్లినప్పుడో లేక వచ్చేటప్పుడో అభిమానులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఆతర్వాత ఆ హీరోగానీ, నిర్మాత గానీ బాధిత కుటుంబాలకు పరిహారం ఇవ్వటం పరిపాటిగా జరుగుతుంది. అందుకే ఈ సినిమాల ప్రీ రీలీజ్ ఈవెంట్స్ని కూడా టాక్ షోలవలే చీఫ్ గెస్టలతో ముందే షూట్ చేసి ఓ.టీ.టీల్లో రీలీజ్ చెయ్యండి. దీని ద్వారా నిర్మాతకు ఈవెంట్స్ ఖర్చులు తగ్గి ఓ.టి.టీ ద్వారా నిర్మాత ఆదాయం పొందవచ్చు. పైగా మన సినిమా ఇండస్ట్రీకిచెడ్డపేరు తెస్తున్న ఇలాంటి ప్రమాదాలను కూడా నివారించవచ్చు. కావున తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి ఈ విషయంలో ఒక నిర్ణయానికి వస్తారు.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు, బస్సులు నడపాలి

తెలుగు రెండు రాష్ట్ర ప్రభుత్వాలు సంక్రాంతికి స్కూల్ పిల్లలకి, ఉద్యోగులకు వరుస సెలవురావడంతో పండుగకు పట్టణ ప్రాంతాలనుండి సొంతఊర్లకు ప్రయాణమైనారు. ఇప్పటికే బస్టాండ్, రైల్వే స్టేషన్లు జనాలతో రద్దీగా మారాయి. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అదనంగా రైలు బస్సులు నడపాలి. పండుగవేళ సురక్షితంగాఇంటికి చేరుకునేలా ప్రయాణీకులకు సౌకర్యాలు కల్పించాలని కోరుతూ సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ సమాచారాన్ని ప్రభుత్వాలకు అందించి ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

### ఆడపిల్లలు జాగ్రత్త

నేడు సోషల్ మీడియా విస్తృతంగా వ్యాప్తి చెందింది. ఫేస్బుక్ ఇన్ స్టాగ్రామ్, టెలిగ్రామ్ వాడకం అధికమైపోయింది. వీటివల్ల కొత్త స్నేహాలు, పరిచయాలు పెరిగిపోయాయి. మొదట్లో నమ్మకం కలిగించేలా ప్రవర్తిస్తూ తరువాత తమ అసలు రూపాన్ని చూపెడుతున్నారు. ముఖ్యంగా అబ్బాయిలు స్నేహం ముసుగులో ఫోటోలు సంపాదించి ఆపై అమ్మాయిలని వేధిస్తున్నారు, బెదిరిస్తున్నారు. కొందరుఅమ్మాయిలు మానసికక్షోభని అనుభవిస్తూ ప్రాణాలు తీసుకుంటున్నారు. కన్నవారికి శోకాన్ని మిగులుస్తున్నారు. ముందుజాగ్రత్తతో వ్యవహరించాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# భక్తులను బలిగొన్న పెద్దల నిర్వాకం!

**తిరుమల దేవునికి విఐపిల పోటు రానురాను పెరిగిపోతున్నదనేది కాదనలేనివాస్తవం. సామాన్య భక్తుల కంటే విఐపిల సేవలోనే తరిస్తున్నారనే విమర్శలు న్నాయి. మరొకపక్క టిక్కెట్ల మీద టిక్కెట్లు పెడుతూ దర్శ నాలను సామాన్యులకు దూరం చేస్తున్నారు. ప్రపంచంలోనే సంపన్నుడైన తిరుమల వెంకన్నకు నిధుల కొరత ఉన్నట్లు అంతా వ్యాపారంగా మార్చేస్తున్నారు. ముక్కోటి ఏకాదశి ఒకే రోజు ఉంటుంది. కానీ పదిరోజులపాటు ముక్కోటి ఏకాదశి పర్వ దినం దర్శనాలు చేయించడం ఎంతవరకు సమంజసం? ఇది ఏ శాస్త్రంలోఉందో? ఆగమశాస్త్ర పండితులు దీనిని ఎలా అంగీకరించారో, ఆమోదముద్ర వేశారో అర్థంకాదు. శ్రీరంగంలో ముందు పది, వెనుకపది రోజులు ముక్కోటి ఏకాదశి పండుగ ఉన్నా ఆ సంప్రదాయ పద్ధతులు వేరు, తిరుమలలో వేరు.**

'నీ చేతన్ నాచేతన్ వరమడిగిన కుంతిచేతన్ వాసవి చేతన్, ధరచేతన్, శల్యుడిచేతన్, అరయంగా కర్ణుడీల్గె ఆరుగురిచేతన్" అన్నట్లు తిరుపతి వెంకన్న భక్తుల మరణాలకు కారకులెందరో, కారణాలెన్నెనో ఉన్నాయి. ఎవరి పాత్ర ఎంత? ఎవరెవరి నిర్లక్ష్యం పాలెంత? వంటి సందేహాలతో పాపం తమనెత్తిన పడకుండా నెట్టివేసేందుకు ఎవరి వంతు వారు ప్రయత్నం చేస్తున్నారు. తాము భక్తుల సేవలో తరిస్తున్నామని చెప్పుకుంటున్న పెద్దల మాటలు, చేష్టలు చూసి ఆదేవదేవుడే విస్తుపోతూ ఉండొచ్చు. పవిత్రమైన తిరుమల వెంకన్న సన్నిధిలో జరుగుతున్న అవకతవకలు, అక్రమాలు, మోసాలు, భక్తులపాట్లు గూర్చి ప్రత్యేకంగా చర్చించాల్సిన పనిలేదు. తమకు పెద్ద పెద్ద సూట్లు, ఏసి గదులు, సౌకర్యాలు కావాలని భక్తులు కోరుకోవడం లేదు. చెట్లకిందైనా ఉంటాం, ఫుట్పాత్లమీదైనా ఉంటాం కానీ కన్నులారా ఏడుకొండల స్వామిని దర్శించుకొనే అవకాశం కల్పించండి చాలు అదే పదివేలని అభ్యర్థించే సామాన్య భక్తుల విజ్ఞప్తులను పట్టించుకునేవారే లేకుండాపోయారు. ప్రస్తుతం తిరుపతి వెంకన్నను ముక్కోటి పర్వదినాన దర్శించుకుందామని వచ్చిన భక్తుల్లో ఆరుగురు చనిపోగా, మరో నలభైమంది వరకుగాయపడ్డారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మరి కొందరు మంత్రులు హుటాహుటిన తిరుపతికి వచ్చి బాధితులను పరామర్శించి ఎక్స్గ్రేషియా ప్రకటించడం, కొందరు అధికారులపై చర్యలు తీసుకోవడం కొంతలో కొంత ఊరట. న్యాయవిచారణకు కూడా ముఖ్యమంత్రి ఆదేశించారు. న్యాయ విచారణతో ఏదో జరుగుతుందని, బాధ్యులపై చర్యలు తీసుకొని, మళ్లీ ఇటువంటి దురదృష్టకర సంఘటనలు జరగకుండా చూస్తారని నమ్మకం ఎవరికీలేదు. అయితే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ధైర్యంగా తప్పు జరిగిందని, క్షమించ మని బహిరంగంగానే ప్రకటించడం ఆయన హుందాతనాన్నే స్పష్టం చేస్తున్నది. అంతేకాదు శుక్రవారం పిఠాపురంలో జరిగిన ఒక సభలో మాట్లాడుతూ జరిగిన సంఘటనకు బాధ్యత వహిస్తూ టిటిడి ఛైర్మన్, ఇఒ, జాయింట్ ఇఒలు, ధర్మకర్తలందరూ క్షమాపణ చెప్పాలని కోరారు. ఇకపోతే ఆంధ్రప్రదేశ్లో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోవడం ఇది మొదటిది కాదు. ఆ మాటకొస్తే దేశవ్యాప్తంగా కూడా ఎన్నో జరిగాయి, జరుగుతున్నాయి. ఎంతోమంది అమాయ కులు ఇలాగే బలైపోయారు. విజయవాడలో గతంలో కాంగ్రెస్పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఐదుగురు భక్తులను పరలోకానికి పయనం కట్టించారు. కృష్ణాపుష్కరాల సందర్భంలో వంతెన కూలి ఐదుగురు భక్తులు మరణించగా దానిపై విచారణకు ఆదేశించారు. అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని ఆనాటి పాలకులు హామీఇచ్చారు. ఆ చర్యలేమైనాయో, ఎవరిమీద చర్యలు తీసుకున్నారో కృష్ణమ్మ తల్లికే ఎరుక. ఆ తర్వాత తెలుగుదేశం కాలంలో గోదావరి పుష్కరాల సమయంలో కూడా తొక్కిసలాట జరిగి 27 మందికిపైగా మరణించగా గాయపడ్డారు. ఆనాడు కూడా ఇదేపరిస్థితి. విచారణ, దర్యాప్తు పేరుతో కాలం గడిపి చివరకు ఎవరిమీద చర్యలు తీసుకున్నారో గోదావరి తల్లికి కూడా తెలియకపోవచ్చు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు బాధ్యులపై క్రిమినల్ కేసులు పెట్టి పటిష్టమైన చర్యలు తీసుకుంటే మళ్లీమళ్లీ సంఘటనలు చోటు చేసుకునేవి కాదు. మొన్న బుధవారంసాయంత్రం ఏడుగంటల నుంచి తోపులాటలు మొదలయ్యాయి. జీవన కోన, బైరాగి పట్టెడ, శ్రీనివాసం, అలిపిరి తదితర నాలుగు ప్రాంతాల్లో తొక్కిసలాటలు మొదలయ్యాయని చెప్పవచ్చు.

దామెర్ల సాయిబాబా

## ఒక్క మాట

గురువారం ఉదయం నుండి టోకెన్లు ఇస్తామని టిటిడి ప్రకటించడంతో బుధవారం ఉదయం నుండే పెద్దఎత్తునభక్తులు తరలివచ్చారు. సాయంత్రానికే ఆ ప్రదేశాలు భక్తులతో కిటకిటలాడాయి. శ్రీనివాసం సముదాయం వద్ద టోకెన్లు తీసుకునేందుకు వేచి ఉన్న భక్తుల్లో సేలంకు చెందిన మల్లిక అనే మహిళ తీవ్ర అస్వస్థతకు గురైంది. ఆమె ఊపిరాడక అపస్మారక స్థితిలోకి చేరుకోవడంతో క్యూలైన్ నుంచి బయటకు తీసుకువచ్చిన ఆమె భర్త కృష్ణన్ ఆమెను అంబులెన్స్లో రూయాఆస్పత్రికి తరలించే సమయంలో ఆమె మార్గమధ్యంలోనే మృతిచెందింది. ఇక ఎనిమిదిన్నర గంటల ప్రాంతంలో బైరాగి పట్టెడలోని రామానాయుడు జెడ్పీఉన్నత పాఠశాలలో మళ్లీ తోపులాటలు చోటుచేసుకున్నాయి. ఈ తోపులాటలో కింద పడిపోయి అపస్మారక స్థితికిలోకి వెళ్లిన లావణ్యస్వాతిని బయటకు తీసుకువచ్చేక్రమంలో మెయిన్ గేట్తీయడంతో ఒక్కసారిగా తీవ్రస్థాయిలో తొక్కిసలాట జరిగింది. వెనుక ఉన్న చిన్నగేటు ద్వారా ఆ మహిళను బయటకు తీసుకువెళ్లి ఉంటే ఈపరిస్థితి వచ్చేది కాదంటున్నారు. కౌంటర్లవద్ద తాగునీరు, పాలు, అల్పాహారం లాంటి ఏర్పాట్లు చేయకపోవడం పెద్ద లోపంగానే చెప్పొచ్చు. ఉదయం నుంచి వారు ఆకలితో అలమటించి నీరసించిపోయినా క్యూలో నుంచి పక్కకు వెళ్లితే వెనుకబడిపోతామనే భయంతో అక్కడినుంచి కదలకపోవడంతో ముఖ్యంగా చంటి పిల్లలు, వృద్ధులు, వ్యాధిగ్రస్తులు గంటల తరబడి వేచి ఉండడంతో నరకం అనుభవించారనే చెప్పొచ్చు. మహిళలకు కనీసం మొబైల్ టాయిలెట్లు కూడా ఏర్పాటు చేయకపోవడం నిర్లక్ష్యానికి పరాకాష్ఠ. టిటిడికి నిధుల కొరతలేదు. దాదాపు పన్నెండువేల మందికిపైగా సిబ్బంది ఉన్నారు. ధర్మకర్తల మండలి ఉంది. ఎవరూ ఈ భక్తులను పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ముక్కోటి ఏకాదశి పండుగ ఏదో ఈ ఒక్క ఏడాది వచ్చేది కాదు. ఆకస్మికంగా వచ్చేది కూడా కాదు. ప్రతి సంవత్సరం వస్తున్నదే. అందుకే ఇది ఊహించని పరిణామం కాదు. మొత్తం పదిరోజులపాటు లక్షలాది మంది భక్తులు వస్తారన్నది భక్తులకు తెలియందికాదు. ఏర్పాట్లపై సమీక్షలు సమావేశాలకు కొదవలేదు. ఏకాదశి శ్రీవారికి అత్యంత ప్రీతిపాత్రమైన రోజు. ఉత్తరద్వారం ద్వారా ఆ దేవుణ్ని దర్శించుకోవాలన్న తపనతో, ఆర్తితో, భక్తితో ఆకాంక్షతో వచ్చేవారిని ఎన్ని కష్టాలకు గురిచేస్తున్నారో ఒక్కసారి పెద్దలు మనసు పెట్టి ఆలోచించాలి. అన్నింటికంటే మించి జరిగిన సంఘటనకు సంబంధించి అధికారుల మధ్య సమన్వయం లేదనేది స్పష్టంగాకనిపిస్తున్నది. టోకెన్ల కేంద్రాలకు భారీ ఎత్తున భక్తులు చేరుకున్న విషయం టిటిడి పెద్దలు తెలుసుకోలేదా? తెలిసినా నిర్లక్ష్యంచేశారా? టిటిడికే ప్రత్యే కంగా విజిలెన్స్ విభాగంఉంది. లెక్కకుమించిన పోలీసు బలగాన్ని మొహరించారు. అయినా ఎందుకు విఫలమయ్యారు. ఇక తిరుమల దేవునికి విఐపిల పోటు రానురాను పెరిగిపోతున్నదనేది కాదనలేనివాస్తవం. సామాన్య భక్తుల కంటే విఐపిల సేవలోనే తరిస్తున్నారనే విమర్శలు న్నాయి. మరొకపక్క టిక్కెట్ల మీద టిక్కెట్లు పెడుతూ దర్శనాలను సామాన్యులకు దూరం చేస్తున్నారు. ప్రపంచంలోనే సంపన్నుడైన తిరుమల వెంకన్నకు నిధుల కొరత ఉన్నట్లు అంతా వ్యాపారంగా మార్చేస్తున్నారు. ముక్కోటి ఏకాదశి ఒకే రోజు ఉంటుంది. కానీ పదిరోజులపాటు ముక్కోటి ఏకాదశి పర్వదినం దర్శనాలు చేయించడం ఎంతవరకు సమంజసం? ఇది ఏ శాస్త్రంలో ఉందో? ఆగమశాస్త్ర పండితులు దీనిని ఎలాఅంగీకరించారో, ఆమోదముద్ర వేశారో అర్థంకాదు. శ్రీరంగంలో ముందు పది, వెనుకపది రోజులు ముక్కోటి ఏకాదశి పండుగ ఉన్నా ఆ సంప్రదాయ పద్ధతులు వేరు, తిరుమలలో వేరు. దీనికి తోడు టిటిడిలో అందులో గత నాలుగైదు నెలలుగా టిటిడి ఉన్నతాధికారుల మధ్యఉన్న అభిప్రాయ బేధాలతో మూడు గ్రూపులుగా విడిపోయాయనే విమర్శలు పెల్లుబుకుతున్నాయి. మొన్న ముఖ్యమంత్రి సమీక్షాసమా వేశంలో కూడా ఇవి బయటపడ్డట్టు వార్తలు వెలువడ్డాయి. సమన్వయలోపం స్పష్టంగా బయటపడుతున్నది. ముఖ్యంగా ఈవో కొంత మేరకు నీతిమంతుడయిన అధికారిగా పేరున్నా ఇలాంటి సంఘటనలతో ఆయన సమర్థత ప్రశ్నార్థకంగా మారుతున్నది. ఇక పోలీస్ విభాగం అవసరానికి మించిన సిబ్బందిని నియమించినా వారితో సమర్థవంతంగా పని చేయించుకోలేకపోయారు. ఫలితంగా ఆరు నిండు ప్రాణాలు బలైపోయాయి. ఇలాంటి సందర్భాల్లో ఎలాంటి జాగ్రత్తలు అవసరమో ఎలాంటి ఏర్పాట్లు చేయాలో గతంలో ఎలా చేసారో? అవన్నీ రికార్డు రూపంలో ఉన్నాయి. ఏదిఏమైనా ఈచావులకు తిలాపాపం తలాపిడి కెడు అన్నట్లు పాలకవర్గంతోపాటు పోలీసులు, టిటిడి అధికారులు బాధ్యులు కాకతప్పదు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇటువంటి సందర్భా లకు సంబంధించి నిర్దిష్టమైన ప్రణాళికలు తయారు చేసి వాటి అమలుకు త్రికరణ శుద్ధిగా, సమన్వయంతో పని చేయాలి. ●

# జైలు వ్యవస్థలో సంస్కరణలు అవసరం



డా.కోలాహలం రామ్ కిశోర్

నేరం అనేది చట్టాలను ఉల్లంఘించి వ్యక్తిగతులు లేదా సమూహాలు చేసే చర్యలు. ఇవి సమాజానికి లేదా ప్రభుత్వానికి హానికరమవుతాయి. చిన్న చట్టల ఉల్లంఘనల నుంచి ఘోర నేరాల వరకు, ప్రతి చర్యకు న్యాయబద్ధమైన పరిష్కారం అవసరం. నేరాల మూల కారణాలను అర్థం చేసుకోవడం, జైలు వ్యవస్థలను విశ్లేషించడం, అలాగే వాటి సంస్కరణలపై దృష్టి పెట్టడం ద్వారా సమాజాన్ని మరింత న్యాయసమ్మతమైనదిగా తీర్చిదిద్దవచ్చు. నేరాలకు పలు కారణాలున్నాయి. ఆర్థిక అసమానతలు, సామాజిక వివక్ష, పేదరికం, కుటుంబ సమస్యలు, మానసిక ఆరోగ్య సమస్యలు నేరాలకు కారణమవుతాయి. అవినీతి, బలహీన పాలన, ఇతర రాజకీయ, వ్యవస్థాపిత సమస్యలు కూడా దీనికి దోహదం చేస్తాయి. సమాజంలోని ఈ కారణాలను సమర్థవంతంగా పరిష్కరించగలిగితే, నేరాలను దాదాపు తగ్గించవచ్చు. భారతదేశంలో జైలు వ్యవస్థలు ప్రత్యేకమైన విధానాన్ని అనుసరిస్తాయి. సెంట్రల్ జైలు, జిల్లా జైలు, ఉపజిల్లా జైలు, ప్రత్యేక జైలు, ఓపెన్ జైలు వంటి వివిధ రకాలుగా విభజించబడిన జైళ్లు ఖైదీల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించబడ్డాయి. అయితే, జైళ్లలోని భద్రతా వ్యవస్థలు పకడ్బందీగా ఉండటం అనివార్యం. సీసీటీవీలు, బయోమెట్రిక్ సిస్టమ్లు, సాంకేతిక పరికరాల సహకారంతో భద్రత మెరుగవుతుంది. ఖైదీల వర్గీకరణ కూడా నేరాల తీవ్రత, వయస్సు, ఇతర అంశాల ఆధారంగా నిర్వహించబడుతుంది.



హింసాత్మక నేరస్తులు, ఆస్తినేరస్తులు, తెల్లకోటు నేరస్తులు, భయోద్భోధకులుగా వీరిని వర్గాలుగా విభజించవచ్చు. ఈ విభజన జైలు నిర్వహణకు, పునరావాసానికి అనుకూలంగా ఉంటుంది. అయితే, భారత దేశంలోని జైలు పరిస్థితులు చాలావరకు సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఎక్కువ జనసాంద్రత, పునరావాస కార్యక్రమాల లోపం, వైద్య సదుపాయాల కొరత వంటి సమస్యలు సాధారణంగా కనిపిస్తున్నాయి. సిబ్బంది ప్రవర్తనలో అవినీతి, హింస కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయి. ఖైదీలు సాధారణంగా వారి జీవన పరిస్థితులు మెరుగుపర్చాలని, అలాగే న్యాయ సహాయం అందుబాటులో ఉండాలని కోరుకుంటున్నారు. సహఖైదీల ప్రవర్తన కూడా ఖైదీల జీవితంపై ప్రభావాన్ని చూపుతుంది. కొన్నిసార్లు ఇది మానసిక మద్దతు అందించినప్పటికీ, కొన్ని సందర్భాల్లో చెడు అలవాట్లు ఒత్తిడి పెంచుతుంది. ఖైదీల పునరావాసం కోసం, వారి చుట్టూ సానుకూల వాతావరణాన్ని కల్పించడం అత్యవసరం. జైలువ్యవస్థ సంస్కరణల కోసం కొన్ని ముఖ్యమైన సూచనలు ఉన్నాయి. ఆధునికీకరణ ద్వారా వసతులు మెరుగుపరచడం, వైద్య సేవలు, విద్యా అవకాశాలను పెంపొందించడం, సిబ్బందికి మానవ హక్కులపై శిక్షణ ఇవ్వడం, ఫిర్యాదుల పరిష్కారానికి స్వతంత్ర పర్యవేక్షణను ఏర్పాటు చేయడం ముఖ్యమైన మార్గాలు. ఈ చర్యలు జైలు వ్యవస్థను మరింత సౌకర్యవంతం చేస్తాయి. సమాజంలోని నేరాలు, వాటి మూలకారణాలు, జైలు వ్యవస్థల పనితీరుపై సరైన అవగాహన చర్యలు తీసుకుంటే, న్యాయం పునరావాసాన్ని సమతుల్యం చేయడం సాధ్యమవుతుంది. ఈ మార్గంలో వ్యవస్థల పునర్నిర్మాణం సమాజ పురోగతికి మార్గదర్శకంగా నిలుస్తుంది. ●

# ఆర్థికాభివృద్ధిలో యువ వనరుల పాత్ర



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

జనాభాలో పనిచేసే వయసులో ఉన్న వారిశాతం పెరగడంయువ శక్తి పెరుగుదలకు చిహ్నం. ఆర్థికాభివృద్ధిలో క్రియాశీలకంగా పాలుపంచుకునేది దేశాన్ని మునుముందుకు నడిపించేది యువతే. అటువంటిది వారే నిరాశానిస్పృహలతో పనిపాటలేకుండా ఉంటే ఈ దేశానికి దిక్కెవరు? పాలకులు నిరుద్యోగ యువతను నిర్లక్ష్యం చేస్తున్నందున యువత జాతినిర్మాణంలో భాగస్వాములు కాలేకపోతున్నారు. అటు ఆర్థికాభివృద్ధికి ఇటు సామాజిక భద్రతకు నష్టం వాటిల్లేది యువతలో అశాంతి హెచ్చరిల్లడం వల్లే కదా? యువకుల్లో 15ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఉద్యోగం కోరుకుంటారు. ఎందుకంటే పేదల ఆస్తి వారి శ్రమే అయితే శ్రమ ఒకటే సరిపోదు వృత్తిపరమైన నైపుణ్యం కావాలి. అంతకుముందు అక్షరాస్యత తప్పనిసరి. ఇవి మన యువతకు ఉన్నాయా అంటే లేవనే చెప్పాలి. యువత నైపుణ్యం కొరవడి ఉద్యోగాలు పొందలేకపోతున్నారని బహుళ జాతి కంపెనీలు, అనేక సర్వేలు చెబుతున్న మాటలు వాస్తవ దూరం కాదు. దేశంలో పాలకులు వ్యవహరించే తీరు వలన కోట్ల కొలది యువతి యువకులు నిరాశ నిస్పృహలతో నీరసించిపోతున్నారు. దీనివల్ల కుటుంబం సమాజం దేశం అశాంతికి గురికాబడుతున్నది. యువతలో నూతన ఉత్సాహం నింపి జీవితం పట్ల ఆశలు రేకెత్తించి అలాంటి విధాన కార్యక్రమాలు రూపొందించి చేపడితే పాలకులు త్రికరణ శుద్ధిగా యువతీ యువకులను అధునాతన ప్రపంచంలో మమేకం చేయగలిగితే శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతోకాలాన్ని మించిన వేగంతో యువత పరిగెత్తగలదు. చదివిన చదువుకు సరైన ఉద్యోగం దొరకక కనీససంపాదనకు సైతం నోచుకోక దుర్భర పరిస్థితిలో మన యువత ఉండటం శోచనీయం. డిగ్రీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్న వైనం పాలకులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడంలేదు. సాంకేతిక పరిజ్ఞానం చాలా వేగంగా అభివృద్ధి చెందడం, జాబ్ మార్కెట్ కూడా సాంకేతిక విద్య అభివృద్ధి చెందడం వలనయువతకు అనుకూలమైన, కావలసిన నైపుణ్యాలను కల్పించగలిగితే సాంకేతిక సాధికారికతతో దేశం మెరిసిపోతుంది. ఎందుకనగా ఇంజనీరింగ్ పట్టభద్రుల కూడా సగానికిపైగా నిరుద్యోగులుగా ఉన్నారు. ప్రపంచంలో అత్యంత అల్పస్థాయిలో సాంకేతిక నైపుణ్యాలను కలిగిన దేశం మనది. మొత్తం శ్రామికులలో కేవలం 4.69శాతం మాత్రమే శ్రామికులకు ఎంతోకొంత నైపుణ్యం కలిగి ఉన్నారు. మొత్తం శ్రామికులలో చైనాలో



24శాతం, అమెరికాలో 52శాతం, యునైటెడ్ కింగ్డమ్ 68 శాతం, జర్మనీలో 75శాతం, జపాన్లో 80శాతం, సౌత్ కొరియాలో 96శాతం శ్రామికులకు పూర్తినైపుణ్యాలతో ఆర్థిక అభివృద్ధికి ఆయా దేశాలలో సహాయపడుతున్నారు. మన దేశంలో మాత్రమే అత్యంత తక్కువ స్థాయిలో నైపుణ్యం కలిగిన శ్రామికులున్నారు. కావున మనదేశంలో శ్రామికుల నైపుణ్య శాతం పెంచాలి. ముఖ్యంగా యువత సాంకేతిక నైపుణ్యాన్ని పెంచగలిగితే దేశాభివృద్ధి వేగంగా జరుగుతుంది. ప్రపంచ దేశాలలో ఎక్కువగా యువత ఉన్నదేశంమనది. 360 మిలియన్ల యువశక్తి దేశంలో ఉన్నదని అంచనా. మేక్ ఇన్ ఇండియా అచీవ్మెంట్ రిపోర్ట్ప్రకారం రాబోయే 20 సంవత్సరాలలో పారిశ్రామిక ప్రపంచంలో కార్మికశక్తినాలుగు శాతం తగ్గుతుండగా, మనదేశంలో మాత్రం 32శాతం పెరుగుతుందని అంచనా. మన జనాభా ఆర్థిక వ్యవస్థకు నిధిగా ఉన్న సమయం ఇదే. 68శాతం జనాభా దేశంలో 15సంవత్సరాల నుండి 64సంవత్సరాల మధ్య వయసు ఉన్నవారి మూలాన శ్రామికశక్తి ఎక్కువగా ఉన్న దేశం మనది. నేడు మన దేశజనాభా 142.8 కోట్లు మందితో ప్రపంచంలో మొదటి స్థానంలో ఉన్నాం. నేడు మొత్తం జనాభాలో 54 శాతం కంటే ఎక్కువ మంది 25 సంవత్సరాల లోపలవారే. 25శాతం జనాభా 14 సంవత్సరాలలోపు వారు. 18శాతం జనాభా పది సంవత్సరాల నుండి 19 సంవత్సరాల మధ్య వయసు వారు. 26 శాతం జనాభా 10 సంవత్సరాల నుండి 26 సంవత్సరాల మధ్యవారే. కేవలం ఏడు శాతం జనాభా వారు మాత్రమే 65 సంవత్సరాల పైబడిన వారు. ఈ విధంగా మన జనాభా ఎక్కువ శ్రామిక శక్తిని కలిగి ఉన్నందున దేశాభివృద్ధికి జనాభా నిధిగా ఉండటం మూలాన ఉపాధి అవకాశాలు కల్పించ లేనందువలన ఉపాధిరంగంలో వీరిశాతం కేవలం జనాభాలో రెండుశాతం మాత్రమే. వీరికి మాత్రమే నైపుణ్యాల అభివృద్ధి శిక్షణపొంది ఉన్నారు. కావున యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం తక్షణ ఆవశ్యకత ఉన్నదని గమనించాలి. అప్పుడే మన దేశంమూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అభివృద్ధి చెందగలదు. యునెస్కో లెక్కల ప్రకారం మన దేశంలో సైన్స్అండ్ టెక్నాలజీ మ్యాథమెటిక్స్ కోర్సులు చేస్తున్నవారు ప్రపంచంలోనే ఎక్కువ. సేవల రంగాలకు సంబంధించిన విద్యాసాంకేతిక పరిజ్ఞానం నేర్చుకుంటున్నవారు మనదేశంలో 26 మిలియన్లు దాటారు తద్వారా దేశంలో ఎలక్ట్రానిక్స్ తదితర ఉత్పత్తులను చేయవచ్చును. అలా చేయకుండా మన ప్రభుత్వం ఈ వస్తువులను ఎక్కువగా విదేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నారు. చైనా ఈ విషయంలో యువతకు తగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించి ఇలాంటి వస్తు ఉత్పత్తిని విరివిగా తయారు చేసి ప్రపంచ మార్కెట్లో తనదైన స్థానాన్ని నిలబెట్టుకోగలిగింది. మన మేకిన్ ఇండియా పెట్టుబడిదారులకు ఉపయోగపడే విధంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్గా మారింది. వాటి ద్వారా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచేందుకు ప్రభుత్వాలు పెట్టుబడులుపెడితే మానవ వనరులను ఉపయోగించుకుంటే నిరుద్యోగ సమస్య నిర్మూలించి వివిధ వస్తువులను ఉత్పత్తిని చేయవచ్చును. అప్పుడే యువతకు భవిత ఉంటుంది. జనాభా నిధిని మనం ఇప్పుడైనా దేశాభివృద్ధికి ఉపయోగించుకోవాలి. ●

# భారత్ ఆర్థికవృద్ధి 6.6%

### దక్షిణాసియా వృద్ధి 5.7%
### ఐక్యరాజ్యసమితి ఆర్థిక నివేదిక




**న్యూయార్క్, జనవరి 10:** భారత్ ఆర్థికవ్యవస్థ 2025 ఆర్థిక సంవత్సరంలో 6.6శాతం ఆర్థిక వృద్ధిని నమోదుచేస్తుందని ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. ప్రైవేటురంగంలో వినియోగ వ్యయం పెరగడం, పెట్టుబడులరాకతో ఆర్థికవృద్ధి ట్రాక్‌లో పడుతుందని సమితి నివేదికలో పొందుపరిచింది. అలాగే దక్షిణాసియాలో ఆర్థికవృద్ధి ఈ ఏడాది పటిష్టమైన పనితీరుతో మరింత ముందుకువెళుతుందన్నారు. ప్రపంచ ఆర్థికపరిస్థితి, ప్రగతి సూచీ 2025పేరిట సమితి విడుదలచేసిన ఆర్థిక నివేదికలో సమీపభవిష్యత్తులో దక్షిణాసియా మరింత ముందుకుపోతుందన్నారు. 2025లో దక్షిణాసియా ఆర్థికవృద్ధి 5.7శాతంగా ఉంటుందని, 2026లో 6శాతంగా ఉంటుందని ప్రకటించింది. భూటాన్,నేపాల్, శ్రీలంకల్లో ఆర్థికరికవరీ కనిపిస్తున్నందున వృద్ధి పెరుగుతుందన్నారు. అదేక్రమంలో భారత్ ఆర్థికవ్యవస్థ2024లో 6.8శాతంగా ఉందని, 2025లో 6.6శాతంగా ఉంటుందని వివరించింది. 2026లో కూడా 6.8శాతం వృద్ధిని సాధించవచ్చని అంచనావేసింది. దక్షిణాసియా ప్రాంతంలో భారత్ అతిపెద్ద ఆర్థికవ్యవస్థ కలిగిన దేశం అని ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రైవేటురంగ వినియోగం, పెట్టుబడులు శరవేగంగా పెరగడంవల్లనే ఆర్థికవృద్ధిపెరుగుతోందని, దీనికితోడు మౌలికవనరుల అభివృద్ధికి వ్యయం కూడా పెరుగుతున్నదని, దీనివల్ల ఉపాధిరంగం మెరుగుపడి రానున్న కాలంలో మరింత వృద్ధి ఉంటుందన్నారు. కొన్ని కేటగిరీల్లో వృద్ధి ఉందని, ఎగుమతుల్లో కూడా పటిష్టంగా వృద్ధి కనిపిస్తోందని అంచనావేసింది. ఫార్మా రంగం, ఎలక్ట్రానిక్స్ రంగాలు భారత్‌లో ఆర్థిక కార్యకలాపాలకు దిక్సూచిగా నిలిచాయన్నారు. ఇక సరఫరాపరంగా ఉత్పత్తిరంగంలో మరింతగా విస్తరణ కొనసాగుతోంది. సేవలరంగం కూడా రికవరీ అవుతున్నందున భారత్ ఆర్థికవృద్ధి మరింత పెరుగుతుందన్నారు. దీనికితోడు గత ఏడాది రుతుపవనాలు కూడా సకాలంలో వచ్చాయి. వేసవి పంటలు కూడా అన్ని మేజర్ పంటలు కూడా మంచి దిగుబడులు సాధించడంతో వృద్ధి మరింత పెరిగిందని ఐక్యరాజ్యసమితి అంచనావేసింది. ఇక తూర్పు, దక్షిణ ఆసియా దేశాల్లో దేశీయంగా విదేశీ పెట్టుబడులు కొత్త సరఫరాచెయిన్‌లు పెరిగాయి. ప్రత్యేకించి ఇండియా, ఇండోనేసియా, వియత్నాం ప్రాంతాల్లో ఎక్కువ ఉన్నాయి. భారత్‌లో ప్రభుత్వ రంగం కీలకపాత్ర పోషిస్తోంది, భారీస్థాయిలో ఇన్‌ఫ్రా ప్రాజెక్టులు ప్రారంభించింది. భౌతికంగాను, డిజిటల్ కనెక్టివిటీ, సామాజిక మౌలికవనరులు, అంటే పారిశుధ్యం మెరుగుదల, మంచినీటిసరఫరాలు వంటివి మెరుగుపడటం వృద్ధికి దోహదంచేసాయి. 2025లో కూడా పటిష్టమైన పెట్టుబడులు వృద్ధి కనిపిస్తుందని అంచనావేసింది. ఇక రిటైల్‌ద్రవ్యోల్బణం భారత్‌లో 2024లో 4.8శాతంగా ఉంది. 2025లో 4.3శాతానికి తగ్గుతుందని ఆచనా. రెండునుంచి ఆరుశాతం మధ్యంతర లక్ష్యంతో రిజర్వుబ్యాంకు లక్ష్యాలకు అనుగుణంగానే ఉంటుందని ఐక్యరాజ్యసమితిప్రకటించింది. ఇంధన ధరలు తగ్గడం కూడా ద్రవ్యోల్బణంపై ప్రభావం పడుతుంది. ప్రతికూల వాతావరణాలు కొంతమేర కూరగాయలు, తృణధాన్యాలు, ఇతర గింజ ధాన్యాలపై ప్రభావంచూపించాయి. దీని వల్ల జూన్, సెప్టెంబరునెలల్లో టోకు ధరలసూచీ ద్రవ్యోల్బణం పెరుగుదలకు బీజం పడింది. చైనా, భారత్, మెక్సికో వంటి దేశాలు పెట్టుబడుల్లో వృద్ధిని నమోదుచేస్తే ఆఫ్రికా దేశాలు మాత్రం పరిమిత పెట్టుబడులనే సాధించుకోగలిగాయి. దీనివల్ల ఎక్కువ రుణ చెల్లిపుల భారం కూడా వాటిని సతాయిస్తోంది. ఇక పశ్చిమాసియా దేశాల్లో తక్కువ పెట్టుబడుల వృద్ధి ఉంది. చమురు రాబడులు తగ్గడమే దీనికి కారణం. ఇక ప్రపంచ ఆర్థికవృద్ధి 2025లో 2.8శాతం, 2026లో 2.9శాతంగా ఉంటుందని 2023లో 2.8శాతం మాత్రమే నమోదయిందని ప్రకటించింది. యూరోపియన్ యూనియన్‌లో స్వల్ప రికవరీ ఉంటుందని,చైనా, అమెరికాల్లో మాత్రం భారీ వృద్ధి కనిపిస్తుందని తెలిపింది. ఇక బ్రిటన్‌లో మంచి పనితీరు ఉందని, అనేక అభివృద్ధి చెందిన దేశాల్లో అంటే ఇండియా ఇండోనేసియా వంటి దేశాల్లోకూడా భారీ వృద్ధి నమోదవుతుందని వెల్లడించింది. 2024లో చైనాలో అయితే 4.9శాం వృద్ధి ఉంటే 2025లో 4.8 శాతం ఉంటుందని తెలిపింది. ఇక పట్టణాల్లో నిరుద్యోగిత 6.6శాతంగా ఉంది. 2023లో 6.7శాతంగా ఉన్న సంగతి తెలిసిందే.

ఇక మహి ళాకార్మిక మార్కెట్ భాగస్వామ్యం దేశంలో లింగవివక్ష కూడా ఎక్కువ తేడాతో ఉన్నట్లు తెలు స్తోంది. వాతావరణ పరిస్థితుల ప్రభావం కూడా దక్షిణాసియాపై ఎక్కువ ఉంది. 2024 మొదటి అర్ధభాగంలో ఈ పరిస్థితి కనిపించింది. బంగ్లాదేశ్, భారత్, పాకిస్థాన్, శ్రీలంక దేశాల్లో వేసవి వడగాడ్పులు, కరువు, అకాల వర్షాలు కొంతమేరపంట దిగుబడులను అక్కడక్కడా దెబ్బతీసాయి. దీనివల్ల ఆహార ఉత్పత్తుల ధరలు పెరిగాయి.



## ఇండియా కూటమి తాత్కాలికం కాదు..శాశ్వతం
### జమ్ముకాశ్మీర్ మాజీ సిఎం ఫరూక్ అబ్దుల్లా

**జమ్ము, జనవరి 10:** విపక్ష పార్టీల ఆధ్వర్యంలో సంఘటితంగా ఏర్పడిన ఇండియా కూటమి కేవలం ఎన్నికలకోసం ఏర్పాటయింది కాదని, విద్వేషానికి వ్యతిరేకంగాను, భారత్‌ను మరింత శక్తివంతంచేసేందుకు ఏర్పాటయిందని మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లా పేర్కొన్నారు. జమ్ముకాశ్మీర్‌లోని ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వం కేంద్రంతో ఘర్షణ వైఖరితో ఉండబోదని రాష్ట్రసమస్యలు పరిష్కరించుకునేందుకు కేంద్రంతో కలిసి పనిచేస్తుందని ఫరూక్ అన్నారు. కొట్లాటలకు మేం వెళ్లబోమని అది మా వైఖరికూడా కాదని ఎవరైతే కొట్లాటకు దిగాలనుకుంటున్నారో వారు చేసుకోవచ్చని మాజీ సీఎం అన్నారు. పార్టీ లోక్‌సబ ఎంపి ఆగారుల్లా ఒక టివి ఇంటర్వ్యూలో ఒమర్ అబ్దుల్లా జమ్ముకాశ్మీర్‌ప్రజల ఆకాంక్షలనుంచి దూరంగా ఉండకూడదని ఢిల్లీకి ప్రతినిధిగా ఎంతమాత్రం కొనసాగకూడదని చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. ఇండియాకూటమి శాశ్వత కూటమి అని ప్రతిరోజు, ప్రతి కదలికతోను ముడిపడి ఉంటుందని అన్నారు. ఇండియాబ్లాక్‌లో వస్తున్న అభిప్రాయ బేధాలపైనా స్పందించారు. ఆప్, కాంగ్రెస్ పార్టీలు వేరువేరుగా ఢిల్లీలో పోటీచేయడంపైనా మాట్లాడారు. జమ్ముకాశ్మీర్‌లో ద్వంద్వ పాలన వ్యవస్థ, మహాకుభ్, తిరుపతి తొక్కిసలాట వంటి అన్నింటిపైనా ఫరూర్ స్పందించారు. జమ్ముకాశ్మీర్‌లో నిరుద్యోగంపై ఆయన ఆందోళన వ్యక్తంచేసారు. ఈప్రాంతంలో ఇదే పెద్దసమస్య అని అన్నారు. నిరుద్యోగం తీవ్రస్థాయిలో ఉంటే ప్రజల సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయన్నారు. ఆసుపత్రులు, స్కూళ్లు అధ్వాన్నస్థితిలో ఉన్నాయని, మనకు ఉపాధ్యాయులు, వైద్యులు, పారామెడికల్ సిబ్బంది ఎంతోమంది అవసరమని వీటికి భిన్నంగా అనవసర యుద్ధాలకు దిగడం ఇపుడు శ్రేయస్కరం కాదన్నారు. తననేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ బిజెపితో కొట్లాటకు దిగే దోరణితో లేదని, అయితే కేంద్రం కూడా రాష్ట్రప్రభుత్వానికి మద్దతుగా నిలిచి రాష్ట్ర సమస్యలపై తోడ్పాటునివ్వాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా న్యూఢిల్లీ ప్రభావానికి లోనవుతున్నారన్న వ్యాఖ్యలను ఖండించారు. ప్రజలతో ఎన్నుకోబడిన వ్యక్తి ఒమర్ అబ్దుల్లా అని ఎవరి సూచనల మేరకు పనిచేయాల్సిన అవసరం లేదన్నారు. సీఎంగా తన సొంతబాణీతో వెళతారన్నారు. ఎవరికైనా సందేహాలుంటే అలాంటి అపోహలనుంచి బయటికి రావాలన్నారు. పండుగల సమయంలో తొక్కిసలాటలు లేకుండా చర్యలు తీసుకోవాల్సింది అధికార యంత్రాంగం ప్రభుత్వాలేనని ప్రజలకు మరింత భరోసా కల్పించాలని అన్నారు. ప్రార్ధనామందిరాలవద్ద ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. మహాకుంభ్‌లో కూడా ఎలాంటి అనుచిత సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇండియాకూటమి శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటయిందని, ఎవరికైనా అనుమానాలంటూ వాటిని వదిలేయాలన్నారు.

## ఎన్జీటీ రూ.760 కోట్ల జరిమానాను నిలిపివేసిన 'సుప్రీం'



**న్యూఢిల్లీ, జనవరి 10:** జాతీయ హరిత ట్రిబ్యునల్ రాజస్థాన్‌ప్రభుత్వంపై వేసిన 760 కోట్ల జరిమానాను సుప్రీంకోర్టు పక్కనపెట్టింది. పర్యావరణ పరిరక్షణలో రాజస్థాన్‌ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడంలో విఫలం అయిందని, శుద్ధిచేయని వృధా పదార్థాలను అలాగే వదిలివేసిందని ఎన్జీటీ ఈ భారీ జరిమానా వేసింది. ఈ ఉత్తర్వులపై సుప్రీంను ఆశ్రయించిన రాజస్థాన్‌కు ఊరటలభించింది. జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, కెవి విశ్వనాథన్‌లుఈ పిటిషన్‌ను విచారించారు. అదనపు అడ్వకేట్ జనరల్ శివ్ మంగల్‌శర్మ తన వాదనలు వినిపిస్తూ ఎన్జీటీ 113.10 కోట్ల జరిమానా వేయడంతోపాటు నెలరోజుల్లోపే చెల్లించాలని చెపుతూ షోకాజ్ నోటీసులు ఇచ్చిందని, ప్రధాన కార్యదర్శి, పట్టణాభివృద్ధి ప్రధాన కార్యదర్శిలను ప్రాసిక్యూషన్ చేస్తామని బెదిరిస్తోందని వాదించారు. ఈ భారీ జరిమానా ఏకపక్షంగా విధించిందని, రాష్ట్రప్రభుత్వం దాఖలుచేసిన పత్రాలు పరిగణనలోనికి తీసుకోలేదని వాదించింది. పర్యావరణ మార్గదర్శకాలను సవ్యదిశలోనే పాటిస్తున్నప్పటికీ ఎన్జీటీ భారీ జరిమానాలువేయడం సరికాదన్నారు. రాష్ట్రం ఇప్పటికే 4712.98 కోట్ల రూపాయలు మురుగునీటి వృధా శుద్ధికి వినియోగిస్తోందని, 2872.07కోట్లు ఘన వ్యర్థాల శుద్ధికి వినియోగిస్తున్నట్లు తెలిపారు. 2018 నుంచి కూడా రాష్ట్రం భారీ పెట్టుబడులు పెడుతున్నట్లు అడ్వకేట్‌జనరల్‌సుప్రీం బెంచ్ దృష్టికి తెచ్చారు. ఈ జరిమానా గత ఏడాది సెప్టెంబరు 17న విధించింది. సంస్థ రాష్ట్రప్రభుత్వం పర్యావరణ హిత చర్యలు తీసుకోవడంలో ఘోరంగా విఫలం అయిందన్నారు. దీనివల్లప్రజారోగ్యం, వాతావరణ సమతుల్యత దెబ్బతింటుందని వాదించింది. రాష్ట్రప్రభుత్వం సుమారు 6523 టన్నుల ఘనవ్యర్థాలు నిత్యం సేకరిస్తోందని, 63.19 శాతం మాత్రమే శుద్ధిచేస్తోందని ఎన్జీటీ గుర్తించింది. మున్సిపల్ సాలిడ్ వేస్ట్‌మేనేజ్‌మెంట్ నిబంధనల చట్టాన్ని అతిక్రమించినందున ఎన్జీటీ ఈ భారీ జరిమానా విధించింది.



## ప్రయాగరాజ్‌లో 'మాకి రసోయీ'ప్రారంభం!

**మహాకుంభ్‌నగర్, (యుపి), జనవరి 10:** మహాకుంభ్ మేళా ప్రారంభం అవుతున్న సందర్భంగా వచ్చే లక్షలాది యాత్రీకులకు ఎలాంటి ఇబ్బందులులేకుండా యుపిలోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగానే అందుభాటు ధరల్లో అత్యుత్తమ నాణ్యతకలిగిన ఆహార పదార్థాలను అందించాలని నిర్ణయించింది. సీఎం యోగి ఆదిత్యనాథ్ తన రెండోరోజు పర్యటనలో భాగంగా అలహాబాద్‌లోని ఎస్ఆర్ఎన్ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన 'మాకీ రసోయి' పేరిట భోజనశాలలను ప్రారంభించారు. కేవలం తొమ్మిది రూపాయలకే ఇక్కడ ఫుల్‌మీల్స్ లభిస్తుంది. నంది సేవాసంస్థాన్ ఆద్వర్యంలో స్వరూప్ రాణినెహ్రూ ఆసుపత్రివద్ద ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన ప్రజలకోసం ఈ సామూహిక కిచెన్‌ను ప్రారంభించినట్లు యుపి ప్రభుత్వం ప్రకటించింది. మహాకుంభ్ జరిగే ప్రయాగరాజ్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ ఆసుపత్రిని సందర్శించారు. అక్కడే ఉన్న మాకి రసోయిని ప్రారంభించి ఏర్పాట్లను తనిఖీచేసారు. అక్కడకు వచ్చినవారికి తనే స్వయంగా అందరికీ వడ్డించారు. ఆర్థికంగా వెనుకబడినతరగతులవారికోసం నందిసేవా సంస్థాన్ ఈ పథకం ప్రారంభించింది. ఈ కిచెన్‌లలో తొమ్మిదిరూపాయలకే ఫుల్‌మీల్స్ ఇస్తోంది.

పప్పు, నాలుగు రొట్టెలు, కూరలు, అన్నం, సలాడ్, పెరుగు వంటివికూడా ఇస్తోంది. పారిశ్రామిక అభివృద్ధి మంత్రి నందగోపాల్ గుప్తా, సామూహిక కిచెన్ వివరాలను అందించారు. ఎస్ఆర్ఎన్ ఆసుపత్రికి చికిత్సకోసం వచ్చేవారికి ఈమాకీ రసోయి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని చెపుతున్నారు. మాకి రసోయి పూర్తిగా ఎసీ హంగులతో ఉంది. అత్యాధునిక రెస్టారెంట్‌గా ఏర్పాటయింది. నందిసేవా సంస్థన్ ఈ కిచెన్‌ను రెండువేల చదరపు అడుగుల స్థలంలో ఎస్ఆర్ఎన్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసింది. ఒకేసారి 150 మందివరకూ అక్కడ కూర్చుని భోజనాలు చేసే వీలుంటుంది.

## ఆర్జేడీ మాజీ మంత్రి ఇల్లు, కార్యాలయాల్లో ఇడి సోదాలు

### ఏకకాలంలో 19 చోట్ల ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు



**పాట్నా, జనవరి 10:** సహకారబ్యాంకులో రుణాల పంపిణీలో నెలకొన్న అవకతవకలకు సంబందించి నమోదయిన కేసులో ఈడీ అధికారులు బీహార్‌మాజీ మంత్రి ఆర్జేడి సీనియర్ నాయకుడు అలోక్‌కుమార్‌మెహతాకు సంబంధించి ఇళ్లు కార్యాలయాల్లో సోదాలు నిర్వహించారు. ఉజియార్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గంనుంచి ఆర్జేడి ఎమ్మెల్యేగా గెలిచిన మెహతా ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్‌కు అత్యంత సన్నిహితంగా మెలుగుతూ వచ్చారు. ఒకదశలో ఆయన పేరు రాష్ట్ర యూనిట్‌చీఫ్‌గా కూడా పరిశీలనకు వచ్చింది. ఈనెల 18వ తేదీ ప్రస్తుత అద్యక్షుడు జగదానంద్‌సింగ్ పదవీకాలం పూర్తికావడంతో ఆయన దిగిపోఉన్నారు. 18వ తేదీ జరిగే ఎగ్జిక్యూటివ్‌కమిటీ సమావేశంలో మెహతాపేరు ప్రకటిస్తారన్న తరుణంలో ఈడీ దాడులు ఆర్జేడీలో కలవరం పుట్టిస్తున్నాయి. పాట్నా, హాజీపూర్‌లలో ఏకకాలంలో తొమ్మిదిచోట్ల దాడులు జరిగాయి ఢిల్లీలో ఒకచోట, కోల్‌కత్తాలో ఐదుచోట్ల ఉత్తరప్రదేశ్‌లో నాలుగుచోట్ల ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. పాట్నాలో ఎమ్మెల్యే నివాసాన్ని ఈడీ అదికారులు చుట్టు ముట్టారు. దాడుల సమయంలో మెహతా ఇంట్లోనే ఉన్నారు. కోర్టు ఉత్తర్వులతో ఈడీ అధికారులు మెహతా ఇంట్లో( పవే శించారని సమాచారం.వైశాలి అర్బన్ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ బ్యాంక్‌లో రూ.60 కోట్లమేర జరిగిన రుణాలపంపిణీకి సంబంధం చిన వ్యవహారంలో ఈ సోదాలు చేసారని అం చనా. మెమతా గతంలో ఈబ్యాంకు ఛైర్మన్‌కమ్‌ప్రమోటర్‌గా పనిచేసారు. 2012 వరకూ బ్యాంకు ఛైర్మన్‌గా కొనసాగిన ఆయన హయాంలో అనేక అవకతవకలు జరిగాయన్న ఫిర్యాదులపై ఈడీ అధికారులు సోదాలు ప్రారంభించారు. మహువా, మిరాజ్‌నగర్‌లలో ఉన్న కోల్డ్‌స్టోరేజి యూనిట్లలోకూడా ఈడీ అధికారులు దాడులు చేసారు. ఫోర్జరీపత్రాల సాయంతో ఈ రుణాలు పొందార్న ఆరోపణలు న్నాయి. బ్యాంకు ఛైర్మన్, సిఇఒ ప్రమోటర్‌గా మెహతా పాత్ర ఎంతో కీలకమని ఈడీ భావి స్తోంది. ప్రస్తుతం వీరితోపాటు బ్యాంకు ఎండి పాత్రపైనా విచారణ జరుగుతోంది. మాజీ మంత్రి మేనల్లుడు సంజీవ్ మమహెతా ప్రస్తుతం వైశాలి అర్బన్ డెవలప్‌మెంట్ బ్యాంకు ఛైర్మన్‌గా ఉన్నారు. దశాబ్దకాలంగా ఈ కేసు పెండింగ్‌లో ఉంది. వైశాలి జిల్లాలోనే మూడు వేరువేరు ఎఫ్ఐఆర్‌లు దాఖలయ్యాయి. రుణపంపిణీలో నిబంధనలు ఉల్లంఘించారని రిజర్వుబ్యాంకు హెచ్చరించింది. ఆర్జేడీ 2015లో అధికారంలోకి వచ్చినతర్వాత ఈ కేసు పక్కకుపోయిందని ఈడీ వాదన. అలోక్‌మెహతా తండ్రి ఆధ్వర్యంలో వైశాలి అర్బన్ డెవలప్‌మెంట్ బ్యాంకును స్థా పించారు. మెహతా తండ్రి తులసీదాస్‌మెహతా వెనుకబడిన తరగతులనుంచి అత్యంత శక్తివంతమైన నాయకునిగా ఉన్నారు. హాజీపూర్, వైశాలిజిల్లాలో గడచిన 35 ఏళ్లుగా ఆయనకు ఎంతోపేరుంది. ఆర్‌బిఐ 1996లో ఈ బ్యాంకుకు లైసెన్స్ మంజూరు చేసింది. అలోక్ మెహతా తండ్రి స్థానాన్ని 1995లో ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. 2012వరకూ కొనసాగారు. ఆ తర్వాత తన తండ్రికి బాధ్యతలు అప్పగించి తను దూరంగా ఉంటూ వచ్చారు. 2015లో ఆర్‌బిఐ రుణాలపంపిణీలో బ్యాంకు కార్యకలాపాల పరంగా ఆర్‌బిఐ కొన్ని లోపాలను పసిగట్టింది. ఆనాడు తులసీదాస్ మెహతాపైనా ఆర్‌బిఐ జరిమానా విధించిందని తెలిసింది.

## అక్రమాస్తుల గుట్టు విప్పేందుకు సిల్వర్ నోటీసులు జారీ చేసిన ఇంటర్‌పోల్!

**న్యూఢిల్లీ, జనవరి 10:** నేర సంబంధిత అంశాల్లో ప్రపంచ దేశాలకు వారధిగా ఉన్న అంతర్జాతీయ పోలీస్ సహకార సంస్థ మరో ముందడుగు వేసింది. మొదటిసారిగా సిల్వర్ నోటీసులు జారీ చేసింది. విదేశాల్లో అక్రమంగా కూడబెట్టిన ఆస్తుల వివరాల గుట్టువిప్పేందుకు వీలుగా ఇంటర్‌పోల్ దీనిని తీసుకువచ్చింది. ఈ క్రమంలో ఓ మాఫియా సభ్యుడి ఆస్తులకు సంబంధించి ఇటలీ నుంచి అభ్యర్థన మేరకు తొలిసారిగా వీటిని జారీ చేసినట్లు ఇంటర్‌పోల్ వెల్లడించింది. ఫ్రాన్స్‌లోని లియోన్ కేంద్రంగా పనిచేస్తున్న ఇంటర్‌పోల్‌లో ప్రస్తుతం 196 సభనయసభ్య దేశాలున్నాయి. విదేశాలకు పారిపోయిన నేరస్తులు, ఆర్థిక నేరగాళ్లకు సంబంధించి కీలక సమాచారం కోసం ఆయా దేశాల నుంచి వచ్చే విజ్ఞప్తుల మేరకు కొన్ని నోటీసులను జారీ చేస్తుంది. ఇందుకోసం పలు కలర్ కోడ్‌లను వాడుతోన్న ఇంటర్‌పోల్ తాజాగా సిల్వర్‌ను జోడించింది. విదేశాలకు పారిపోయిన వారిని నిర్బంధించాలని కోరేందుకు రెడ్ నోటీసులు ఉపయోగించడం మనకు తెలిసిందే. ఇంటర్‌పోల్‌లో భారత్ కూడా సభ్యదేశమే. దాదాపు 10 మంది ఆర్థిక నేరగాళ్లు మనదేశం నుంచి పారిపోయిన వారి జాబితాలో ఉన్నారు. అయితే విదేశాలకు తరలించిన మొత్తం నల్లధనం ఎంతనే విషయం ఖచ్చితమైన అంచనాలు లేవు. ఈ క్రమంలో నేరస్తులు ఇలా అక్రమంగా సరిహద్దులు దాటించిన సంపదను గుర్తించేందుకు ఈ సిల్వర్ నోటీసులు భారత్‌కు ఎంతగానో ఉపయోగపడతాయని ఈ వ్యవహారంపై అవగాహన ఉన్న ఓ ఉన్నతాధికారి వెల్లడించారు. నేరస్తుల అక్రమ ఆస్తుల వివరాలకు సంబంధించి సిల్వర్ నోటీసు కోడ్‌తో ఇంటర్‌పోల్ ఇటీవల పైలట్ ప్రాజెక్టు చేపట్టింది.

## కెవెంటర్స్‌లో రాహుల్ గాంధీ కోల్డ్‌కాఫీ తయారీ




**న్యూఢిల్లీ, జనవరి 10:** ఎఐసిసి నాయకుడు, లోక్‌సభలో ఇండియా కూటమి నేత అయిన రాహుల్‌గాంధీ ఢిల్లీలోనిఒక ప్రముఖ కాఫీషాప్ కెవెంటర్స్‌లో కోల్డ్‌కాఫీ తయారుచేసి మీడియాలో వైరల్ అయ్యారు. సంస్థ వ్యవస్థాపకులు, సిబ్బందితో సంభాషించి కొత్త తరం, కొత్త మార్కెట కోసం మీ లెగసీ బ్రాండ్ ఎలాంటటి మార్పులు తెస్తారని అడిగితే కెవెంటర్స్ యువ వ్యవస్థాపకులు కొన్ని విలువైన అంశాలు పంచుకున్నారు. అక్కడున్న అభిమానులతో సెల్ఫీలకు ఫోజులిచ్చిన రాహుల్ తానే స్వయంగా కాఫీ తయారుచేస్తానని కోల్డ్‌కాఫీ తయారు చేసారు. స్టోర్ సిబ్బంది సూచనలతో దాన్ని తయారుచేసి కస్టమర్‌కు అందిస్తున్న విడియో ఒకటి వైరల్ అయింది. కెవెంటర్స్ నిజాయితీగా వ్యాపారం చేస్తున్నారని కితాబునిచ్చారు. తరతరాలుగా మన ఆర్థికవ ృద్ధికి ఊతం ఇస్తున్న ఇలాంటి వారికి మద్దతివ్వాలని రాహుల్ పేర్కొన్నారు. కెవెంటర్స్ సహ వ్యవస్థాపకుడు అమన్ అరోరా, అగస్త్యా దాల్మియాతో వారి వ్యాపారం విస్తరణ ప్రణాళికలపైనా అడిగి తెలుసుకున్నారు. ఇపుడు మేం రెండు,మూడు, నాలుగో శ్రేణి నగరాలపైనా దృష్టిపెట్టామని, విస్తరణ ప్రణాళిక యోచనలో ఉందని రాహుల్‌కు వారు తెలిపారు.

## తుర్కియే నుంచి ట్యాంకుల కొనుగోలుకు బంగ్లా సిద్ధం!



**ఢాకా, జనవరి 10:** తుర్కియే నుంచి ఆయుధాల కొనుగోలుకు బంగ్లాదేశ్ తహతహ లాడుతోంది. ఇప్పటికే నిఘా, దాడికి వినియోగించే బేరక్తర్ డ్రోన్లను కొనుగోలు చేసిన ఆ దేశం తాజాగా తుల్పార్ లైట్ ట్యాంక్‌ను తీసుకోవాలని భావిస్తోంది. మొత్తం 26 ట్యాంకుల కొనుగోలుకు రంగం సిద్ధంచేసింది. దీంతో ఢాకా రక్షణ వ్యూహంలో చెప్పుకోదగ్గ మార్పులు చోటుచేసుకొంటున్నాయి. తుర్కియే, ఇటలీకి చెందిన సంస్థలు తుల్పార్ లైట్ ట్యాంక్‌లను అభివృద్ధి చేశాయి. ముఖ్యంగా సవాళ్లతో కూడిన భూములపై వినియో గించేలా దీనిని తయారుచేశారు. బంగ్లాదేశ్‌లోని బురద, వరద ప్రభావిత, పర్వత ప్రాం తాల్లో ఇవి బాగా పనిచేస్తాయి. అత్యాధునిక రక్షణ కవచాలు, వేగంగా ప్రయాణించే లక్షణాలు దీనికున్నాయి. సరిహద్దుల్లో బంగ్లాకు ఇది కొంతమేర ఆధిక్యాన్ని అందిస్తాం. ఇక ట్యాంకుల బరువు రకాన్ని బట్టి 25-45 టన్నుల మధ్యలో ఉంటాయి. నాటో ప్రమాణాలతో నిర్మించిన ఈ ట్యాంక్ మైన్స్, ఐఇడిలను కూడా తట్టుకోగలదు. ముఖ్యంగా సైనికపరమైన మార్పుల కంటే.. ఢాకా వ్యూహాత్మక మార్పులను ఈ నిర్ణయం ప్రతిబింబిస్తోంది. ప్రాంతీయ సవాళ్లను ఎదుర్కొనేలా బంగ్లాదేశ్ సిద్ధమవుతోంది.

# అంతరిక్షంలో చైనా 'త్రీ గోర్జెస్ డ్యామ్'!

### ఆకాశానికి నిచ్చెన వేస్తోన్న డ్రాగన్ దేశం



**బీజింగ్, జనవరి 10:** ప్రపంచంలోనే మరో అతి పెద్ద డ్యామ్‌ను నిర్మించడానికి సిద్ధం అవు తోన్న చైనా ఆ దిశగా అడుగులు వేస్తోంది. సౌరశక్తిని సమర్థవంతంగా వినియోగించుకొనేందుకు ప్రయత్నాలు చేస్తోంది. శాస్త్రవేత్తలు దీనిని 'త్రీ గోర్జెస్ డ్యామ్ ఆఫ్ స్పేస్'గా అభివర్ణిస్తున్నారు. త్రీగోర్జెస్ డ్యామ్ చైనాకు కలికితురాయి. మానవులు సృష్టించిన అతిపెద్ద నీటి నిల్వ చేసే కేంద్రం. ఇప్పుడు అదే రకంగా సౌరశక్తిని ఒడిసి పట్టేలా బీజింగ్ ప్లాన్ చేస్తోంది. ఆ దేశానికి చెందిన ప్రముఖ రాకెట్ సైంటిస్ట్ లాంగ్‌లె హావోను ఉటంకిస్తూ సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ దీనిపై ఓ కథనాన్ని రాసుకొచ్చింది. ఈ సరికొత్త సోలార్ ప్రాజెక్టులో భాగంగా భూమికి 32వేల కిలోమీటర్ల ఎత్తులో భూస్థిర కక్ష్యలో కిలోమీటర్ వెడల్పుతో భారీ సౌరశ్రేణిని ఏర్పాటు చేయనున్నారు. దాంతో భూవాతావరణంలో వచ్చే మార్పులు, రాత్రి పగలుతో సంబంధం లేకుండా నిరంతరం సౌరశక్తిని సేకరించడానికి వీలు కలుగుతుంది. 'ప్రస్తుతం మేం ఈ ప్రాజెక్టుపై పని చేస్తున్నాం. దీనిని భూస్థిర కక్ష్యలోకి తరలించడం అత్యంత కీలకం. ఇదొక అద్భుతమైన ప్రాజెక్టు. ఈ పద్ధతిలో ఒక యేడాదిలో ఉత్ప త్తయ్యే శక్తి భూమి లోపలి నుంచి తవ్వితీసే మొత్తం చమురు నిల్వల నుంచి ఉత్పత్తయ్యే శక్తితో సమానం' అని పేర్కొన్నారు. లాంగ్‌లెహావో ఈ భారీ ప్రాజెక్టును త్రీగోర్జెస్ డ్యామ్‌తో పోల్చారు.

చైనాలోని యాంగ్జే నదిపై ఉన్న త్రోగోర్జెస్ డ్యామ్ ప్రపంచంలోనే అతిపెద్ద జల విద్యుత్‌కేంద్రం. అంతరిక్షం నుంచి సాధారణ కంటికి కనిపించే అతితక్కువ కట్టడాల్లో ఇది కూడా ఒకటి. ఈ డ్యామ్‌లో ఉత్పత్తి అయ్యే జలవిద్యుత్ 22,500 మెగావాట్లు.. అంటే ప్రపంచంలోనే అతిపెద్దవైన మూడు అణువిద్యుత్ కేంద్రాల ఉత్పత్తికి దాదాపు సమానం. ఇందులో నీటినిల్వ బరువుకు భూపరిభ్రమణ వేగం 0.06 మైక్రో సెకెన్లు తగ్గిందని గతంలో నాసా వెల్లడించింది.

టిబెట్‌లో భార సరిహద్దుకు సమీపంలో యార్లంగ్ జంగ్బోగా ప్రసిద్ధమైన బ్రహ్మపుత్ర నదిపై ప్రపంచంలోనే అతి పెద్ద డ్యామ్ నిర్మాణానికి చైనా ఇటీవల ఆమోద ముద్ర వేసిన సంగతి తెలిసిందే. బ్రహ్మపుత్ర నది భారత్‌లోని అరుణాచల్‌ప్రదేశ్‌లోకి ప్రవేశించేందుకు మలుపు తిరిగే ప్రదేశంలో ఈ ప్రాజెక్టు నిర్మించాలని తలపెట్టారు. 137 బిలియన్ డాలర్ల ఈ భారీ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం ముందు చైనా అతిభారీ ప్రాజెక్టుగా పేర్కొనే త్రీగోర్జెస్ ప్రాజెక్టు కూడా వెలవెలబోనుంది. ఈ ప్రాజెక్టు సాయంతో చైనా బ్రహ్మపుత్ర నదిలో జల ప్రవాహాన్ని నియంత్రించగలుగుతుంది. అంతేకాక భారీ మోతాదులో వరద నీటిని భారత భూభాగంపైకి వదిలి విధ్వంసం సృష్టించగలుగుతుందనే ఆందోళన వ్యక్తం అవుతోంది.

## మహారాష్ట్రలో బిజెపి విజయానికి ఆర్ఎస్ఎస్ ప్రధాన కారణం
### ఎన్‌సిపి (ఎస్పీ) అధినేత శరద్ పవార్ ప్రశంస



**ముంబై, జనవరి 10:** ఎన్‌సిపి (ఎస్పీ) అధినేత శరద్‌పవార్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)ను ఆయన ప్రశంసించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అనూహ్య విజయానికి ఆ సంస్థ ప్రధాన కారణమని అన్నారు. ముంబైలో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి శరద్‌పవార్ మాట్లాడారు. గత యేడాది నవంబరులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించడానికి ఆర్ఎస్ఎస్ పని విధానం, దాని దూకుడు, హిందూత్వ ప్రచారం వంటివి కీలక స్తంభాలని తెలిపారు. అందుకే 149 స్థానాల్లో పోటీ చేసిన బిజెపి 132 సీట్లు గెలుచుకున్నదని అన్నారు. కాగా , అంకిత భావంతో పనిచేసే ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు బిజెపి విజయానికి ఒక ఉదాహరణ అని శరద్ పవార్ తెలిపారు. అట్టడుగుస్థాయి వరకు ఆ సంస్థ కీలకంగా పని చేసిందని ఆయన కొనియాడారు. 17కోట్ల కార్పొరేషన్ల ఏర్పాట్లు, ఇతర వెనుకబడిన తరగతుల (ఒబిసి) ఓటు బ్యాంకు విశ్వాసాన్ని బిజెపి తిరిగి పొందడం కూడా ఎన్డీయే విజయానికి కారణాలని అన్నారు.

# సంక్రాంతి కానుకగా భూభారతి అమలు చేయండి

### విఆర్ఎ, విఆర్ఓ వ్యవస్థ రద్దుతో గ్రామాల్లో కనుమరుగైన సర్కారు : ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** రైతుల పండగ సంక్రాంతి కానుకగా భూ భారతి అమలులోకి తేవాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. సీఎల్పీ మీడియాహాలులో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి హోదాని ఏవిధంగా గౌరవించాలో కెటిఆర్ నేర్చుకోవాలని హితవు చెప్పారు. బండి సంజయ్ కేంద్ర హోం సహాయమంత్రి హోదాలో ఉండి ఇన్వెస్టిగేట్ ఏజెన్సీని అవమానిస్తున్నారని, అదేవిధంగా సిఎం రేవంత్‌రెడ్డిని అవమానించడం కరెక్ట్ కాదని అన్నారు. గత ప్రభుత్వం రూపొందించిన ధరణిలోని సమస్యలకు పరిష్కారం కల్పించేందుకు ప్రభుత్వం భూభారతిని తీసుకొచ్చారని తెలిపారు. భూభారతి చట్టాన్ని ఆమోదించినందుకు గవర్నర్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వంలో విఆర్ఎ, విఆర్ఓ వ్యవస్థ లేకుండా పోయిందని ఆవేదన చెందారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మళ్లీ విఆర్ఎ విఆర్ఓ వ్యవస్థ వస్తుందన్నారు. బీఆర్ఎస్ హయాంలో గ్రామాల్లో ప్రభుత్వం లేకుండా పోయింది. భూభారతి చట్టం తీసుకురావడంపై హర్షం వ్యక్తం చేస్తున్నామని. గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థ పునరుద్ధరణ చేయాలి ఆయన అన్నారు. కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేయాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు.

# అధికార రాజసం లేదని కెటిఆర్‌లో నైరాశ్యం

### విచక్షణ కోల్పోయిన బండి సంజయ్‌కుమార్

### ఎఐసిసి సెక్రటరీ సంపత్‌కుమార్

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** అధికార రాజసం లేదని.. అవినీతి సంపాదన దూరం అయ్యిందని నైరాశ్యంతో కేటీఆర్ మాట్లాడు తున్నారని ఎఐసిసి సెక్రటరీ సంపత్ కుమార్ ఎద్దేవా చేశారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడి యాతో మాట్లాడుతూ కేటీఆర్ మాటలు రాజకీయాలకే తలవంపుగా ఉందని అన్నారు. తెలంగాణ రాజకీయాలు ఇంత నీచంగా ఉంటాయా అని దేశం మాట్లాడు కుంటున్నదని ఆయన ఆవేదన చెందారు. ఎవరు లుచ్ఛగాళ్లలో బేరీజు వేసుకోవాలని ఆయన సూచించారు. ఫార్ములా ఈ రేస్, డ్రగ్ కేసు, జన్వాడ ఫాం హౌస్, ఫోన్ ట్యాపింగ్, ధరణి, ఔటర్ రింగ్ రోడ్ అమ్ముకోవడం లుచ్ఛా పనా..? మెస్ చార్జీలు పెంచడం, రైతు రుణమాఫీ చేయడం ఏది లుచ్ఛా పనో చెప్పాలని కెటిఆర్‌ను ఆయన నిలదీశారు. ఇష్ట వచ్చినట్లు మాట్లాడితే తాట తీస్తా అని హెచ్చరిం చారు. అరెస్టు కాకుండా వచ్చాడు అని మంగళ హారతులు ఇస్తున్నారు అని అన్నారు. దేశ సేవ చేశావా దేవుని సేవ చేశావా అని అన్నారు. అలా ఐతే నన్నుపదేళ్లలో 12 కేసులలో ఇరికించారని 52 సార్లు హౌస్ అరెస్టులు చేశారని గుర్తుచేసుకున్నారు. సీఎం ఒక్క సైగ చేస్తే కాంగ్రెస్ కార్యకర్తల ఆగ్రహానికి మాసిపోతావ్ అని హెచ్చరించారు. కార్యకర్తల ఆగ్రహం కట్టలు తెంచుకొనివ్వకు జాగ్రత్త అని హితవుచెప్పారు. ఆ పరిస్తితి వస్తే ఇంట్లో నుంచి బయటకు వెళ్ళలేవు అని జోస్యంచెప్పారు. కేటీఆర్‌కు ఇదే చివరి హెచ్చరిక అని అన్నారు. బండి సంజయ్ మెంటల్ కృష్ణ అని విమర్శించారు. బిజెపి మాదిరి కక్ష సాధింపు రాజకీయం కాంగ్రెస్ చేయదని అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారని చెప్పారు. కేటీఆర్‌ను ఎప్పుడు లోపల వేస్తారని హరీశ్‌రావు ఎదురుచూస్తున్నాడని ఆయన వివరించారు.



శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న ఎఐసిసి సెక్రటరీ సంపత్ కుమార్

# విధినిర్వహణలో అలసత్వం కూడదు

### క్రమశిక్షణ, పారదర్శకతకు ప్రాధాన్యతనివ్వండి

### ఇంజినీర్లకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హితవు

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** నీటిపారుదల శాఖలో పనిచేసే ఇంజినీర్లు విధి నిర్వహణలో అలసత్వం చూపరాదని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హితవు పలికారు. హైదరాబాద్ ఇంజినీర్స్ అసోసియేషన్‌కు ఘనమైన చరిత్ర ఉందని ఆ వారసత్వాన్ని నేటి తరం కొం సాగించాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం హైదరాబాద్ ఇంజినీర్స్ అసోసియేషన్ రూపొందించిన 2025 డైరీని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇఎన్‌సిలు అనిల్‌కుమార్, విజయ భాస్కర్ రెడ్డి అసోసియేషన్ ప్రెసిడెంట్ రాపోలు రవిందర్, ప్రధాన కార్యదర్శి చక్రధర్, గౌరవ అధ్యక్షుడు ధర్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


నెక్‌నాంపూర్ పెద్దచెరువు ఎఫ్‌టిఎల్‌లో వెలిసిన విల్లాలను కూల్చివేస్తున్న హైడ్రా, మణికొండ టౌన్‌ప్లానింగ్ అధికారుల దృశ్యం

# ఆరోగ్యశ్రీలో అత్యవసర సేవలనే కొనసాగిస్తున్నాం

### మిగిలిన అన్నింటినీ నిలిపివేశాం

### ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్ని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రుల్లోనూ ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేసినట్లు తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్(టీఏఎన్‌హెచ్ఏ) ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా కేవలం అత్యవసర సేవలను మాత్రమే కొనసాగిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ వద్దిరాజు రాకేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోగ్యశ్రీ సీఈవోతో గురువారం చర్చలు జరిపినప్పటికీ తమ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకోవల్సి వచ్చిందని తెలిపారు. తాము ఆరోగ్యశ్రీ సేవలు బంద్ చేస్తామని ప్రకటించినప్పుడు మాత్రమే చర్చలకు పిలిచి తూతూ మంత్రంగా కొంత పెండింగ్ బకాయిలను విడుదల చేస్తున్నారని.. ఆదేవిధంగా గురువారం కూడా రూ. 100 కోట్ల టోకెన్ నిధులను విడుదల చేస్తామని చెప్పారని తెలిపారు.

అలా కాకుండా తాము ప్రభుత్వానికి సమర్పించిన సమస్యలపై స్పష్టమైన హామీ ఇస్తేనే తాము తిరిగి ఆరోగ్యశ్రీ సేవలను కొనసాగిస్తామని డాక్టర్ రాకేష్ స్పష్టం చేశారు. ఇటీవల మా సేవలను నిలిపివేస్తున్నట్లు మేము నోటీసు ఇచ్చిన నేపథ్యంలో చర్చలకు మమ్మల్ని ఆహ్వానించినందుకు ఆరోగ్యశ్రీ సీఈవోకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. అగామాన ఒప్పందాన్ని తిరిగి రూపొందించాలని, శాస్త్రీయ విధానం ప్రకారం ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్, జెహెచ్ఎస్ ప్యాకేజీని సవరించాలన్నారు. రెగ్యులర్‌గా చెల్లింపులను చేపట్టాలన్నారు. బకాయి ఉన్న రూ. 1200 కోట్లను వెంటనే చెల్లించాలి. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. తమ సమస్యలను పరిష్కరించే వరకు ఆరోగ్యశ్రీతోపాటు ఈహెచ్ఎస్, జెహెచ్ఎస్ లబ్ధిదారులకు సేవలను నిలిపివేయవలసి వస్తుందని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాకేష్ స్పష్టం చేశారు.

# మహిళా పోరాటాలతోనే బిజెపి మతతత్వ ధోరణికి కట్టడి

### మోడీ, అమిత్‌షా పాలనలో పెరుగుతున్న అసమానతలు

### పిసిసి మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు

**హైదరబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** మహిళా పోరాటలతోనే బిజెపి మతతత్వధోరణిని కట్టడి చేయగలమని ప్రజల్లో లౌకికల విలువలు పెంచి ద్వేషం తగ్గించేందుకు కృషిచేయాల్సిన అవసరం ఉందని టిపిసిఇ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతరావు పిలుపునిచ్చారు. ఇందిరా భవన్ లో శుక్రవారం మహిళ కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గాన్ని ప్రకటించారు. టిపిసిసి మహిళ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శుల నియామక పత్రాలన అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కలంబా ఆదేశాల మేరకు ఏఐసీసీ పిలుపు ఇచ్చిన అన్ని కార్యక్రమాలను విజయవంతం చేయాలని సునీత రావ్ సూచించారు. మూడేళ్ల నుంచి టీపీసీసీ మహిళ కాంగ్రెస్ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పై పోరాటం చేసి కాంగ్రెస్ విజయానికి కృషి చేసిందని అన్నారు. దేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ, అమిత్‌షా పాలన విధానలతో అసమానతలు పెరుగుతున్నాయని ఆవేదన చెందారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోతుందని కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంవత్సరంలోనే ప్రభుత్వశాఖలలో 63వేల ఉద్యోగాలు యువతకు ఇచ్చారని ఆమెతెలిపారు. 500 సభ్యత్వాలు చేసిన వారికి జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమించామని అందులో 17 జిల్లాలకు ఈరోజు లేఖలు ఇచ్చామని అన్నారు. అలాగే రాష్ట్ర ఉపాధ్యక్షులుగా 11 మంది, ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి, 18 మందికి కార్యదర్శులుగా లేఖలు ఇచ్చామన్నారు. ఈ సందర్భంగా నారీ న్యాయ్ సమ్మేళనం కిట్స్ పంపిణీ చేశారు.

# నెక్‌నాంపూర్ పెద్దచెరువు ఎఫ్‌టిఎల్‌లోని భారీ నిర్మాణాలు నేలమట్టం

### యేడాదిలో రెండుమార్లు కూల్చిన అధికారులు

**హైదరాబాద్ (నార్సింగి), జనవరి 10, ప్రభాతవార్త :** మణికొండ మున్సిపల్ పరిధిలోని నెక్‌నాంపూర్ పెద్ద చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలో వెలిసిన నాలుగు భారీ నిర్మాణాలను శుక్రవారం ఉదయం హైడ్రా, మణికొండ టౌన్‌ప్లానింగ్ అధికారులు జేసీబీల సహాయాంతో నేలమట్టం చేశారు. ఇదే ప్రాంతంలో ఇప్పటి వరకు మూడు మార్లు కూల్చివేతలు చేపట్టారు. ఏడాది కాలంలోనే ఇక్కడ కూల్చివేతలు చేయడం రెండోమారు. అధికారులు అక్రమ నిర్మాణలంటూ కూల్చివేసి వెళ్లిన రెండు, మూడు నెలల తరువాత మళ్లీ సదరు వ్యక్తులు కోట్ల రూపాయలు పెట్టి భారీ నిర్మాణాలు చేపడుతారు. స్థానికులు ఫిర్యాదు చేయడంతో అధికారులు మళ్లీ ఇవి అక్రమ నిర్మాణాలంటూ కూల్చివేయడం ఇక్కడ పరిపాటిగా మారింది. ఎఫ్‌టిఎల్ పరిధి అని కచ్చితంగా గుర్తించి, కూల్చి వేతలు చేపట్టిన అధికారులు ఎందుకు అక్కడ ఫెన్సింగ్ వేయడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అధికారులకు చెరువు ఎఫ్‌టిఎల్‌ను కాపాడలన్న చిత్తశుద్ధి ఉంటే పునాది వద్దనే నిర్మాణాలను ఎందుకు అడ్డుకోవడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు.

**అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపుతాం : టిపిఒ**

మణికొండ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మొపుతు న్నామని టిపిఒ సంతోష్‌సింగ్ పేర్కొన్నారు. పట్టణ టౌన్‌ప్లానింగ్ నిబంధనలకు విరుద్ధంగా ఏ భవనం నిర్మించినా వెంటనే కూల్చివేతలు చేపడు తున్నామన్నారు. జి+4 అనుమతితో జి+5,6 వేసిన అనేక నిర్మాణాల శ్లాబులు పూర్తిగా తొలగించామని, డొమస్టిక్ అనుమతి పొంది కమర్షియల్‌గా షెటర్లు వేసినా కూల్చివేతలు చేపడుతున్నామని వివరించారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎల్ఆర్ఎస్ పథకం కింద ప్రజలు చేసుకున్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. తమ ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం మధ్యతరగతి పేద ప్రజలు లక్షల సంఖ్యలో ఎల్ఆర్ఎస్ కింద దరఖాస్తు చేసుకున్నారని, ఏళ్ల తరబడి అవి పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. ఆ దరఖాస్తులను పరిష్కరిస్తే ప్రజలకు ఊరట కలగడమే కాకుండా .. రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం కూడా సమకూరుతుందన్నారు.

ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించుకున్న వాటిని కాకుండా.. న్యాయబద్ధంగా ఉన్న ఇంటి స్థలాలను క్రమబద్ధీకరించాలని, అలాగే వ్యవసాయ భూములను రైతులు విక్రయించగా వాటిని ప్లాట్లుగా చేసిన స్థలాలను కూడా క్రమబద్ధీకరించాలని కూనంనేని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఎల్ఆర్ఎస్ కింద దరఖాస్తులు చేసుకొని ఐదారు సంవత్సరాలు దాటిందని ఏమాత్రం ఆలస్యం చేయకుండా త్వరితగతిన స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, అవినీతికి అవకాశం లేకుండా వాటిని పరిష్కరించాలని కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. లక్షల సంఖ్యలో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు.

# రిసార్ట్‌లో ప్రేమ జంట ఆత్మహత్య

**మునిపల్లి, జనవరి 10, ప్రభాతవార్త:** బూసారెడ్డిపల్లి శివారులోని హరిత రిసార్ట్‌లో ప్రేమ జంట ఆత్మహత్య చేసుకుంది. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజక వర్గంలోని నిజాంపేటకు చెందిన ఉదయ్ (21), మంగలి రోహిత (20) కొన్ని సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు. వివాహానికి కుటుంబసభ్యులు కాదన డంతో మనస్తాపానికి గురైన ప్రేమ జంట గురువారం హరిత రెసార్ట్‌లో గదిని అద్దెకు తీసుకున్నారు. శుక్రవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో హౌస్ కీపింగ్ వర్కర్ నాగనోళ్ల వీరేశం గదిని తలుపులు తట్టినా గదిలోని వారు తలుపులు తీయకపోవడంతో అనుమానంవచ్చి కిటికీ తెరిచి చూడగా ఉదయ్, రోహిత నూల్ దారంతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు గమనించి కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. రిసార్ట్ గదిలోనే పుసుపు, కుంకుమ, దారంతో పెళ్లి చేసుకుని గదిలోని ఫ్యాన్‌కు ఇరువురు ఉరిపెట్టుకుని మృతి చెందారన్నారు. రిసార్ట్ మేనేజర్ వేసంగి సాంబశివరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ, ఎస్ఐలు పేర్కొన్నారు.

# నాలుగు నెలల్లో 'ఎఫ్‌టిఎల్' వివాదానికి తెర

### దుర్గంచెరువు పరిసరవాసులతో హైడ్రా కమిషనర్ సమావేశం

### అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుంటామని హామీ

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** దుర్గంచెరువు ఎఫ్‌టిఎల్ విషయంలో వివా దాలకు ఆస్కారం లేకుండా 4 నెలల్లో శాశ్వత పరిష్కారం చూపుతామని లేక్ ప్రొటెక్షన్ కమిటీ ఛైర్మెన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెప్పారు. ఎఫ్‌టీఎల్ నిర్ధా రణలో సంబంధిత ప్రభుత్వ శాఖలతోపాటు ఐఐటీ, బిట్స్‌పిలానీ, జేఎన్‌టీయూ వంటి విద్యా సంస్థల ఇంజినీర్లను కూడా దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ నిర్ధారణలో భాగస్వామ్యం చేస్తామన్నారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్(ఎన్ఆర్ఎస్‌సీ), సర్వే ఆఫ్ ఇండియా, సర్వే ఆఫ్ తెలంగాణ, రెవెన్యూ, ఇరిగేషన్, జీహెచ్ ఎంసీ, హెచ్ఎండీఏ ఇలా అన్ని శాఖలను ఇందులో భాగస్వామ్యం చేసి సమస్యకు పరి ష్కారం చూపుతామని తెలిపారు. ఎన్ఆర్ఎస్‌సీ శాటిలైట్ ఇమేజీలను, సర్వే ఆఫ్ ఇండియా రికార్డులను శాస్త్రీయ పద్ధతుల్లో అధ్యయనం చేసిన తర్వాత తుది నివేదికను రూపొందిస్తామన్నారు. దుర్గంచెరువు ఎఫ్‌టీఎల్‌కు సంబంధించి గతంలో హెచ్ఎండీఏ ఇచ్చిన ప్రిలిమనరీ నోటిఫికేషన్‌పై పరిసర ప్రాంతాల నివాసితుల అభ్యంతరాలను హైకోర్టు ఆదేశాలమేరకు రంగనాథ్ శుక్రవారం హైడ్రా కార్యాలయంలో స్వీకరించారు. వారి వాదనలను రికార్డు చేశారు. ఈ కార్య క్రమంలో మొత్తం 6 కాలనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొని వారి వద్ద ఉన్న సమాచారాన్ని అందజేసి ఎఫ్‌టీఎల్‌కు సంబంధించి అభ్యంత రాలను విని పించారు. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లకు సంబం ధించి 25 యేళ్లుగా ఉన్న సమస్యకు పరిష్కా రం చూపాలని కోరారు. కొన్ని మీడియా సంస్థలు తమను కబ్జా దారులుగా చూపె డుతున్నారని దీంతో అక్కడ ఖాళీగా ఉన్న స్థలాల్లో ఇల్లు కట్టు కోలేకపోతున్నారని, అలాగే అవసరాలకు తమ ఇంటిని అమ్మ లేకపోతు న్నామని పలువు రు ఫిర్యాదు చేశారు. 2000లో భారీ వర్షాలకు చెరువు నిండి.. చుట్టు పరిసర ప్రాంతాల్లో వరద నిలిస్తే దానిని ఎఫ్‌టీఎల్ అంటున్నారని.. అప్పటి నుంచి ఈ వివాదం నెలకొందన్నారు. ఎఫ్‌టీఎల్ నిర్ధారించినప్పుడు తమ వాదనలను పరిగణలోకి తీసుకోవాలని సూచిం చారు. అందరి వాదనలను విన్న కమిషనర్ రంగనాథ్ శాస్త్రీయ పద్ధతులు పాటించి ఎఫ్‌టీఎల్ హద్దులు నిర్ధారిస్తామని రంగనాథ్ అన్నారు.


దుర్గంచెరువు పరిసర ప్రాంత వాసులతో సమావేశమైన హైడ్రా కమిషనర్ రంగనాథ్


బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న జిఎం అరుణ్‌కుమార్ జైన్

# భద్రతా విధానాలపై సిబ్బందికి కౌన్సెలింగ్ ఇవ్వాలి

### ట్రాక్ మెయింటెనెన్స్‌పై ఆకస్మిక తనిఖీలు అవసరం

### రైళ్ల కార్యకలాపాలపై జిఎం అరుణ్‌కుమార్ జైన్ సమీక్ష

**హైదరాబార్ (తార్నాక), జనవరి 10, ప్రభాతవార్త :** దక్షిణ మధ్యరైల్వే మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ రైలు కార్యకలాపాల నిర్వహణలో భద్రత కోసం తీసుకోవలసిన చర్యలపై సమగ్ర సమీక్షా సమావేశాన్ని సికిందరాబాద్‌లోని రైల్ నిలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగ్రవాల్ వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులతోపాటు సికిందరాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూర, నాందేడ్ డివిజనల్ రైల్వేమేనేజర్లు (డిఆర్ఎంలు) విడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమా వేశంలో జోన్‌లో రైలు కార్యకలాపాల భద్రతపై జనరల్ మేనేజర్ సమీక్షించారు. ట్రాక్ మెయింటెనెన్స్‌పై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, భద్రతా విధానాలపై సిబ్బందికి కౌన్సెలింగ్ ఇవ్వాలని అధికారులకు సూచించారు. రైళ్ల సమయ పాలనను కచ్చితంగా పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. జోన్ అంతటా నిర్మాణంలో ఉన్న స్థలాల్లో సరైన లైటింగ్, సైన్ బోర్డులు తదితర అన్ని భద్రతా మార్గదర్శకాలను పాటించాలని జనరల్ మేనేజర్ ఆదేశించారు. క్రాసింగ్‌లు, ట్రాక్‌లపై ఉన్న పాయింట్ల వద్ద అనుసరించాల్సిన భద్రతాపరమైన జాగ్రత్తలపై చర్చించారు. భద్రతకు సంబంధించిన సిబ్బంది అందరినీ ఈ భద్రతా డ్రైవ్‌లో పాల్గొనేలా చూడాలని అధికారులను ఆదేశించారు. షంటింగ్ చేసేటప్పుడు యార్డుల వద్ద చిన్న చిన్న సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఏసీ కోచ్‌లలో పొగను గుర్తించే పరికరాలు, అగ్నిమాపక యంత్రాలు మరియు ట్రాక్ మెయింటెయినర్లకు సంబందించి రైలు అప్రోచ్ హెచ్చరిక పరికరాలు, ఎస్.టి పరికరాలు మొదలైన భద్రతా వస్తువుల లభ్యత గురించి అధికారులు వివరించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనడానికి అన్ని భద్రతకు సంబంధించి అవసరమైన పరికరాలను తగినంత నిల్వలను ఉంచడానికి చురుకైన కార్యాచరణ ప్రణాళికలను కలిగి ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జీఎం పయనీరింగ్ ప్రోగ్రెస్ - ఇన్నొవేషన్స్‌పై బుక్‌లెట్‌ను విడుదల చేశారు. జోన్‌లోని వివిధ శాఖలు, డివిజన్లు రూపొందించి అమలు చేసిన ఆవిష్కరణలను ఈ బుక్‌లెట్ హైలైట్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ బిజెపి టీచర్స్, గ్రాడ్యుయేట్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 10:** తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగే ఎన్నికల వేళ తెలంగాణ బిజెపి అధిష్ఠానం దూకుడు పెంచింది. అన్ని పార్టీల కంటే ముందే మూడు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి జాబితా విడుదల చేశారు.

నల్గొండ - ఖమ్మం - వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సరోత్తంరెడ్డి, కరీంనగర్ - మెదక్ - ఆదిలాబాద్ - నిజామాబాద్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్క కొమురయ్య, కరీంనగర్ - మెదక్ - ఆదిలాబాద్ - నిజామాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి పేర్లు ఖరారు అయ్యాయి. బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదేశం మేరకు కిషన్‌రెడ్డి అభ్యర్థులను ప్రకటించారు. ఈ యేడాది ఫిబ్రవరిలో ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో బీజెపి అధిష్ఠానం అప్రమత్తమైంది. మరోవైపు 12 జిల్లాల నుంచి ఓటు హక్కు కోసం 28వేల మందికి పైగా ఉపాధ్యాయులు, అధ్యాపకులు దరఖాస్తు చేసుకోగా పరిశీలన అనంతరం మొత్తం 22,554 మంది ఓటర్లతో ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేశారు.

# ట్రిబ్ వెబ్‌సైట్‌లో మ్యూజిక్ టీచర్ల ప్రొవిజనల్ ఎంపిక జాబితా

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ గురుకులాల్లో మ్యూజిక్ టీచర్లుగా ఎంపికైన వారి సెలక్షన్ లిస్టును తెలంగాణ రెసిడెన్షియల్ ఇన్స్యిట్యూషన్స్ రిక్రూట్‌మెంట్ బోర్డు(ట్రిబ్) ప్రకటించింది. ఇందుకు సంబంధించిన సెలక్షన్ లిస్టును తమ అధికారిక ట్రిబ్ వెబ్‌సైట్‌లో పొందు పరిచినట్టు ట్రిబ్ ఛైర్మన్ బడుగు సైదులు తెలిపారు. వివిధ గురుకులాల్లో మ్యూజిక్ టీచర్ల భర్తీ ప్రక్రియలో భాగంగా మ్యూజిక్ టీచర్ల ప్రొవిజనల్ సెలక్షన్ లిస్టను ట్రిబ్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని ట్రిబ్ ఛైర్మన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన 96 మంది అభ్యర్థులకు ఆయా సొసైటీలు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహిస్తాయని తెలిపారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయిన తరువాత వారికి నియామక పత్రాలు అందిస్తారని ఆయన స్పష్టం చేశారు.

# జబర్దస్త్ షో తలపిస్తోన్న కెటిఆర్ ఎసిబి విచారణ

### పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** కేటీఆర్ తీరు జబర్దస్త్ కమిటీ షో లా కనిపిస్తుందని పరిగి ఎమ్మెల్యే డా. రామ్మోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం అసెంబ్లీలో సిఎల్పి మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ ఏసీబీ విచారణకు వెళ్తూ కెటిఆర్ భయంగా నటించాడు. విచారణ తర్వాత బయటకు వచ్చిన కేటీఆర్ ను స్వతంత్ర సమర యోధుడు అయినట్లు పార్టీ శ్రేణులు స్వాగతం పలికారని అన్నారు.

కనకపు సింహా సనము సీఎం కుర్చీ మీద ఒక్కరోజులో రేవంత్ రెడ్డి కూర్చోలేదు, అంచలంచెలుగా ఎదిగి అధి ష్ఠానం నిర్ణయంతో సీఎం అయ్యారని ఆయన వివరించారు. ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం అని స్వోత్కర్షలు చెప్పుకున్నారు.

ధనిక రాష్ట్రాన్ని టీఆర్ఎస్ కి మేము ఇచ్చాం, కానీ ఇచ్చిన హామిలు కూడా అమలు చేయలేదు అప్పుల రాష్ట్రంగా మిగిల్చారు. 2 లక్షల రైతు రుణమాఫీ నీ ఆరునెలల్లో మా ప్రభుత్వం చేసింది అని అన్నారు. మీ హాయంలో అప్పులు మాఫీ కాదు వడ్డీకూడా మాఫీ కాలేదని విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు కూడా త్వరలో వేయబోతున్నాం అని ఆయన అన్నారు. పారిశుధ్య కార్మికులకు గ్రీన్ ఛానెల్ ద్వారా జీతాలు చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఏడాదికి 12వేలు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. డిజిటల్ రేషన్ కార్డులు ఇవ్వబోతున్నాం అని అన్నారు.

ఆ కార్డు ప్రతి పథకానికి ఉపయోగపడనుంది అని తెలిపారు. పేద ప్రజల కష్టార్జితం 55కోట్లు విదేశ కంపనీ కి అప్పగించి లుచ్ఛా పని చేసింది కేటీఆర్ అని ఆయన అన్నారు..

అబద్దాల హరీశ్ రావు ను ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని వివరించారు. కాంగ్రెస్ కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా కేటీఆర్ మాట్లాడవద్దని హెచ్చరించారు.

కేటీఆర్ జైలుకు వెళ్లడం చిప్ప కుడు తినడం ఖాయం అని జోస్యం చెప్పారు. ఒకసారి విచారణకు పిలిచి అరెస్టు చేయరు. కవిత విచారణలో కూడా అదే జరిగింది. విచారణ లో ప్రభుత్వం తలదుర్చదు.. చట్టం తనపని తాను చేసుకుంటుందని అన్నారు.


ప్రజావాణిలో దరఖాస్తుదారులతో మాట్లాడుతున్న డా. చిన్నారెడ్డి, దివ్య

# ప్రజావాణికి అందిన దరఖాస్తులు 3,348

**హైదరాబాద్ (బేగంపేట) జనవరి 10, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 3348దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 147దరఖాస్తులు, విద్యుత్‌శాఖకు సంబంధించి 130 దరఖాస్తులు, రెవెన్యూ సమస్యలకు సంబంధించి 55 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 145దరఖాస్తులు,ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి 2871 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజాభిలాష సంఘం ఉపాధ్యక్షులు డా జి.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# బిసి రిజర్వేషన్‌లు పెంచకుండా ఎన్నికలకు వెళితే సహించం

### కులగణన సర్వేను వందశాతం పూర్తి చేయాలి

### బిసి మేధావుల సమావేశంలో అఖిలపక్ష పార్టీల నేతలు

**హైదరాబాద్ (పంజగుట్ట), జనవరి 10. ప్రభాతవార్త:** ఎట్టిపరిస్థితుల్లోనూ బీసీ రిజర్వేషన్‌లు పెంచ కుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామంటే బీసీలు చూస్తూ ఊరుకోరని, బీసీ రిజర్వేషన్‌లను పెంచిన తర్వాతనే గ్రామ పంచాయితీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలని అఖిలపక్ష పార్టీలు, బీసీ మేధావులు, బీసీ సంఘాలు సంయుక్తంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. శుక్రవారం విశ్వేశ్వరయ్య భవన్‌లో అఖిల భారత బీసీ ఫెడరేషన్, బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణలో సమగ్ర కులగణన నిర్వహణ.. జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్‌ల పెంపుపై బీసీ మేధావుల సమాలోచన సమావేశం జరిగింది.

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాసగౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బీసీ కమీషన్ మాజీ చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య, బండ ప్రకాష్, మాజీ మంత్రి శ్రీనివాసగౌడ్, బూర నర్సయ్య, ఈరావత్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జస్టిస్ వంగల ఈశ్వరయ్య రూపొందించిన 42 శాతం బీసీ రిజర్వేషన్‌లు సాధ్యమే అని దానిపైన ఒక ఒక బీసీ యాక్ట్ ముసాయిదాను రూపొందించి సమావేశంలో పీపీటీ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలో ఏవిధంగానైతే మొత్తం రిజర్వేషన్‌లు 69 శాతం పెంచుతూ ఆ రాష్ట్ర అసెంబ్లీలో చట్టం చేసి దానిని అమలు చేయాలని అఖిలపక్షంతో ఢిల్లీకి కలసి వెళ్ళి ఒత్తిడి తేవడం జరిగిందన్నారు. జజాజుల శ్రీనివాసగౌడ్ మాట్లాడుతూ సంపూర్ణ కులగణన జరగాలంటే మరో వారంరోజులు ప్రత్యేకంగా సమగ్ర కులగణనను నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నేతల బండ ప్రకాశ్, శ్రీనివాసగౌడ్‌లు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్‌లపై తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పలు పార్టీల నేతలు, మేధావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో చేసిన తీర్మానాలను సభికులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

# సినిమా టికెట్ ధరలు పెంపు

## సిఎం రేవంత్‌రెడ్డి, వెంకట్‌రెడ్డిపై

## మాజీమంత్రి హరీశ్‌రావు ప్రివిలేజ్ మోషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 10:** సినిమా టికెట్ ధరలు పెంచబోమంటూ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపైనా శాసనసభ హక్కుల ఉల్లంఘన కింద ప్రివిలేజ్ మోషన్ వేస్తామని మాజీ మంత్రి, బిఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రకటించారు. గేమ్ ఛేంజర్ సినిమాకు టికెట్ల రేట్ల పెంపుదల విషయంలో సీఎం, మంత్రిని శుక్రవారం హరీశ్‌రావు తప్పుబట్టారు. అసెంబ్లీ సాక్షిగా చేసిన ప్రకటనను రేవంత్ సర్కార్ తుంగలో తొక్కిందంటూ నిప్పులు చెరిగారు. పుష్ప2 మూవీ విడుదల సందర్భంగా తొక్కిసలాట జరిగి ఒక మహిళ మృతి చెందారు, ఇక మీదట సినిమాలకు స్పెషల్ ప్రివిలేజ్ ఇచ్చేది లేదంటూ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెండు వారాలు కూడా తిరగకముందే ఊసరవెల్లి సైతం సిగ్గుపడేలా మాట మార్చారు అని విమర్శించారు. టికెట్ రేట్లు పెంచేది లేదంటూ అదే అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాటలు సైతం స్వల్ప వ్యవధిలోనే నీటి మూటలు అయ్యాయని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు..

## 28 వరకు హరీశ్‌రావును అరెస్టు చేయరాదన్న మధ్యంతర ఉత్తర్వులను పొడిగించిన హైకోర్టు

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** కాంగ్రెస్ నాయకుడు చక్రధర్ గౌడ్ ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులు నమోదు చేసిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి, టిఆర్‌ఎస్ నేత హరీష్ రావుకు హైకోర్టులో మరోసారి ఊరట లభించింది. ఈ కేసులో హరీష్ రావును అరెస్టు చేయవద్దని ఇప్పటికే ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల ను హైకోర్టు శుక్రవారం మరోసారి పొడిగించింది. ఈ నెల 28వ తేదీ వరకు హరీష్ రావును పోలీసులు అరెస్టు చేయవద్దని హైకోర్టు ఆదేశించింది.

## ఫామ్‌హౌజ్‌లో కెసిఆర్‌ను కలిసిన కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 10:** బీఆర్‌ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావును ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కలిశారు. శుక్రవారం సాయంత్రం ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో పార్టీ అధినేతను కలిశారు. కేసీఆర్‌ను కలిసిన సమయంలో ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసు అంశాలను వివరించారు. ఏసీబీ విచారణకు సంబంధించిన వివరాలను కూడా కేసీఆర్‌తో పంచుకున్నారు. ఫార్ములా ఈ రేసింగ్ వ్యవహారంలో కేటీ ఆర్ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దీంతో నిన్న ఆయనను ఏసీబీ విచారించింది. ఈ క్రమంలో నేడు ఆయన తన తండ్రిని కలవడం ఆసక్తి మారింది.

# తిరుపతిలో తొక్కిసలాట మర్నాడే క్షమాపణలు చెప్పా

## సామాజిక మాధ్యమాల్లో కామెంట్స్‌కు స్పందించాల్సిన అవసరం లేదు:

## టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు

**తిరుమల,జనవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** దేవుని దర్శనం కోసం వచ్చి ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం, 40మంది క్షతగాత్రులైన ఘటనజరిగిన రోజే అందరికీ క్షమాపణలు చెప్పానని టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు గుర్తుచేశారు. ఈ ఘటనకు సంబంధించి సామాజిక మాధ్యమాల్లో వస్తున్న ప్రతి కామెం ట్స్‌కు స్పందించాల్సిన అవసరం లేదని,ఇదే ఉద్దేశ్యంతోనే తొలుతే క్షమాపణ చెప్పానన్నారు. తిరుపతి ఘటనపై ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ క్షమాపణలు చెప్పిన విషయంలో టిటిడి ఛైర్మన్, ఇఒ కూడా చెప్పాలని పేర్కొనడంపై ఆ వ్యాఖ్యలను ఆపాదించడం భావ్యం కాదన్నారు. శుక్రవారం సాయంత్రం తిరుమలలో జరిగిన అత్యవసర బోర్డుసమావేశంలో బోర్డు సభ్యులు కీలకంగా చర్చించి కొన్ని నిర్ణ యాలు తీసుకున్నారు. ఈ సందర్భంగానే సామాజిక మాధ్యమాల్లో వస్తున్న కామెంట్స్‌పై స్పందించాల్సిన అవసరం లేదని చెప్పారు. నా వ్యాఖ్యలు, ఉద్దేశ్యం పవన్‌కల్యాణ్‌ను ఉద్దేశించి కాదని, మృతు ల కుటుంబాలకు క్షమాపణ చెప్పానన్నారు. అసత్యప్రచారాలను ఖండిస్తున్నట్లు నాయుడు తెలిపారు. క్షమాపణలు గురించి ఇలాంటి ప్రచారం మానుకోవాలని విజ్ఞప్తి చేశారు.




# పర్యావరణ రక్షణకు కొత్త చెరువును దత్తత తీసుకున్న జిఇఎఫ్ ఇండియా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 10:** ఫ్రీడమ్ హెల్తీ వంట నూనెల తయారీదారులైన జెమిని ఎడిబుల్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ (జీఈఎఫ్ ఇండియా) పర్యావరణ పరిరక్షణ కోసం కొత్త చెరువును దత్తత తీసుకుంది. హెచ్‌ఎండిఏ, తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్/టి ఎస్‌ఐజి (సీఎస్‌ఆర్ వింగ్, తెలంగాణ ప్రభుత్వం), సంబంధిత ప్రభుత్వ సంస్థలతో కలిసి కోకాపేట ప్రాంతంలో ఉన్న కీలకమైన నీటి వనరు కొత్త చెరువును పునరుద్ధరించడానికి దత్తత తీసుకుంది. ఈ మేరకు ధ్రువంష్ సంస్థ (ఎన్జిఒ) ప్రతినిధులతో కలిసి పనిచేస్తోంది. దాని కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్‌ఆర్) ప్రయత్నాలలో భాగంగా, సహజ వనరులను సంరక్షించడానికి, అభివృద్ధి చేయడానికి జీఈఎఫ్ ఇండియా కట్టుబడి ఉంది. కొత్త చెరువు పునరుద్ధరణ, పునరుజ్జీవన ప్రాజెక్టు కోసం కంపెనీ రూ. 1.20 కోట్లు విరాళంగా ఇచ్చింది. ఈ కార్యక్రమాన్ని హెచ్‌ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్ శ్రీవత్స కోట, నార్సింగ్ మునిసిపల్ చైర్మన్ మైలారం నాగపూర్ణ, స్థానిక మునిసిపల్ కమిషనర్ టి.కృష్ణ మోహన్ రెడ్డి,టిఎస్‌ఐజి డైరెక్టర్ అర్చన సురేష్, జీఈఎఫ్ ఇండియా గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ అక్షయ్ చౌదరి, జీఈఎఫ్ ఇండియా డైరెక్టర్ జి. ప్రతాప్, ధ్రువంష్ ఆర్గనైజేషన్ ప్రతినిధి మధులికా చౌదరి సమక్షంలో ఆవిష్కరించారు.కొత్త చెరువు కాలుష్యంతో నిండింది. మురుగునీటి ప్రవాహం మరియు గుర్రపు డెక్క తదితర పిచ్చి మొక్కల పెరుగుదల కారణంగా దాని నీటి నాణ్యత క్షీణించింది. సరసును శుభ్రపరచడం, నీటి నాణ్యతను మెరుగుపరచడం ఖర్చుతో కూడుకున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి స్థానిక జీవవైవిధ్యాన్ని కాపాడటంపై పునరుద్ధరణ ప్రాజెక్ట్ దృష్టి పెడుతుంది. స్థిరమైన నీటి వనరుల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యత గురించి స్థానిక సమాజంలో అవగాహన పెంచడం ఈ కార్యక్రమ లక్ష్యం.నీటి నిర్వహణ, వ్యర్థాల తగ్గింపు ఆవాస సంరక్షణ వంటి దీర్ఘకాలిక పర్యావరణ పునరుద్ధరణ పద్ధతులను అమలు చేయడానికి జీఈఎఫ్ ఇండియా ధృవాంష్ సంస్థతో కలిసి పనిచేస్తోంది. ఈ చర్యలు సరస్సు సహజ సౌందర్యాన్ని పునరుద్ధరించడమే కాకుండా, ఆరోగ్యకరమైన, మరింత స్థిరమైన పర్యావరణ వ్యవస్థకు దోహదం చేస్తాయి. కోకాపేటలోని కొత్త చెరువు పునరుద్ధరణ, పునరుజ్జీవనం కోసం జీఈఎఫ్ ఇండియా ధృవాంష్ చేసిన సహకారాన్ని హెచ్‌ఎండిఏ కమిషనర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్,మున్సిపల్ చైర్మన్ మైలారామ్ నాగపూర్ణ ప్రశంసించారు. ఈ కార్యక్రమం స్థానిక పర్యావరణ వ్యవస్థను మెరుగుపరుస్తుందని మరియు సమాజానికి విలువైన వనరును అందిస్తుందని, అందరికీ ఆరోగ్యకరమైన మరింత అనుకూలమైన వాతావరణాన్ని పెంపొందిస్తుందని వెల్లడించారు.

# మహాకుంభ్‌మేళాకు సర్వం సిద్ధం

## ఒకేరోజు ఐదు లక్షలమందికి కంటిపరీక్షల కోసం నేత్రకుంభ్

## సహస్ర దీపాలంకరణతో భక్తిభావంతో నిండిపోయిన ఘాట్‌లు



**ప్రయాగరాజ్, జనవరి 10:** పన్నెండేళ్లకోసారి వచ్చే మహాకుంభ్‌మేళా ఈసారి భారీ ఏర్పాట్లతో ప్రారంభం అవుతోంది. ప్రయాగరాజ్, హరిద్వార్,నాశిక్, ఉజ్జయినిల్లో జరిగే ఈ మహాకుంభ్‌మేళాకు గతంకంటే భిన్నంగా భారీ ఎత్తున ఏర్పాట్లుజరుగుతున్నాయి. వేలకోట్లతో ప్రాజెక్టులు, దాదాపు పదికిలోమీటర్లమేర తాత్కాలిక వసతి ఏర్పాట్లు ఘనంగా సాగుతున్నాయి. ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా భాసిల్లుతున్న ప్రయాగరాజ్‌లో గంగానది తీరం వెంబడిప్రధాన ఘాట్లలో జరిగే గంగా హారతి ప్రత్యేక వేడుకగా నిలుస్తోంది. త్రివేణి సంగమంలో పవిత్ర స్నానంచేయడం భక్తులు చరితార్థం అవుతారు. గంగా, యమున, సరస్వతి నదులు సంగమంగా భావించే ప్రయాగరాజ్ త్రివేణిసంగమం ఎంతో పవిత్రక్షేత్రంగా నిలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా సుమారు 40 కోట్లమంది భక్తులు ప్రయాగరాజ్‌కు వస్తారని యుపి ప్రభుత్వం అంచనావేసింది.కుంభ్‌మేళా ఒక ఆధ్యాత్మిక సమాహారం అయినా కూడా భారత్‌కు ప్రధాన అంబాసిడర్ అని యుపి ప్రభుత్వం భావిస్తోంది. ఈ 12రోజుల ప్రక్రియలతో ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్ ప్రపంచ వ్యాప్తంగా పర్యాటక చిత్రపటంలోప్రముఖంగా నిలుస్తుందని అంచనా. ప్రభుత్వపరంగా మహాకుంభ్ వెబ్‌సైట్, మహాకుంభ్‌యాప్‌ను కూడా ప్రారంభించింది. మొత్తం వివరాలన్నింటినీ వీటిలోపొందుపరిచారు. కీలకమైన ప్రాంతాలు, ఘాట్‌లు, దేవాలయాలు ఇతర ఆధ్యాత్మిక ప్రాంతాలన్నింటినీ వివరించారు. ఈ ఏడాది 13వ తేదీనుంచి ఫిబ్రవరి 26వ తేదీవరకూ జరుగుతున్నది. ఈ 12రోజుల కాలంలో పవిత్ర స్నానం అచరించే ముఖ్యమైన పవిత్ర దినాలను కూడా పొందుపరిచారు. పౌష్ పూర్ణిమ జనవరి 13, మకర సంక్రాంతి జనవరి 14, మౌని అమావాస్య జనవరి 29, బసంత్ పంచమి ఫిబ్రవరి 3, మాఘిపూర్ణిమ ఫిబ్రవరి 12, మహాశివరాత్రి ఫిబ్రవరి 26వ తేదీలు పవిత్రత్రివేణి సంగమంలో స్నానమాచరిస్తే స్వర్గలోక ప్రాప్తి సిద్ధిస్తుందని భక్తులు తరిస్తారు. ప్రయాగరాజ్ పరిసరాల్లోని 25 కిలోమీటర్లవరకూ మహాకుంభ్ ఏర్పాట్లే దర్శనమిస్తున్నాయి. ఈసారి మహాకుంభ్‌మేళాకు అర్జంటీనా రాయబారి డేనియల్ చుబురును ఆహ్వానించారు. ఇప్పటికే ఆయన కేంద్రం, యుపి ప్రభుత్వాలకు ప్రత్యేక సందేశం పంపిస్తూ అభినందనలు తెలిపారు. కుంభ్‌మేళాకు సంబంధించి 300కిపైగా పార్కులను ఆధునీకరించారు. 201 రోడ్డుమార్గాలను ఆధునీకరించారు. 40కిపైగా జంక్షన్లను ఆధునీకరించారు. ఆర్వోబీలు, ఫ్లైఓవర్లు 14కిపైగా నిర్మించారు. ఈసారి కుంభ్‌మేళాలో ఒకేరోజు ఐదు లక్షలమందికి కంటిపరీక్షలునిర్వహించి మూడు లక్షలవరకూ కళ్లజోళ్లు ఇవ్వాలని నిర్ణయించారు. నాగవాసుకి ప్రాంతంలో సెక్టార్5లో పది ఎకర్ల విస్తీర్ణంలో ఏర్పాటుచేసిన శిబిరంలో నేత్రకుంభ్‌ను నిర్వహిస్తున్నారు.

# ఎన్‌హెచ్‌ఆర్‌సి, ఎపి హైకోర్టులో పిల్



తిరుపతి తొక్కిసలాటలో మృతుల బంధువుల రోదనలు

**తిరుపతి, జనవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠద్వార దర్శనాలకు రమ్మని లక్షలాదిమంది భక్తులను పిలిచి, సరైన ఏర్పాట్లు, సౌకర్యాల కల్పనలో ఘోరవైఫల్యం చెందిన టిటిడి, పోలీసు,జిల్లాయంత్రాంగం బాధ్యులని తరలివచ్చిన భక్తులు నోటిమాటతో ఫిర్యాదు చేశారు. ఈ విషాద ఘటనలో బాధితులను పరామర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు పదులసంఖ్యలో బాధితులు తమ గోడు వెల్లడించిన విషయం విదితమే. ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణం బాధ్యులైన అధికారులను బదిలీ చేయడం సస్పెన్షన్‌కు గురిచేయడం జరిగింది. అయినా ఈ ఘటనపై ప్రజాసంఘాలు,కొందరు నేతలు, వైసిపి నాయకులు పెద్ద రగడ కొనసాగిస్తున్నారు. ఇప్పటికే తొక్కిసలాట ఘటనపై నారాయణవనం, బాలాయపల్లి తాశీల్దార్లు ఫిర్యాదు మేరకు పోలీసు కేసులు నమోదైన విషయం విదితమే. ఈ కేసులపై సమగ్ర విచారణ చేస్తే అందే నివేదికల ఆధారంగా ఎవరిని అరెస్టు చేస్తారనే విమర్శలు వైసిపి,ప్రజాసంఘాల నుండి పెద్ద ఎత్తున వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉండగా తిరుపతిలో తొక్కిసలాట ఘటనపై ఢిల్లీకి ఫిర్యాదులు వెళ్ళాయి. టిటిడి నిర్లక్ష్యం కారణంగానే తిరుపతిలో ఈ ఘటన జరిగిందని టిటిడి ఛైర్మన్, ఇఒపై జాతీయ మానవ హక్కుల సంఘానికి .కేంద్ర హోంశాఖకు ఫిర్యాదులు వెళ్ళాయి. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలతో రాష్ట్రపతికి లేఖరాసినట్లు వంగవీటి నరేంద్ర అనే వ్యక్తి వెల్లడించడం ఇప్పుడు టిటిడి వర్గాల్లో కుదిపేస్తోంది. సిఎం కూడా బాధ్యు డని ఆరోపించడం ఎంతవరకు సమంజనం కానీ ఈ

## రెండు కేసులు నమోదుతో అరెస్టులు తప్పవా!?

ఘటనపై జాతీయ మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు వెళ్ళడం, హైకోర్టులో పిల్ వేయడం కూడా ఎక్కడకు దారితీస్తుందనేది కాలం నిర్ణయించ ానుంది. ఈ ఘటనపై ఐదురోజుల్లో న్యాయవిచారణ జరిపించి, తక్షణమే చర్యలు తీసుకోవా లని, 20 మందిని ప్రతివాదులుగా చేర్చారు. ఇప్పటికే ఈ ఘటనలో జిల్లా ఎస్పీ, టిటిడి జెఇఒ, సివిఎస్‌ఒలను బదిలీ చేయడం, ఓ డిఎస్పీని, గోశాల డైరెక్టర్‌ను సస్పెన్షన్ చేయడం జరిగింది. అయితే తిరుమలలో విఐపి సంస్కృతిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా తిరుపతి ఘటనపై ఆరుగురు మృతుల కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 25లక్షలు రూపాయలు, వారి కుటుంబంలో ఒక్కరికి కాంట్రాక్టు ఉద్యోగం, తీవ్రంగా గాయపడినవారికి 5లక్షలు రూపాయలు, గాయపడిన వారికి 2లక్షలు రూపాయలు పరిహారంఅందిస్తామని టిటిడి బోర్డు నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఆరుగురు మృతదేహాలనువారివారి స్వగ్రామాలకు టిటిడి ఖర్చుతోనే తరలించారు. 35మంది క్షతగాత్రులను కూడా మెరుగైన వైద్యం అందించి డిశ్చార్జ్ చేశారు. ఇదే ఘటనలో నివేదిక రాగానే ఇద్దరు ఉన్నతాధికారులతో బాటు పోలీసులు కూడా బదలీ కానున్నారనేది తిరుపతిలో పెద్ద దుమారం రేపుతోంది.

# ఆధికారికంగా కొమురంభీం జయంతి.. వర్ధంతి

## ఆదివాసీలపై పెట్టిన ఉద్యమ కేసులు ఎత్తివేస్తాం

## గోండు భాషలో బోధనపై సమగ్ర నివేదికకు ఆదేశం

## ఆదివాసీ సంఘాలు, నేతలతో సమావేశమైన సిఎం రేవంత్‌రెడ్డి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 10:** ఆదివాసీలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరాల జల్లు కురిపించారు. ఆదివాసీ యోధుడు కొమురం భీం జయంతి.. వర్ధంతిని అధికారికంగా (స్టేట్ ఫంక్షన్‌గా) నిర్వహిస్తామని ప్రకటించారు. ఇందుకు సంబంధించి వెంటనే ఉత్తర్వుల జారీ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని ఆదేశించారు. ఆదివాసీ సంఘాలు, నాయకులతో సిఎం రేవంత్ రెడ్డి సచివాలయంలో శుక్రవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తమ ప్రాంతాల్లో రవాణా, సాగు, తాగునీటి సరఫరా, తమపై నమోదైన, నమోదవుతున్న కేసులు, విద్యా,ఉద్యోగ, ఆర్థిక సమస్యలను ఆదివాసీ నాయకులు సిఎంకు సోదాహరణంగా వివరించారు. ప్రతి సమస్యను సావధానంగా విన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారు లేవనెత్తిన పలు సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపారు. మరికొన్నింటి పరిష్కారానికి సమగ్ర అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఇది తొలి సమావేశం మాత్రమేనని, ప్రతి నాలుగు నెలలకు ఒకసారి సమావేశమవుదామని ఆదివాసీ నాయకులకు సీఎం తెలిపారు. సమస్యలను తన దృష్టికి తీసుకు రావాలని,ఎట్టి పరిస్థితుల్లోనూ ఆందోళనలకు దిగవద్దని సీఎం సూచించారు. ఆందోళనల ఫలితంగా యువకులపై కేసులు నమోదయితే భవిష్యత్‌లో అవి వారి ఉద్యోగ అవకాశాలకు గండిపెడతాయని సీఎం తెలిపారు. ఆదివాసీలపై ఉద్యమాల సమయంలో పెట్టిన కేసులు ఎత్తివేస్తామని, ఈ విషయంలో అవసరమైతే శాసనసభలో చర్చపెట్టి తీర్మానం చేస్తామని సిఎం వెల్లడించారు. ఇంద్రవెల్లి అమరుల స్మృతివనం ఏర్పాటు, అమరుల కుటుంబాలకు ఇళ్ల మంజూరు వంటి వాటిని అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తి చేశామని సీఎం తెలిపారు. ఆదివాసీ విద్యార్థుల విద్యా, ఉద్యోగ, ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని,ఇందులో భాగంగా ఆదివాసీ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. స్టడీ సర్కిల్‌కు అవసరమైన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ఆదివాసీ విద్యార్థులందరికీ ఓవర్‌షిప్ స్కాలర్‌షిప్‌లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆ దరఖాస్తుల వివరాలను వెంటనే మంత్రి సీతక్కకు అందజేయాలని సీఎం ఆదివాసీ నాయకులకు సూచించారు.

# భక్తి పారవశ్యంతో పులకించిన యాదగిరి

## కన్నులారా వీక్షించి తరించిన భక్తజనం

## దర్శించిన ప్రభుత్వ విప్, పలువురు ప్రజాప్రతినిధులు



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి సన్నిధిలో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని శ్రీస్వామి వారి శుక్రవారం ఉదయం ఉత్తర రాజగోపురం నందు శ్రీమహావిష్ణువుగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తుల దర్శనార్థం విచ్చేసారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి సఫలీకృతులయ్యారు. భక్తులందరూ వేకువ జామునే దేవస్థానం వద్దకు చేరుకుని సాంస్కృతిక కార్యక్రమాలను, శ్రీస్వామి వారి వేదఘోషను జపిస్తూ ఎదురుచూస్తుండగా సరిగ్గా 5.30 నిమిషాలకు శ్రీస్వామి వారు ఉత్తరరాజగోపురం తలుపులు తెరుచుకుని దర్శనమిచ్చారు. ఒక్కసారిగా భక్తులందరూ భక్తిపారవశ్యంతో స్వామి వారిని కన్నులారా దర్శించి పులకరించి తన్మయత్వం చెందారు. యాదగిరీషుని నామస్మరణతో యాదగిరి పుణ్యక్షేత్రం మారుమ్రోగింది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం 2 గంటలకు ఆలయం తెరవగా, 2.30 గంటల వరకు సుప్రభాత సేవను నిర్వహించారు. 2.30 గంటల నుంచి 3 గంటల వరకు ప్రాతఃకాల తిరువారాధన, 3 గంటల నుంచి 3.30 గంటల వరకు తిరుప్పావై సేవాకాలం, 3.30 గంటల నుంచి 4.15 గంటల వరకు బాలభోగం, ఆరగింపు, 4.15 గంటల నుంచి 5.15 గంటల వరకు శ్రీస్వామి వారిని అలంకారం నిర్వహించారు. ఉదయం 5.30 గంటల నుంచి 6.30 గంటల వరకు ఉత్తర ద్వార దర్శనం, మంగళ వాయిద్యాం (వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా) చరుర్వేద వేద పారా యణం, వైకుంఠ ఏకాదశి విశిష్టత ఉపన్యాసం నిర్వ హించారు. అదేవిధంగా ఉదయం 6.30 గంటల నుంచి 7.45 గంటల వరకు దేవస్థానంలోని మాఢవీధుల్లో తిరువీధి సేవా నిర్వహించారు. 8 గంటల నుంచి 9.30 గంటల వరకు అధ్యయనోత్సవ పుర వీధి సేవ, ఉదయం గంటల నుంచి 12.30 గంటల వరకు సర్వ దర్శనములు, ఉదయం 9.30 గంటల నుంచి 12 గంటల వరకు స్వామి వారికి అధ్యయనోత్సవ తిరుమంజనం స్నపనం వైభవంగా నిర్వహించారు.

మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 1.30 గంటల వరకు శ్రీస్వామి వారికి మధ్యాహ్న రాజభోగం, మధ్యాహ్నం 1.30 గంటల నుంచి యధావిధిగా నిత్యకైంకర్యలను చేపట్టారు. ఉత్తర ద్వార దర్శనం వేడుకలో ప్రభుత్వ విఫ్ బీర్ల అయిలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఉన్నతాధికారి క్రిష్ణభాస్కర్, జడ్చర్ల శాసనసభ్యుడు అనిరుద్ధ్‌రెడ్డి, అనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నరసింహామూర్తి, కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు, ఉపకార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, దేవస్థాన సిబ్బంది స్వామి వారిని దర్శించుకున్నారు. అదేవిధంగా దేవస్థానం అనుబంధ ఆలయమైన పాతగుట్ట నందు వైకుంఠ ఏకాదశి పర్వదిన మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. సాయంకాలం అధ్యయనోత్సవాలలో భాగంగా ద్రావిడ ప్రబంధ సేవా కాలం పారాయణిక స్వాములచే నిర్వహించారు. అర్చకస్వాములు శ్రీస్వామి వారిని విష్ణుమూర్తిగా అలంకరణ గావించి మత్స్యావతార శేవలో ఆగమ శాస్త్రనుసారంగా తిరుమాఢవీధులలో పుప్పాట్టు శేవగా ఊరేగింపు వేడుక నిర్వహించారు. అదేవిధంగా దేవస్థానం ప్రాంగణంలో ప్రదర్శించి సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

# సోషల్ మీడియాలో రచ్చ-కాంగ్రెస్, బిఆర్‌ఎస్ మధ్య బ్యాగ్ పంచాయితీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 10:** తెలంగాణలో ఫార్ములా ఈ రేసు వ్యవహారంతో రాజకీయాలు వేడెక్కాయి. ఈ క్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ చేసిన ట్వీట్ వైరల్‌గా మారింది. 'ఏసీబీ ఆఫీసులో పదేళ్లుగా ఓ నల్ల బ్యాగు పడి ఉంది. ఎవరిదో చెప్పుకోండి' అంటూ ఓ బ్యాగు ఫొటోతో బీఆర్‌ఎస్ పార్టీ తన అధికారిక ట్విట్టర్ హ్యాండిల్‌లో ఓ పోస్టు పెట్టింది. ఓటుకు నోటు కేసును పరోక్షంగా ప్రస్తావిస్తూ చేసిన ఈ ట్వీట్‌కు కాంగ్రెస్ పార్టీ వెంటనే కౌంటర్ ఇచ్చింది. 'ఆ బ్యాగును చూసి కేటీఆర్ తెల్లమొహం వేశాడా.. ఆ బ్యాగులోనే 2014 నుంచి మీరు (బీఆర్‌ఎస్ నాయకులు) చేసిన అవినీతి చిట్టా ఉంది' అంటూ బీఆర్‌ఎస్ పార్టీ ట్వీట్‌ను రీట్వీట్ చేసింది.'ఫార్ములా ఈ కార్ రేస్ స్కాం, ఔటర్ రింగు రోడ్డు దోపిడీ, కాళేశ్వరం స్కాం, అక్రమ ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ కొనుగోళ్లలో అవకతవకలు, ప్రభుత్వ భూముల అక్రమ అమ్మకాలు, కవిత లిక్కర్ స్కాం, ధరణి పోర్టల్ తో చేసిన భూ దోపిడీ, స్కీంల పేరుతో చేసిన స్కాంలు, గొర్రెల స్కాం, సర్పంచ్ లకు ఎగ్గొట్టిన బిల్లులు, మీరు చేసిన 7 లక్షల కోట్ల అప్పుల వివరాలు, దళితులపై మీ దౌర్జన్యాలు. ఇవే కాదు ఇంకా చాలా ఉన్నాయి. మీ బీఆర్‌ఎస్ దోపిడీ దొంగల అవినీతి వివరాలను నింపడానికి ఆ ఒక్క బ్యాగు సరిపోదు, ఇంకా చాలా బ్యాగులను నింపాల్సి ఉంది. కేటీఆర్ విచారణకు వెళ్ళిన ప్రతిసారి బ్యాగులను లెక్కించమని చెప్పండి' అంటూ కాంగ్రెస్ పార్టీ బీఆర్‌ఎస్ నేతలకు కౌంటర్ ఇచ్చింది.



# మంచు దుప్పటిలో ఉత్తర భారతావని

## కనిష్టానికి పడిపోయిన ఉష్ణోగ్రతలు

**న్యూఢిల్లీ, జనవరి 10:** ఉత్తరాది రాష్ట్రాలను పొగ మంచు కమ్మేస్తోంది. దట్టమైన మంచు ప్రభావంతో రైళ్ల జాప్యం అవుతున్నాయి. వాహనాలప్రమాదాలు ఎక్కువ చోటుచేసుకుంటున్నాయి. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించేపరిస్థితి లేదు. ఢిల్లీ విమానాశ్రయంలో అయితే సుమారు వందకుపైగా విమాన సర్వీసుల్లో విపరీత జాప్యంజరిగింది. కొన్నింటిని నిలిపివేసారు. మరికొన్నింటిని ఇతర రూట్లకు బదలాయించారు. ఉదయం 11 గంటలు దాటుతున్నా మంచుప్రభావం వీడనిపరిస్థితులు అలుముకున్నాయి.దేశరాజధాని ప్రాదేశిక ప్రాంతం మొత్తం ఇదేపరిస్థితిలో ఉంది. వీటిలోపాటు హిమాచల్‌ప్రదేశ్, జమ్ముకాశ్మీర్,హర్యానా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, బీహార్,జార్ఖండ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లోకూడా ఇదే పరిస్థితి నెలకొంది. దేశరాజధానిలో వాయుకాలుష్యం 400 పాయింట్లకు చేరుకోవడంతో గ్రాప్3 ఆంక్షలు ప్రారంభించారు. మంచుకారణంగా ఉష్ణోగ్రతలు అత్యంత కనిష్టస్థాయికి చేరుకున్నాయి. ఆరుడిగ్రీల కనిష్టానికి పలుచోట్ల నమోదుకావడం గమనార్హం. తెలుగురాష్ట్రాలను కూడా మంచు కమ్ముకుంటున్నది. ఆంధ్రప్రదేశ్‌లోని అరకులోయలో ఎనిమిది డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయినట్లు అదికారులు తెలిపారు. అల్లూరిజిల్లాలోని పాడేరు ఏజెన్సీలో కూడా ఇదేపరిస్థితి. దల్లపల్లిలో 7.2, మినుములూరులో 8.5 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలున్నాయి. ఇక తెలంగాణపరంగాచూస్తే ఉమ్మడి అదిలాబాద్‌జిల్లా సహా పలు జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలున్నాయి. ఆసిఫాబాద్‌లో 6.8డిగ్రీలుగా నమోదయింది. విజిబిలిటీ జీరోకు పడిపోవడంతో విమానసర్వీసులు నిలిచిపోయాయి.

# ఆరిక్ట్ ఇన్నోవేషన్ హబ్‌తో 300 కొత్త ఉద్యోగాలు: మంత్రి శ్రీధర్‌బాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 10:** నూతన ఆవిష్కరణల ప్రపంచ కేంద్రంగా, అంకుర సంస్థల చిరునామాగా తెలంగాణా దూసుకుపోతోందని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. నెదర్లాండ్స్‌కు చెందిన ఆరిక్ట్ (ఆర్‌ఐక్యూటి) సంస్థ రాయదుర్గంలో ఏర్పాటు చేసిన గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ఆరిక్ట్ నూతన ఫెసిలిటీ వల్ల 300 మందికి కొత్తగా ఉద్యోగాలు దొరుకుతాయని అన్నారు. గడచిన రెండు దశాబ్దాల కాలంలో ఐటీ రంగం సాధించిన విప్లవాత్మక వృద్ధి వల్ల రాష్ట్ర జిడిపి, తలసరి ఆదాయం జాతీయ సరాసరిని మించిపోయిందని శ్రీధర్ బాబు తెలిపారు. ఐటీ వార్షిక ఎగుమతులు 30 బిలియన్ డాలర్లకు చేరకున్నాయని చెప్పారు. రాష్ట్రంలో 6,000 అంకుర సంస్థలు ఏర్పాటయ్యాయి. చిన్న, మధ్య తరహా సాఫ్ట్ వేర్ సంస్థలు 1500 దాకా ఉన్నాయన్నారు. ప్రఖ్యాత సంస్థలు గ్లోబల్ సామర్థ కేంద్రాలు(జిసిసి) నెలకొల్పేందుకు ముందుకు వస్తున్నా యని పేర్కొన్నారు. ఈ అనుకూల పరిస్థితుల వల్ల ప్రతి భావంతులైన యువతకు ఉపాధి అవకాశాలు బాగా మెరుగవుతున్నాయన్నారు.

# సంక్రాంతి సందడి

## హైదరాబాద్ - విజయవాడ హైవేలపై వాహనాల రద్దీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 10:** తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి మొదలైంది. సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్ నగరవాసులు నుంచి పల్లె బాట పట్టారు. తమ తమ సొంతిళ్లల్లో కుటుంబ సభ్యులు, స్నేహితుల మధ్య పండుగను జరుపుకోవడానికి పట్నాన్ని ఖాళీ చేస్తున్నారు! బస్సులు, రైళ్లు, విమానాలు, సొంత వాహనాల్లో పండుగ కోసం సొంతూళ్లకు బయలుదేరారు. చాలామంది సొంత కార్లు, ఇతర వాహనాల్లో బయలుదేరడంతో హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై వాహనాలు బారులు తీరాయి. తెలంగాణలో శనివారం నుంచి విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించారు. దీంతో చాలామంది పిల్లలతో కలిసి కుటుంబ సభ్యులంతా శుక్రవారం రాత్రే కార్లు, ఇతర వాహనాల్లో తమ తమ గ్రామాలకు బయలుదేరారు. దీంతో వేలాది వాహనాలు ఒక్కసారిగా రోడ్డెక్కాయి, పంతంగి టోల్ గేట్ వద్ద వాహనాలు బారులు తీరాయి. ఈటోల్ ప్లాజా వద్ద విజయవాడ వైపు వెళ్లే మార్గంలో సాధారణంగా 8 టోల్ బూత్‌లు తెరిచి ఉంటాయి. సంక్రాంతి కోసం వాహనాలు బారులు తీరిన నేపథ్యంలో మరో రెండు టోల్ బూత్‌లను తెరిచారు.

# ఎన్నో అవార్డులు, మరెన్నో రివార్డులు

## సాయి కుమార్ 50 యేళ్ల ప్రస్థానం

సాయి కుమార్ అంటే అందరికీ నాలుగు సింహాల డైలాగ్ గుర్తుకు వస్తుంది. పోలీస్ స్టోరీ సినిమాతో ఇండియన్ సినిమా హిస్టరీలో సాయి కుమార్ చెరగని ముద్ర వేసుకున్నారు. 1961 జులై 27న సాయి కుమార్ జన్మించారు. తండ్రి పి.జె.శర్మ, తల్లి కృష్ణ జ్యోతి నట వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్నారు సాయి కుమార్. తల్లి కృష్ణ జ్యోతి ఒకప్పుడు కన్నడ చిత్ర రంగంలో నటిగా సుప్రసిద్ధురాలు. అలా సాయి కుమార్‌కు కన్నడ మాతృ భాష అయింది. కానీ సాయి కుమార్ మాత్రం సౌత్ ఇండస్ట్రీపై తన మార్క్ వేశారు.



సినిమాల్లోకి రాక ముందు అంటే.. సరిగ్గా 1972 అక్టోబర్ 20న తొలిసారి ముఖానికి రంగేసుకున్నారు. మయసభ నాటకంలో దుర్యోధనుడి పాత్రలో నటించారు. ఆ తర్వాత నటుడిగా వెనుదిరిగి చూసుకోలేదు. బాలనటుడిగా చిత్ర రంగ ప్రవేశం చేసిన సాయికుమార్ 'దేవుడు చేసిన పెళ్లి'తో తెరంగేట్రం చేశారు. ఆ సినిమా రిలీజ్ అయి నేటికి యాభై ఏళ్లు పూర్తయ్యాయి. ఆ తరువాత బాపు దర్శకత్వం వహించిన స్నేహం సినిమాలో మంచి నటుడిగా గుర్తింపు సంపాదించుకున్నారు. సాయి కుమార్ కెరీర్‌లో ఎన్నో మరుపు రాని హిట్ చిత్రాలున్నాయి. కన్నడ, తెలుగులో ఎన్నో ఎవర్‌గ్రీన్ చిత్రాల్లో ఆయన నటించారు. కన్నడలో పోలీస్ స్టోరీ తరువాత అగ్ని ఐపీఎస్, కుంకుమ భాగ్య, పోలీస్ స్టోరీ 2, లాకప్ డెత్, సర్కిల్ ఇన్స్పెక్టర్, సెంట్రల్ జైల్, మనే మనే రామాయణ తదితర చిత్రాలు బాక్సాఫీస్‌ని కొల్లగొట్టాయి. ఇక తెలుగులో అమ్మ రాజీనామా, కర్తవ్యం, అంతఃపురం, ఈశ్వర్ అల్లా, జగద్గురు ఆది శంకర, ఎవడు, పటాస్, పండుగ చేస్కో, భలే మంచి రోజు, సరైనోడు, సుప్రీం, చుట్టాలబ్బాయి, జనతా గారేజ్, మనలో ఒకడు, ఓం నమో వెంకటేశాయ, జైలవకుశ, రాజాది గ్రేట్, నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా, మహర్షి, ఎస్ ఆర్ కళ్యాణమండపం, దసరా, సార్, ఇలా ఎన్నెన్నో చిత్రాల్లో నటించి మంచి పేరుని సంపాదించుకున్నారు. 2006లో సామాన్యుడు చిత్రంలోని పాత్రకు ఉత్తమ విలన్‌గా నంది అవార్డు అందుకున్నారు. 2010లో ప్రస్థానం చిత్రంలో ఉత్తమ సహాయ నటుడిగా నంది అవార్డు సాధించారు. సామాన్యుడు, ప్రస్థానం, రంగ్ తరంగ్ చిత్రాలలో నటనకుగాను ఫిలిం ఫేర్ అవార్డులు కైవసం చేసుకున్నారు. ప్రస్థానం సినిమాకు టీఎస్సార్‌టీవీ 9అవార్డును అందుకున్నారు. ఇక వెండితెరపైనే కాకుండా మాంచి కిక్కిచ్చే గేమ్ షో అంటూ బుల్లితెరపై 'వావ్' అనిపించుకున్నారు సాయి కుమార్. ప్రస్తుతం సాయికుమార్ ఓ సినిమాలో నటిస్తే అది బ్లాక్ బస్టర్ ఖాయం అన్నట్టుగా మారిపోయింది. గత ఏడాది సాయి కుమార్ నటించిన కమిటీ కుర్రోళ్లు, సరిపోదా శనివారం, లక్కీ భాస్కర్ వంటి చిత్రాలు బ్లాక్ బస్టర్లుగా నిలిచాయి. ఇప్పుడు సాయి కుమార్ ఇండస్ట్రీలో అందరికీ లక్కీ హ్యాండ్ అని అనిపించు కుంటున్నారు. ప్రస్తుతం అత్యధిక డిమాండ్ ఉన్న ఆర్టిస్టుల్లో సాయి కుమార్ ముందుంటారు. నటుడిగా యాభై ఏళ్లు పూర్తి అయినా కూడా లెక్కకు మించిన ప్రాజెక్టుల్లో భాగం అవుతూ బిజీగా ఉండటం ఒక్క సాయి కుమార్‌కే చెందింది.

# 'డాకు మహారాజ్' అద్భుతంగా ఉంటుంది

వరుస ఘన విజయాలతో దూసుకుపోతున్న గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ ఈ సంక్రాంతికి డాకు మహారాజ్ చిత్రంతో అలరించనున్నారు. బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్ కథానాయికలు. సంక్రాంతి కానుకగా జనవరి 12న డాకు మహారాజ్ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో ప్రచార కార్యక్రమాలలో మరింత జోరును పెంచింది చిత్ర బృందం. ఈ క్రమంలో తాజాగా మీడియాతో ముచ్చటించిన కథానాయిక ప్రగ్యా జైస్వాల్, సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

**మీ సినీ ప్రయాణం ఎలా సాగుతోంది?** 2015లో తెలుగులో నాసినీ ప్రయాణం మొదలైంది. ఈ ప్రయాణంలో ఎందరో ప్రముఖ నటీనటులు, దర్శకులు, సాంకేతిక నిపుణులతో కలిసి పని చేసి, సినిమా గురించి ఎన్నో విషయా లు నేర్చుకున్నాను. పలు మంచి సినిమాల్లో భాగమయ్యాను. మరిన్ని మంచి సినిమాలతో అలరించడానికి ప్రయత్నిస్తున్నాను.

**అఖండ, డాకు మహారాజ్, అఖండ2.. బాలకృష్ణతో వరుస సినిమాలు చేయడం ఎలా ఉంది?** బాలకృష్ణతో వరుసగా సినిమా చేసే అవకాశం రావడం గౌరవంగా భావిస్తున్నాను. కోవిడ్ సమయంలో ఎవరూ పెద్దగా సినిమా చేయలేదు. అలాంటి సమయంలో బోయపాటి శ్రీను అఖండ కథ చెప్పి, అంత గొప్ప సినిమాలో నన్ను భాగం చేశారు. ఆ సినిమా ఘన విజయం సాధించి, నా సినీ కెరీర్‌ని మరో స్థాయికి తీసుకెళ్లింది. ఇప్పుడు డాకు మహారాజ్ లాంటి మరో మంచి సినిమాలో బాలకృష్ణ గారితో కలిసి నటించడం సంతోషంగా ఉంది. డాకు మహారాజ్ కూడా ఘన విజయం సాధిస్తుందని, ఈ చిత్రంలోని నా పాత్రను ప్రేక్షకులు ఆదరిస్తారని నమ్ముతున్నాను.

**డాకు మహారాజ్‌లో మీ పాత్ర ఎలా ఉంటుంది?** ఇందులో నేను కావేరి పాత్ర పోషించాను. నటనకు ఆస్కారమున్న మంచి పాత్ర ఇది. డీ గ్లామ రస్ రోల్ చేశాను. నేను ఇప్పటివరకు పోషించిన పాత్రలకు భిన్నంగా ఉంటుంది. కావేరి పాత్ర ను బాబీ డిజైన్ చేసిన తీరు బాగుంది. ఈ పాత్ర నాకు నటిగా ఛాలెంజింగ్‌గా అనిపించింది. కావేరి పాత్రతో పాటు ఈ సినిమాలోని ప్రతి పాత్రకు ప్రాధాన్యత ఉంటుంది.

**దర్శకుడు బాబీ గురించి?** బాబీ నాకు ఎప్పటి నుంచో తెలుసు. ఆయన దర్శకత్వంలో నటించే అవకాశం ఇంత కాలానికి వచ్చింది. బాబీ అద్భుతమైన దర్శకుడు. మంచి మనిషి. సెట్స్‌లో చాలా కూల్‌గా ఉంటారు. నటీనటులను ఒత్తిడికి గురి చేయకుండా, వారి పనిని తేలిక చేసి, మంచి నటనను రాబట్టుకుంటారు. బాబీ కథ చెప్పినప్పుడే ఇది మంచి చిత్రం అవుతుందని నమ్మాను. నేను ఊహించిన దానికంటే గొప్పగా ఈ చిత్రాన్ని రూపొందించారు. బాలకృష్ణని సినిమాలో చాలా కొత్తగా చూపించారు. విజువల్స్ కూడా అద్భుతంగా ఉంటాయి.

**బాలకృష్ణ గురించి?** బాలకృష్ణకి సినీ పరిశ్రమలో ఎంతో అనుభవం ఉన్నప్పటికీ, ఇంకా కొత్తగా నేర్చుకోవడానికి ప్రయత్నిస్తూనే ఉంటారు. తనలో తాను స్ఫూర్తి నింపుకోవడమే కాకుండా, ఇతరులలోనూ ఆ స్ఫూర్తి నింపుతూ ఉంటారు. సెట్స్‌లో బాలకృష్ణ అందరితో ఎంతో సరదాగా ఉంటారు. సినిమాకి సంబంధించిన ఎన్నో విషయాలు ఆయన నుంచి నేర్చుకోవచ్చు. ఒక్కసారి కెమెరా ముందుకు వచ్చారంటే, నటుడిగా దర్శకుడికి ఏం కావాలంటే అది నూటికి నూరు శాతం ఇస్తారు.

**సితార ఎంటర్టైన్మెంట్స్ గురించి?** తెలుగులో అగ్ర నిర్మాణ సంస్థల్లో ఒకటైన సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌లో నటించే అవకాశం రావడం ఆనందంగా ఉంది. సితారలో ప్రతిఒక్కరూ సినిమాపట్ల ఎంతోపాషన్‌తో ఉంటారు. దర్శకులను, టీంని ఎంతో నమ్ముతారు. అందరినిస్వేచ్ఛగా పని చేసుకోనిస్తారు. వంశీ తక్కువ మాట్లాడతారు.. కానీ ఎప్పుడూ మంచి సినిమాలను అందించడానికి తపిస్తూ ఉంటారు.

**తమన్ సంగీతం గురించి?** మన సినీ పరిశ్రమలో ఉన్న గొప్ప సంగీత దర్శ కులలో తమన్ ఒకరు. ముఖ్యంగా బాలకృష్ణ సినిమాల్లో ఆయన సంగీతం గొప్పగాఉంటుంది.



కథానాయిక ప్రగ్యా జైస్వాల్

# మహిళా దర్శకురాలుగా బి.జయకు గుడ్ నేమ్!

సినిమా రంగంలోని సాంకేతిక విభాగాలలో మహిళలు రాణించడం అనేది తక్కువగా చూస్తుంటాం. అందులోనూ దర్శకత్వ శాఖలో తమ ప్రతిభను చాటుకున్న వారిని వేళ్ళ మీద లెక్కించవచ్చు. అలాంటి వారిలో మొదటగా భానుమతి, విజయనిర్మల వంటి వారి పేర్లు వినిపిస్తాయి. వీరి తర్వాత దర్శకురాలిగా ప్రేక్షకుల్ని మెప్పించి, విజయవంతమైన సినిమాలు రూపొందించిన వారిలో బి.జయ పేరును ప్రముఖంగా చెప్పుకోవాలి. జర్నలిస్ట్‌గా తన కెరీర్‌ని ప్రారంభించి, కొన్ని సినిమాలకు దర్శకత్వ శాఖలో పనిచేసిన తర్వాత సూపర్ హిట్ ఫిల్మ్ వీక్లీని స్థాపించి పత్రికారంగంలో కూడా విశేష పేరు ప్రఖ్యాతులు సాధించారు. ఆ తర్వాత దర్శకురాలిగా తన ప్రయాణం మొదలుపెట్టి అద్భుతమైన విజయాలు అందుకున్నారు. జర్నలిస్ట్ నుంచి దర్శకురాలిగా ఎదిగిన బి.జయ జయంతి జనవరి 11. ఈ సందర్భంగా ఆమె జీవిత విశేషాల గురించి, తన కెరీర్‌లో సాధించిన విజయాల గురించి తెలుసుకుందాం. 1964 జనవరి 11న తూర్పుగోదావరి జిల్లా



రావులపాలెంలో జన్మించారు బి.జయ. చెన్నయ్ విశ్వవిద్యాలయంలో ఎం.ఎ.(ఇంగ్లీష్ లిటరేచర్), జర్నలిజంలో డిప్లొమా పూర్తి చేశారు. అంతేకాదు, అన్నామ్మలై విశ్వ విదాలయంలో ఎం.ఎ.(సైకాలజీ) అభ్యసించారు. చదువు పూర్తి కాగానే ఆంధ్రజ్యోతి దినపత్రికలో సినిమా జర్నలిస్ట్‌గా తన కెరీర్‌ని ప్రారంభించారు. ఆ తర్వాత ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో కూడా పనిచేశారు. ఆరోజుల్లోనే సినిమా జర్నలిస్ట్‌లలో డైనమిక్ లేడీగా పేరు తెచ్చుకున్నారు. ఏ విషయాన్నయినా నిర్మొహమాటంగా చెప్పడం ఆమెకు మొదటి నుంచీ అలవాటు. పత్రికలలో ఆమె రాసే ఆర్టికల్స్ కూడా అలాగే ఉండేవి. దాంతో అందరి దృష్టినీ ఆకర్షించారు జయ. పత్రికా రంగంలో కొన్నేళ్లపాటు కొనసాగిన తర్వాత సినిమారంగంపై ఉన్న మక్కువతో దర్శకత్వ శాఖలో చేరి కొన్ని సినిమాలకు సహాయ దర్శకురాలిగా పనిచేశారు. అదే సమయంలో ఫిల్మ్ జర్నలిస్ట్‌గా, పి.ఆర్.ఓ.గా సినిమారంగంలో మంచి పేరు తెచ్చుకుంటున్న బి.ఎ.రాజును వివాహం చేసుకున్నారు. ఈ ఇద్దరూ పూర్తిఅంకితభావంతో తమ బాధ్యతలను నిర్వర్తించేవారు. అప్పటివరకు తమకు ఉన్న అనుభవంతో 1994లో సూపర్‌హిట్ ఫిల్మ్ వీక్లీని సొంతంగా ప్రారంభించారు. తొలి సంచికతోనే సంచల నం సృష్టించి ఆరోజుల్లో ప్రముఖంగా వున్న సినీ వారపత్రికలకు పోటీగా సూపర్‌హిట్ ఫిల్మ్ వీక్లీని నిలబెట్టారు బి.ఎ.రాజు, బి.జయ దంపతులు. ఆరోజు మొదలుకొని చివరి రోజుల వరకు ఒక్క వారం కూడా పత్రిక ఆలస్యం అవకుండా మార్కెట్‌లోకి తీసుకొచ్చిన ఘనత ఆ దంపతులకు దక్కుతుంది. సినిమా రంగంతో ఎన్నో సంవత్సరాలుగా ఉన్న అనుబంధం, దర్శకత్వంపై తనకు ఉన్న ప్యాషన్ కారణంగా దర్శకత్వం వైపు జయ దృష్టిసారించారు. దానికి భర్త బి.ఎ.రాజు కూడా పూర్తి సహకారం అందించడంతో సూపర్‌హిట్ ఫ్రెండ్స్ పేరుతో చిత్ర నిర్మాణ సంస్థను ప్రారంభించి మొదటి ప్రయత్నంగా 'ప్రేమలో పావని కళ్యాణ్' చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రానికి బి.జయ దర్శకత్వ పర్యవేక్షణ చేశారు. ఆ తర్వాత 'చంటిగాడు' చిత్రంతో దర్శకురాలిగా ఇండస్ట్రీకి పరిచయం అయ్యారు. మొదటి సినిమాతోనే ఘన విజయాన్ని సొంతం చేసుకున్నారు జయ. ఈసినిమా 25 కేంద్రాల్లో శత దినోత్సవం జరుపుకుంది. ఆ తర్వాత ప్రేమికులు, గుండమ్మ మనవడు, సవాల్, లవ్‌లీ, వైశాఖం వంటి సినిమాలను రూపొందించి భానుమతి, విజయ నిర్మల తర్వాత అంతటి సక్సెస్‌ఫుల్ డైరెక్టర్‌గా పేరు తెచ్చుకున్నారు బి.జయ. బి.ఎ.రాజు, బి.జయ దంపతులకు సినిమా రంగంతో విశేష అనుబంధం ఉండేది. హీరోలు, దర్శకులు, నిర్మాతలు, టెక్నీషియన్స్ అందరికీ వీరంటే ప్రత్యేక అభిమానం. ఇక తోటి జర్నలిస్టులతో ఈ దంపతులకు ఉన్న అనుబంధం ఎంతో గొప్పది. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరినీ ఎంతో గౌరవించేవారు.

# 'బ్రహ్మా ఆనందం' నుంచి లవ్ లిరికల్ సాంగ్

మళ్లీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, మసూద వంటి సూపర్ డూపర్ హిట్ చిత్రాలతో 100% సక్సెస్ రేటుని సాధించి అందరి దృష్టిని ఆకర్షిస్తోన్న బ్యానర్ స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ నుంచి రానున్న నాలుగో సినిమా 'బ్రహ్మా ఆనందం'. హాస్య బ్రహ్మ పద్మశ్రీ అవార్డ్ గ్రహీత బ్రహ్మానందం, ఆయన కుమారుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రంలో ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హోలక్కల్ హీరోయిన్స్ నటించారు. శ్రీమతి సావిత్రి, శ్రీ ఉమేష్ కుమార్ సమర్పకులుగా డెబ్యూ డైరెక్టర్ ఆర్.వి.ఎస్.నిఖిల్ దర్శకత్వంలో రాహుల్ యాదవ్ నక్కా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. యూనిక్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమవుతోంది. 'బ్రహ్మా ఆనందం' మేకర్స్ ప్రమోషన్స్‌లో జోరు పెంచారు. అందులో భాగంగా ఈ సినిమా నుంచి 'ఆనందమాయే..' అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. శాండిల్య పీసపాటి సంగీత సారథ్యం వహిస్తోన్న ఈ పాటను శ్రీసాయి కిరణ్ రాయగా, మనీషా ఈరబత్తిని, యశ్వంత్ నాగ్ ఆలపించారు. పాటను గమనిస్తే.. ఇది క్యూట్ లవ్ సాంగ్. ఇందులో హీరోపై తన ప్రేమను హీరోయిన్ అందంగా వివరిస్తుంటే, హీరో మాత్రం తనకు డబ్బు మీదున్న ప్రేమ, అవసరాన్నిపాటగా పాడుకుంటున్నారు. ఇద్దరు భిన్నమైన మనస్తత్వాలున్న వ్యక్తులుగా హీరో, హీరోయిన్ ఆవిష్కరించే ప్రయత్నం చేశారు డైరెక్టర్ నిఖిల్. చక్కటి పదాలు, వినసొంపైన ట్యూన్‌తో



పాట హృద్యంగా హత్తుకునేలా ఉంది. వెన్నెల కిషోర్ ఫుల్ లెంగ్త్ రోల్ పోషిస్తుండగా, సంపత్, రాజీవ్ కనకాల కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి శాండిల్య పిసపాటి మ్యూజిక్ అందిస్తున్నారు. మితేష్ పర్వతనేని డీవోపీగా, ప్రణీత్ కుమార్ ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు. నటీనటులు: రాజా గౌతమ్, బ్రహ్మానందం, వెన్నెల కిషోర్, ప్రియా వడ్లమాని. ఐశ్వర్య హోలక్కల్, సంపత్, రాజీవ్ కనకాల తదితరులు. సాంకేతిక వర్గం:బ్యానర్: స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్, నిర్మాత: రాహుల్ యాదవ్ నక్కా, రచన, దర్శకత్వం: ఆర్.వి.ఎస్. నిఖిల్, సమర్పణ: శ్రీమతి. సావిత్రి, శ్రీ ఉమేష్ యాదవ్ దీవీశి: మితేష్ పర్వతనేని, సంగీతం: శాండిల్య పీసపాటి, ఎడిటర్: ప్రణీత్ కుమార్.

# 'బాపు' నుంచి మెలోడీ సాంగ్ రిలీజ్

వెర్సటైల్ యాక్టర్ బ్రహ్మాజీ లీడ్ రోల్‌లో ఒకరిగా ఆమని, బలగం సుధాకర్ రెడ్డి, ధన్య బాలకృష్ణ, మణి ఏగుర్ల, అవసరాల శ్రీనివాస్ కీలక పాత్రలు పోషిస్తున్న డార్క్‌కామెడీ డ్రామా బాపు. ఈ చిత్రానికి దయా దర్శకత్వం వహిస్తున్నారు. కామ్రేడ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ, అథీరా ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై రాజు, సిహెచ్ భాను ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఇటీవలే రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ బాపు మ్యూజికల్ జర్నీ కిక్ స్టార్ట్ చేశారు. యంగ్ హీరో ఆనంద్ దేవర కొండ అల్లో నేరేడల్లో పిల్లా సాంగ్‌ని లాంచ్ చేశారు. ఈ సందర్భంగా హీరో ఆనంద్ దేవర కొండ మాట్లాడుతూ, అల్లో నేరేడల్లో పిల్లా సాంగ్ కంపోజిషన్ బ్యూటీఫుల్ అండ్ క్యాచిగా వుంది. రామన్న వాయిస్ ఈ సాంగ్‌కి పర్ఫెక్ట్. లిరిక్స్ బ్యూటీఫుల్‌గా వున్నాయి. మణి లుక్ చాలా బావుంది. ఈ సినిమా మరో బలగం కావాలని కోరుకుంటున్నాను. టీం అందరికీ ఆల్ ది బెస్ట్ అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ ధృవన్ ఈ పాటని సోల్ ఫుల్ లవ్ మెలోడీగా కంపోజ్ చేశారు. సెన్సేషనల్ సింగర్ రామ్ మిర్యాల తన ఎనర్జిటిక్ వోకల్స్‌తో కట్టిపడేశారు. రఘురాం రాసిన లిరిక్స్ క్యాచిగా వున్నాయి. ఈ సాంగ్‌లో లీడ్ పెయిర్ కెమిస్ట్రీ బ్యూటీఫుల్‌గా వుంది. ఈ సాంగ్ ఇన్స్టంట్ హిట్‌గా నిలిచింది. బాపు నిజ జీవిత సంఘటనల స్ఫూర్తితో ఓ వ్యవసాయ కుటుంబం ఎమోషనల్ జర్నీగా వుంటుంది. ఓ కుటుంబ సభ్యుడు ఇతరుల మనుగడ కోసం తమ జీవితాన్ని త్యాగం చేయవలసి వచ్చినప్పుడు ఫ్యామిలీ డైనమిక్స్ ఎలా మారుతుందో డార్క్ కామెడీ, హ్యూమర్, ఎమోషనల్‌గా హత్తుకునే నెరేటివ్‌తో సినిమా ఉండబోతోంది.



# వేధిస్తున్న వ్యక్తిపై సైబర్ క్రైమ్‌లో కంప్లైంట్

సోషల్ మీడియా ద్వారా తనను వేధిస్తున్న వ్యక్తిపై సైబర్‌క్రైమ్‌లో కంప్లైంట్ చేసింది హీరోయిన్ నిధి అగర్వాల్. సదరు వ్యక్తి తనను చంపేస్తానంటూ సోషల్‌మీడియాలో కామెంట్స్ పంపిస్తున్నాడని కంప్లైంట్‌లో నిధిపేర్కొంది. ఈ వ్యక్తి తనతో పాటు తనకు ఇష్టమైన వారిని టార్గెట్ చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నట్లు నిధి అగర్వాల్ సైబర్ క్రైమ్ పోలీసులకు తెలిపింది. ఈ వ్యక్తి బెదిరింపుల వల్ల తాను మానసికంగా ఒత్తిడికి లోనవుతున్నానని, సదరు నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిధి అగర్వాల్ తన ఫిర్యాదులో కోరింది. ప్రస్తుతం సైబర్ క్రైమ్ పోలీసులు నిధి అగర్వాల్ కంప్లైంట్ తీసుకుని, విచారణ చేపట్టారు కెరీర్ పరంగా నిధి అగర్వాల్‌కు ఈ ఏడాది ఎంతో ప్రత్యేకమైనదిగా చెప్పుకోవచ్చు. ఆమె రెబెల్ స్టార్ ప్రభాస్ సరసన రాజా సాబ్, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ తో కలిసి హరి హర వీరమల్లు సినిమాల్లో నటిస్తోంది. ఈ రెండు చిత్రాలు త్వరలో పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి.



హీరోయిన్ నిధి అగర్వాల్

# సూపర్ హిట్ సాంగ్స్‌తో సంతృప్తికరంగా నా కెరీర్

గీత రచయితగా తన ప్రస్థానం చాలా సంతృప్తికరంగా సాగుతోందని అన్నారు ప్రముఖ లిరిసిస్ట్ కేకే(కృష్ణకాంత్). గతేడాది రాసిన పాటలన్నీ చాట్ బస్టర్స్ కావడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. తెలుగుతో పాటు తమిళ, మలయాళ డబ్బింగ్ మూవీస్‌కు మ్యూజిక్ లవర్స్ ను మెప్పించే పాటలు రాసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. రీసెంట్ ఇంటర్వ్యూలో లిరిసిస్ట్‌గా తన అనుభవాలను పాత్రికేయులతో పంచుకున్నారు కేకే. గీత రచయితగా చాలా సంతృప్తిగా ఉన్నాను. గతేడాది నాకు అద్భుతంగా గడిచింది. మంచి పాటలు రాసే అవకాశం వచ్చింది. నేను ఉద్యోగం వదులుకుని పాటల రచయితగా పేరు తెచ్చుకోవాలని వచ్చిన లక్ష్యం నెరవేరిందినే సంతృప్తి కలుగుతోంది. నేను లాస్ట్ ఇయర్ రాసిన పాటలు, డబ్బింగ్ సినిమా పాటలతో సహా ఛాట్ బస్టర్స్ అయ్యాయి. మ్యూజిక్ లవర్స్‌ను ఆకట్టుకుని వైరల్‌గా మారాయి. ఇటీవల పాన్ ఇండియా మూవీస్‌కు ఎక్కువగా పాటలు రాస్తున్నాను. పాన్ ఇండియా మూవీస్‌కు పాటలు రాయడం నాపై ఒత్తిడి పెంచడం లేదు. సలార్, రాధే శ్యామ్ లాంటి పాన్ ఇండియా మూవీస్‌కు పాటలు రాసినప్పుడు తెలుగులో రాసిన పాటను, ఇంగ్లీష్ లోకి ట్రాన్స్ లేట్ చేసి దాన్ని ఇతర భాషల లిరిక్ రైటర్స్‌కు పంపాలి. వాళ్లు అది చూసి వాళ్ల వెర్షన్‌లో రాస్తారు. పాన్‌ఇండియా మూవీస్‌వల్ల ఇదొక్కటే అదనపు వర్క్ అవుతోంది. ఒక సినిమాకు పాటలు రాయడానికి కథ మొత్తం తెలిస్తే రైటర్ కు అడ్వాంటేజ్ ఉంటుంది. నేను సింగిల్ కార్డ్ రాసిన సినిమాలు పడి పడి లేచె మనసు, సీతారామం(ఐదు పాటలు), సలార్, రాధే శ్యామ్ పాటలన్నీ సూపర్ హిట్ అయ్యాయి. సింగిల్ కార్డ్ రాసిన చిత్రాలన్నీ నాకు లిరిక్ రైటర్‌గా మంచి సంతృప్తిని అందించాయి. కేవలం పాట సందర్భం మాత్రమే కాకుండా కథ మొత్తం తెలియడం వల్ల ముందు పాటలో రాసిన పదాలను అవాయిడ్ చేసే అవకాశం లభిస్తుంది. గతేడాది నేను రాసిన పాటల్లో హాయ్ నాన్న మూవీలోని అడిగా పాట బాగా సంతృప్తిని ఇచ్చింది. సినిమాతో పాటు వివిధ మ్యూజిక్ కన్సర్ట్స్ ద్వారా ఈ పాట శ్రోతలకు బాగా చేరువయ్యింది. ఓం బీమ్ భుష్‌లోని అణువణువు పాట బాగా వైరల్ అయ్యింది. అలాగే డబ్బింగ్ మూవీ ఏఆర్‌ఎంలోని అంబరాల వీధిలోని పాటకు మంచి రెస్పాన్స్ వచ్చింది. జనక అయితే గనక సినిమాలో నా ఫేవరేట్టు నా పెళ్లామే పాట కూడా బాగా హిట్టయ్యింది. ఇలా నేను రాసిన పాటల్లో 90శాతం సక్సెస్ అవుతుండటం సంతోషంగా ఉంది.



ప్రముఖ గీత రచయిత కెకె



డింపుల్ హయాతి న్యూ లుక్

# ప్రత్యర్థి బౌలర్లకు దడ పుట్టిస్తూ..



చదువులో టాపర్.. బాస్కెట్ బాల్ ఆటలో గోల్డ్ మెడలిస్ట్.. ఇంకేముంది? పెద్దయ్యాక మంచి ఉద్యోగమైనా చేస్తుంది.. లేదంటే బాస్కెట్ బాల్ క్రీడాకారిణి అవుతుందముకున్నారంతా. కానీ అంచనాల్ని తలకిందులు వేస్తూ.. పదేళ్లకే క్రికెట్ బ్యాట్ అందుకుంది. ఈ ఆటనే శ్వాసగా భావించి దేశవాళీ పోటీలలో పరుగుల వరద పారింది.. సెలక్టర్ల దృష్టిలో పడి ఇటీవలే భారత జట్టుకు ఎంపికైంది. ఆరంగేట్ర సిరీస్‌లోనే కీలక ఆటలు ఆడి జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించింది. ఢిల్లీకి చెందిన ప్రతీకా రావల్, ప్రస్తుతం ఓపెనర్గా రాణిస్తోన్న ఈ యంగ్ ఎ భారత జట్టులో తన పదిలపరచుకుంది. బలమైన ఫుట్వర్క్, కచ్చితత్వం, భారీ షాట్లతో అలరిస్తోన్న ఈ కొత్తమ్మాయి ఎవరంటూ.. అభిమానులు నెట్టింట తెగ వెతికేస్తున్నారు. మరి, ప్రత్యర్థి బౌలర్లకు దడ పుట్టిస్తున్న ప్రతీక గురించి మరిన్ని విశేషాలు తెలుసుకుందామా..:

**దేశవాళీ పోటీలలో రాణించి..** పెద్దయ్యాక ఫలానా ఉద్యోగం చేయాలి? ఫలానా రంగంలో స్థిరపడాలి.. అని భవిష్యత్తు గురించి ఎన్నో కలలు కంటాం. ఆ కలల్ని నిజం చేసుకునేందుకు అహర్నిశలూ శ్రమిస్తాం. ఢిల్లీకి చెందిన ప్రతీకా రావల్ కూడా ఇలాగే తన భవిష్యత్తు గురించి గొప్పగా ఊహించుకుంది. పదేళ్లకే క్రికెట్ బ్యాట్ పట్టిన ఈ అమ్మాయి.. అంతర్జాతీయ టోర్నీల్లో దేశం తరపున ఆడాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే. తీవ్రమైన మార్గం పోటీని తట్టుకొని సెలెక్టర్ల దృష్టిలో పదాలంటే దేశవాళీ పోటీలలో రాణించడమొక్కటే. అందుకే పలు దేశవాళీ టోర్నీల్లో తన బ్యాటింగ్ విన్యాసాలతో అందర్నీ అబ్బురపరిచింది యంగ్ టాలెంట్. తన సొంత రాష్ట్రానికి ఆడడమే కాకుండా.. పలు మ్యాదుల్లో ఢిల్లీ రాష్ట్ర జట్టు కెప్టెన్‌గానూ వ్యవహరించింది. 'అండర్ 23 టీ20 ప్రపంచకప్'లో తమ జట్టు ఫైనల్‌కు చేర్చడంలో కీలక భూమిక పోషించింది. అంతేకాదు సీనియర్ విమెన్స్ వన్ కేప్‌లో అత్యధిక పరుగులు సాధించిన ప్రతీకకు సెలెక్టర్ల నుంచి పిలుపొచ్చింది. అంతే... తన కల సాకారమైన సంతోషంలో ఎగిరి గంతేసినంత పనిచేసి యువ క్రికెటర్, ఇటీవలే స్వదేశంలో వెసి డీస్‌తో జరిగిన సిరీస్‌కు ఎంపికైన ఆమె భారత మహిళల జట్టు తరపున 15వ ప్లేయర్‌గా అరంగేట్రం చేసింది. వైస్ కెప్టెన్ స్మృతి మందాన చేతుల మీదుగా డెబ్యూ క్యాష్ అందుకొని మురిసిపోయింది ఆల్రౌండర్.

**షఫాలీని మరిపిస్తూ..** ఈ అవకాశం వచ్చినందుకు చాలా సంతోషంగా, గర్వంగా ఉంది. ఎన్నో ఏళ్ల నిరీక్షణ ఫలించినట్లనిపిస్తోంది. ఈ టోర్నీ విజయంతో నా కెరీర్‌ను ఘనంగా ప్రారంభించాలనుకుంటున్నా. జట్టు నాకిచ్చిన ఈ అంశాలను నిలబెట్టుకుంటా.. అంటూ తొలి వేదికపై భారీ అంచనాల మధ్య మైదానంలోకి అడుగు పెట్టింది. కానీ, అంతర్జాతీయ మ్యాచ్ కదా?.. అదీ ఓపెనింగ్.. తడబడుతుందేమో? అనుకున్నా రంతా! కానీ లేడీ సెహ్వాగ్ పేరొందిన షఫాలీ వర్మ స్థానంలోనే బరిలోకి దిగిన ఆమె.. షఫాలీని మరిపించేలా తొలి మ్యాచ్‌లోనే తన




మాయాజాలాన్ని ప్రదర్శించింది. అంతర్జాతీయ క్రికెట్‌లో తన అరంగేట్రాన్ని ఘనంగా చాటింది ఢిల్లీ బ్యాట్స్ మన్.

**మెరుపు బ్యాటింగ్ తో..!** సాధారణంగా మొదటి మ్యాచ్ అనగానే ఒత్తిడికి గురయ్యారు చాలామంది. కానీ ప్రతీక అలా కాదు.. తన అద్భుత పెర్ఫార్మెన్స్ ఎన్నో మ్యాచ్‌లు ఆడిన అనుభవజ్ఞురాలిని తలపించింది. వెస్టిండీస్ బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ స్మృతితో కలిసి గొప్ప ఇన్నింగ్స్ ఆడింది ఓపెనర్. తొలి మ్యాచ్‌లో 40 పరుగులతో తొలి తృటిలో అర్ధ శతకం చేజార్చుకున్నా.. రెండో మ్యాచ్‌లో మెరుపు బ్యాటింగ్‌తో చెలరేగి అర్ధ సెంచరీ చేసింది. ఇక స్పిన్ బౌలర్గానూ సత్తా చాటి ఒక వికెట్ తీసింది. ఇలా జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన యువ క్రికెటర్. వరుసగా రెండు మ్యాచుల్లోనూ కీలక పాత్ర పోషించిన ఈ యువ ప్రతిభను మాజీ క్రికెటర్లు అభినందిస్తున్నారు. 'మహిళల క్రికెట్‌లో కొత్త స్టార్ పుట్టుకొచ్చిందం'టూ కితాబిస్తున్నారు. సాధారణంగా మొదటి మ్యాచ్ అనగానే ఒత్తిడికి గురయ్యారు చాలామంది. కానీ ప్రతీక అలా కాదు.. తన అద్భుత పెర్ఫార్మెన్స్ ఎన్నో మ్యాచ్‌లు ఆడిన అనుభవజ్ఞురాలిని తలపించింది. వెస్టిండీస్ బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ స్మృతితో కలిసి గొప్ప ఇన్నింగ్స్ ఆడింది ఓపెనర్. తొలి మ్యాచ్‌లో 40 పరుగులతో తొలి తృటిలో అర్ధ శతకం చేజార్చు కున్నా.. రెండో మ్యాచ్‌లో మెరుపు బ్యాటింగ్‌తో చెలరేగి అర్ధ సెంచరీ చేసింది. ఇక స్పిన్ బౌలర్గానూ సత్తా చాటి ఒక వికెట్ తీసింది. ఇలా జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన యువ క్రికెటర్.

వరుసగా రెండు మ్యాచుల్లోనూ కీలక పాత్ర పోషించిన ఈ యువ ప్రతిభను మాజీ క్రికెటర్లు అభినందిస్తు న్నారు. 'మహిళల క్రికెట్‌లో కొత్త స్టార్ పుట్టుకొచ్చిం దం'టూ కితాబి స్తున్నారు. ప్రతీక క్రికెటర్ కావడానికి కారణం ఆమె తండ్రి ప్రదీప్ రావల్. ఆయన సర్టిఫైడ్ లెవెల్2 అంపైర్. ఢిల్లీ క్రికెట్ అసోసియేషన్ నిర్వహించే మ్యాచ్‌లకు అంపైరింగ్ చేస్తారు. తన కూతురిని క్రికెటర్‌గా చూడాలని ఆశపడ్డారాయన. అందుకే చిన్న తనంలో ప్రతీకను తనతో పాటు స్టేడియానికి తీసు కెళ్లేవారు. అలా తనకు తెలియకుండానే ఆమెకు క్రికెట్పై ఇష్టం పెరిగింది. అప్పటివరకూ బాస్కెట్ బాల్ క్రీడాకారిణిగా రాణిస్తూ.. జాతీయ క్రీడల్లో బంగారు పతకం గెలుపొందిన ప్రతీకకు తన తండ్రి క్రికెట్ బ్యాట్ కొనిచ్చారు. క్రికెట్ కోచింగ్ అధిక ఖర్చుతో కూడుకున్న దని తెలిసినా వెనకాడలేదా యన. ఇలా తన తండ్రి ప్రోత్సాహంతో స్థానిక క్రికెట్ అకాడమీలో శిక్షణ తీసుకున్న ప్రతీక.. తక్కువ సమ యంలోనే క్రికెట్ మెలకువలు ఒంటబట్టించుకుంది. తండ్రి కష్టాన్ని వృథా. చేయకూడదనే సంకల్పం ఆమె ఆటపై మరింత శ్రద్ధ పెట్టేలా చేసింది. ఇక శిక్షణలో భాగంగా అబ్బాయిలతో పోటీపడి మరీ బౌండరీలు కొడుతూ 'ది బెస్ట్ స్టూడెంట్' అనిపించుకుంది. ఇలా ఓవైపు క్రికెటర్‌గా రాటుదేలుతూనే.. మరోవైపు చదువు పైనా దృష్టి పెట్టింది ప్రతీక ఇంటర్‌లో 92.5 శాతం మార్కులు తెచ్చుకొన్న ఈ డ్యాషింగ్ ఓపెనర్.. ఢిల్లీ యూనిర్శిటీలో సైకాలజీ కోర్సు పూర్తి చేసింది. □

## తిరుప్పావై

### 28వ పాశురము



కఱవైగళ్ పిన్ షెస్టు కానమ్
శేరుండోమ్,
అఱివొంజుమిల్లాత ఆయ్క్కులత్తు,
ఉన్తన్నై,
ప్పిఱ పెఱున్దనై పుణ్ణియమ్
యాముడై యోమ్,
కుఱైవొన్లు మిల్లాద గోవిందా!
ఉన్దన్నోడు
ఊఱవేల్ నమక్కు ఇంగు ఒళిక్క
ఒళియాదు,
అఱియాద పిళ్ళైగళోం
అన్బినాల్, ఉన్దన్నై
శిఱు పేరళైత్తనవుమ్ శీఱి
యరుళాదే,
ఇఱైవా నీ తారాయ్ పఱై యేలో
రెమ్బావాయ్

పశువులను అడవిలోనికి తీసుకెళ్ళి వాటిని మేపి మా పోషణ చేసుకొను గోపకులములో పుట్టినవారము. కృష్ణుడు మాతో పెరగటమే మేము చేసుకొన్న పుణ్యము నీతో సంబంధము పోగొట్టుకో జాలము. ఓ గోవిందా అని స్వామియని ప్రేమతో నిన్ను చిన్నచిన్న పేర్లతో పిలుస్తున్నందుకు మాపై కోపగించుకోకు, లోక మర్యాద తెలియని పిల్లలము. 'పర' యను వాయిద్యమును మాకు ఇమ్ము అనుచు గోపికలు కృష్ణుణ్ణి అడుగుతున్నారు. ఫలం: అరిషడ్ వర్గాలను నాశనం చేయడం"

## చాడీలు వద్దు !



ఎంత ప్రాణ స్నేహితులైనా.. అప్పుడప్పుడూ వారి మధ్యా చిన్న చిన్న అపార్థాలు చోటుచేసు కుంటాయి. అయితే ఈ క్రమంలో కొంతమంది ఈ గొడవలు గురించి ఇతర స్నేహితులతో పంచు కోవడం, వారి గురించి నెగెటివ్‌గా చెప్పడం, లేనిపోని చాడీలు చెప్పడం.. వంటివి చేస్తుంటారు. గోటితో పోయేదాన్ని గొడ్డలిదాకా తెచ్చుకోవడమంటే ఇదే అంటున్నారు నిపుణులు. దీనివల్ల మీ గురించి, మీ స్నేహం గురించి అవతలి వారికి నెగెటివ్ అభిప్రాయం ఏర్పడుతుంది. అలాగే మీ ప్రాణ స్నేహితురాలికీ మీపై ఉన్న సదభిప్రాయం దెబ్బతింటుంది. ఫలితంగా గొడవలు మరింత పెద్దవవుతాయి. మీ మధ్య స్నేహబంధమూ సన్నగిల్లుతుంది. ఇన్ని సమస్యలు కొనితెచ్చు కోవడం కంటే ఓపికతో మీరిద్దరే గొడవల్ని సామరస్యంగా పరిష్కరించుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. తద్వారా మీ స్నేహబంధమూ మరింత దృఢమవుతుందని చెబుతున్నారు. □

# శారీనే స్టయిల్ మారింది !



ఇదీ శారీనే కొంచెం స్టయిల్ మారిందంతే . సౌకర్యంగా ఉండే ఫ్యాషనబుల్ డ్రెస్సుల కోసం నవతరం ఎప్పుడూ వెతుకుతుంటుంది. అలాగని సంప్రదాయాన్ని వదిలిపెట్టదు. ఈ విషయాలపై స్పష్టత ఉన్న డిజైనర్లు చీరను ఎన్ని హంగులుగా తీర్చిదిద్దుతున్నారో చూడాల్సిందే! డ్రెస్‌ను పోలి ఉండేలా.. శారీ అనిపించేలా ఇండోవెస్ట్రన్ లుక్‌తో ఆకట్టుకునేలా యంగ్‌స్టర్స్ ఆలోచనలకు తగినట్టుగా డిజైన్ చేస్తున్నారు. అన్ని రకాల ఫ్యాబ్రిక్.. కాటన్, సిల్క్, చందేరీ.. ఏ ఫ్యాషన్ శారీ అయినా ఈ డిజైన్‌కు వాడచ్చు. పల్లూను కుర్తా స్టైల్ ధరించి, నడుము భాగంలో బెల్ట్‌సెట్ చేస్తే మరో శారీ స్టైల్ మీ సొంతం అవుతుంది.













## ఆరోగ్య భాగ్యం

# ప్రోస్టేట్ టి.బి -2



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

వ్యాధి నిర్ధారణ : ఛాతీ ఎక్స్ రే, మూత్రపరీక్ష, కల్చర్ టెస్ట్, చర్మ పరీక్ష,కిడ్నీటెస్ట్, ఇంట్రావీనస్న యూరోగ్రామ్, ట్రాన్స్ రెక్టల్ అట్రాసోనోగ్రామ్, ప్రోస్టేట్ బయాప్సీ, యురెత్రోస్కోపీ వంటి పరీక్షల ద్వారా వ్యాధి నిర్ధారణ చేయవచ్చు.

జాగ్రత్తలు : స్త్రీలలో జననేంద్రియాల టి.బి. సర్విసైటిస్ యూరత్రెటిస్ వున్నప్పుడు వారిని కలిసిన మగవాళ్లల్లో యురెత్రల్ టి.బి. వస్తుంది. వీరి వీర్యంలో టి.బి. బాసిల్లె ఉంటుంది. కిడ్నీ, బ్లాడర్ డామేజ్ అయిన తర్వాత అల్సర్ తయారై ఫిస్టులా స్టిక్చర్ తయారవుతుంది.కాబట్టి ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. పడుకునే ముందు నద్రపదార్థాల్ని తక్కువగా తీసుకోవాలి. కాఫీ, టీ, ఆల్కహాల్ తీసుకోవడం తగ్గంచాలి. క్రొవ్వు తక్కువున్న ఆహారాని తీసుకోవాలి. ఆహారంలో భాగంగా క్యాబేజి, కాలీఫవర్, బ్రకోలీ వంటి కూరగాయల్ని తీసుకోవడం స్ట్రాబెర్రీస్, బ్లాక్ బెర్రీస్, టమోటాలు, ఆరెంజెస్, ఎండు ద్రాక్ష దానిమ్మ, నిమ్మ, నారింజ, గుమ్మడి వంటి ఆంటీ ఆక్సిడెంట్స్ ఉన్న పండ్లని తీసుకోవాలి. ఇవేగాకుండా బ్రౌన్‌రైస్, ఓట్స్, క్వినోవా, బీన్స్, వాల్‌నట్స్ వంటివి తీసుకోవాలి. పాల ఉత్పత్తులు, రెడ్‌మీట్ తక్కువగా తీసుకోవాలి. విటమిన్ డి ఉన్న ఆహార పదార్థాల్ని తీసుకోవాలి. ఆంటీ ట్యూబర్క్యులార్ చికిత్స 18-24 నెలలపాటు తీసుకోవాల్సి ఉంటుంది. అవసరమైతే శస్త్రచికిత్స చేసుకోవాల్సి ఉంటుంది. కాంప్లికేషన్స్ ఏర్పడకుండా సకాలంలో వ్యాధిని గుర్తించి తగిన .జాగ్రత్తలు చికిత్స తీసుకోవాలి.



హోమియో చికిత్స, ఆర్స్

ఆల్బ్ : మూత్రంలో రక్తం, చీము పోవడం, మూత్రం కొద్దిగా, మంటతో అప్రయత్నంగా పోతుంది మూత్ర విసర్జనానంతరం పొట్టలో నీరసంగా ఉండే వారికిది మంచి మందు.

లైకోపోడియం : మూత్రం కొద్దిగా చుక్కలు చుక్కలుగా బాధతో పోవడం నడుంనొప్పి, నపుంసకత్వం, ప్రోస్టేట్ గ్రంథి వాచి పెద్దదవడం, మూత్రంలో రక్తం పోవడం, మూత్రకోశంలో వాపు రావడం వంటి లక్షణాలున్న వారికిది మంచి మందు.


తూజా : గజ్జల్లో లింప్ గ్రంథులు వాయడం, మూత్ర నాళంలో మంట దురద ఉండడం, ప్రోస్టేట్ గ్రంథి నుంచి స్రావం రావడం నపుంస కత్వం దగ్గు, ఉబ్బసం ఉండే వారికిది మంచి మందు సెబాల్ సెర్యులేటా ప్రోస్టేట్ టి.బి.కిది మంచి మందు దీన్ని మదర్ టించర్ రూపంలో వాడుకోవచ్చు. ఇవేగాక స్టాఫిశాగ్రియా కోనియం, క్లెమటిస్, ఛిమఫిలా మందుల్ని లక్షణాల్ని బట్టి వైద్య పర్యవేక్షణలో వాడుకోవచ్చు. □

# చర్మ సంరక్షణ జాగ్రత్తలు !




చర్మ సంరక్షణ విషయం లో మనం ఓ రకంగా అదృష్టవంతులమే అని చెప్పు కోవాలి. ఎందుకంటే ఫుడ్ అలర్జీకి సంబంధించిన దీర్ఘకాలిక సమస్యలు ఇక్కడి వారిలో ఉండవు. అయితే కొద్దిమందికి మాత్రమే ఈ సమస్యలు ఎదురవుతుంటాయి. ఈ సమయంలో చర్మంలో కూడా చాలా మార్పులు కనిపిస్తుంటాయి. ఈ క్రమంలో చర్మం రఫ్‌గా తయారవుతున్నా.. డల్‌గా కనిపిస్తున్నా ఓ సారి వైద్య నిపుణులను సంప్రదించి అలర్జీ టెస్ట్ చేయించుకోవడం అవసరం. దీంతో పాటు చర్మం సంరక్షణకు సంబంధించి కూడా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

- మన శరీరానికి సరిపడే ఆహారం మాత్రమే తీసుకోవాలి. అదే మన ఆరోగ్య నికి మంచిది. ప్రత్యేకించి జంక్ ఫుడ్స్ డెయిరీ ప్రొడక్ట్స్ తినే విషయంలో జాగ్రత్తగా ఉండాలి. రోజుకు కనీసం 2 లీటర్ల నీళ్లు తాగడం తప్పనిసరి.
- ఏ కాలమైనా సరే - బయటికి వెళ్లేటప్పుడు చర్మానికి సన్‌స్క్రీన్ రాసుకోవాలి.
- అదే విధంగా అవసరాన్ని బట్టి డెర్మటాలజిస్ట్ సలహా మేరకు సి-విటమిన్ అధికంగా లభించే సీరంను రోజూ చర్మానికి రాసుకోవాలి. ఇది చర్మ సంరక్షణకు ఎంతగానో ఉపకరిస్తుంది.
- చర్మంలో తేమ స్థాయిలు తగ్గకుండా ఉండేందుకు మాయిశ్చరైజర్ రాసుకోవాలి. ప్రత్యేకించి మెడ భాగంలో, కళ్ల కింద మాయిశ్చరైజర్‌తో మృదువుగా మర్దన చేసుకోవాలి.
- రోజుకు రెండుసార్లు శుభ్రమైన నీటితో ఫేస్ వాష్ చేసుకోవాలి. ముఖం కడుక్కునేటప్పుడు చేతులతో మరీ గట్టిగా రుద్దకూడదు. ఎందుకంటే ఇలా చేస్తే చర్మం పొడిబారిపోయే ప్రమాదముంది.
- మచ్చలు, మొటిమలు ఏర్పడితే వాటిని గిల్లకూడదు. అలా చేస్తే ఆ ప్రాంతం మరింత అందవిహీనంగా తయారవుతుంది. □



## రంగ వల్లిక





- సుధారాణి
మలక్‌పేట

17 చుక్కలు 3 వరుసలు ఇటు అటు వదిలి 3 వరకు

- టి.య్. దమయంతి
సనత్‌నగర్

24 చుక్కలు
8 వచ్చేవరకు
సరిచుక్కలు







ఎం.సాయిజయంతిరెడ్డి
శ్రీపురం నెల్లూరుజిల్లా

15 చుక్కలు 3 వరుసలు, 3 వచ్చేవరకు సరిచుక్కలు

# బలహీనంగా టీమిండియా

## వేధిస్తున్న బౌలర్ల కొరత

### ఎడమ చేతి పేసర్ లేకపోవడం, స్పిన్ విభాగంలోనూ లోటు



**న్యూఢిల్లీ:** భారత జట్టు ఇటీవల కాలంలో ఎప్పుడూ లేనంతగా బలహీనంగా కనబడుతోంది. ముఖ్యంగా న్యూజిలాండ్‌తో పాటు, పదేండ్ల తర్వాత బోర్డర్ గవా స్కర్ ట్రోఫీని ఆస్ట్రేలియాకు అప్పగించిన సిరీస్‌లలో ఓటములకు బ్యాటింగ్ వైఫల్యమే అని చెబుతున్నప్పటికీ, బుమ్రాను మినహాయిస్తే ప్రత్యర్థి బ్యాటర్లను బెంబేలెత్తించిన, కనీసం భయపెట్టిన బౌలర్ లేకపోవడంవిశేషం. ఆసీస్‌తో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇది కొట్టొచ్చినట్టు కనిపించింది. బ్యాటింగ్‌లో ఎంతోమంది మెరికల్లాంటి ఆటగాళ్లు వస్తున్నా, బౌలింగ్‌లో మాత్రం ఆలోటు స్పష్టంగా కనిపిస్తోంది. గత దశాబ్ద కాలంలో బుమ్రా, షమీ వంటి బౌలర్ల పుణ్యమా అని ఆ వేదన కాస్త తగ్గినా వీరిలో ఎవరు లేకపోయినా ఫలితాలు జట్టుకు అనుకూలంగా రావడం లేదు. ఆసీస్‌తో బుమ్రా ఒక్కడే ఐదు మ్యాచ్‌లలో 32 వికెట్లు తీస్తే, సిరాజ్, ప్రసిధ్, ఆకాశ్, హర్షిత్ కలిసి తీసింది 35 వికెట్లు. జట్టుకు అవసరమున్న ప్రతిసారీ బుమ్రా వికెట్లు పడగొట్టి భారత్‌ను పోటీలోకి తెచ్చాడు. అయితే అతడికి సహకారం అందించే బౌలర్లే కరువయ్యారు. గత రెండు సిరీస్‌లలో బుమ్రాకు అండగా షమీ కంగారూలను బెంబేలెత్తించాడు. ఇప్పటి వరకూ 36 మ్యాచ్‌లాడిన సిరాజ్, ఇప్పటికీ గేమ్ ఛేంజర్ కాలేకపోతున్నాడు. బుమ్రా లేకుంటే అతడి మీద ఆధారపడొచ్చన్న నమ్మకాన్ని జట్టుకు ఇవ్వలేకపోతున్నాడు. సిడ్నీ టెస్టులో ఆడిన ప్రసిధ్, తరుచూ గాయాలబారిన పడుతూ జట్టులోకి వస్తూ పోతున్నా ఇప్పటికీ అతడు నిలకడగా రాణించలేక పోతున్నాడు. ఆకాశ్, ముకేశ్, హర్షిత్ వంటి బౌలర్లకు అంతర్జాతీయ అనుభవం తక్కువ.

అలాగే చాలాకాలంగా భారత్‌ను వేధిస్తున్న మరో సమస్య ఎడమ చేతి వాటం పేసర్ లేకపోవడం. అర్ష్‌దీప్ సింగ్ రూపంలో టీ20లలో ఆ కొరత కాస్త తీరినప్పటికీ అతడు ఇంకా వన్డే, టెస్టులలో నిరూపించుకోలేదు. టెస్టులలో అరంగేట్రమే చేయలేదు. యశ్ దయాల్ రూపంలో ఓ ఆప్షన్ ఉన్నప్పటికీ దేశవాళీలో అతడి ప్రదర్శన అద్భుతం అనిపించేంతగానైతే లేదు. ఐపిఎల్‌లో లక్నో సూపర్ జెయింట్స్ తరఫున అదరగొట్టి బంతిని విసరడంలో కొత్త రికార్డులు నెలకొల్పిన మయాంక్ యాదవ్ ఆశలు కల్పిస్తున్నాడు. కానీ అతడు ఏ మేరకు ఫిట్‌నెస్‌ను కాపాడుకుంటాడనేది వేచి చూడాలి. అవేశ్ ఖాన్, ముఖేష్ చౌదరి, మోహ్సిన్ ఖాన్, ఉమ్రాన్ మాలిక్ వంటి యువ బౌలర్లను సానబెట్టి వారికి తరుచుగా అవకాశాలు ఇవ్వాలి.

ఎవరో ఒకరి మీద ఆధారపడకుండా బెంచ్‌ను పటిష్టంగా తయారుచేసుకుంటే విదేశీ పిచ్‌లపై ప్రధాన బౌలర్లు లేనప్పటికీ సిరీస్‌లు గెలవడం పెద్ద కష్టమేం కాదు. పేస్‌తో పాటు భారత్ బౌలింగ్‌కు ప్రధాన ఆయుధమైన స్పిన్ విభాగంలోనూ లోటు కనిపిస్తోంది. అశ్విన్ రిటైర్మెంట్‌తో ఆ స్థాయిలో ప్రత్యర్థులను తిప్పలుపెట్టే స్పిన్నర్ భారత్‌కు కరువయ్యాడు. రవీంద్ర జడేజా సైతం కెరీర్ చరమాంకంలోనే ఉన్నాడు. వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్ రూపంలో స్పిన్ ఆల్‌రౌండర్లు కనిపిస్తుండటం సానుకూలాంశం అయినప్పటికీ దేశవాళీల్లో రాణిస్తున్న తనుష్ కొటియాన్ వంటి స్పిన్నర్లను తీర్చిదిద్దడం ఆవశ్యకం.



## మహిళల తొలి వన్డేలో.. టీమిండియా గెలుపు

### 6 వికెట్ల తేడాతో ఐర్లాండ్ ఓటమి

**న్యూఢిల్లీ:** మహిళల తొలి వన్డేలో ఐర్లాండ్‌పై భారత్ విజయం సాధించింది. మూడు మ్యాచ్‌ల ద్వైపాక్షిక వన్డే సిరీస్ కోసం ఐర్లాండ్ మహిళా జట్టు తొలిసారి భారత్‌లో పర్యటిస్తోంది. సిరీస్‌లో భాగంగా రాజ్‌కోట్ వేదికగా శుక్రవారం తొలి వన్డే జరిగింది. ఈ మ్యాచ్లో భారత్ 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 238 పరుగులు చేసింది. ఓపెనర్ (కెప్టెన్) గాబీ లెవిస్ 129 బంతుల్లో 92 పరుగులు, 15 ఫోర్లు రొటికట ఎనిమిది పరుగుల తేడాతో సెంచరీ మిస్ చేసుకోగా, మిడిలార్డర్ బ్యాటర్ లియా పాల్ 73 బంతుల్లో 59 పరుగులు, 7 ఫోర్లు చేసి అర్ధ సెంచరీతో రాణించింది. ఆఖర్లో అర్లీన్ కెల్లీ 25 బంతుల్లో 28 పరుగులు, 4 ఫోర్లతో మెరుపు ఇన్నింగ్స్ ఆడటంతో ఐర్లాండ్ గౌరవప్రదప్రమైన స్కోర్ చేయగలిగింది. ఐర్లాండ్ ఇన్నింగ్స్‌లో వీరు మినహా ఎవరూ చెప్పుకోదగ్గ స్కోర్లు చేయలేదు. వికెట్ కీపర్ కౌల్టర్ రెయిలీ 15 పరుగులతో అజేయంగా నిలువగా, సారా ఫోర్బ్స్ 9 పరుగులు, ఉనారేమండ్ హోయ్ 5 పరుగులు, ఓర్లా ప్రెండర్‌గాస్ట్ 9 పరుగులు, లారా డెలానీ 0తో విఫలమయ్యారు. భారత బౌలరల్లో ప్రియా మిశ్రా రెండు వికెట్లు పడగొట్టగా, దీప్తి శర్మ, సయానీ సత్‌ఘరే, టిటాస్ సాధు తలో వికెట్ దక్కించుకున్నారు. ఇక 239 పరుగుల నామమాత్రపు లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన భారత్, 34.3 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి ఆడుతూ పాడుతూ విజయం సాధించింది. ఓపెనర్ స్మృతి మంధన 29 బంతుల్లో 41 పరుగులు, 6 ఫోర్లు, ఒక సిక్స్‌తో మెరుపు ఇన్నింగ్స్ ఆడి టీమిండియా గెలుపుకు పునాదివేసింది. మరో ఓపెనర్ ప్రతీక రావల్ 96 బంతుల్లో 89 పరుగులు, 10 ఫోర్లు, ఒక సిక్స్ చేసి టీమిండియాను లక్ష్యానికి దగ్గర చేసింది. ఆఖర్లో తేజల్ హసబ్నిస్ 46 బంతుల్లో 9 ఫోర్ల సహాయంతో 53 పరుగులు చేసి అజేయంగా మెరుపు అర్ధ శతకం సాధించి టీమిండియాను విజయతీరాలకు చేర్చింది. భారత్ ఇన్నింగ్స్‌లో హర్లీన్ డియోల్ 32 బంతుల్లో 20 పరుగులు, జెమీమా రోడ్రిగెజ్ 6 బంతుల్లో 9 పరుగులు, రిచా ఘోష్ 2 బంతుల్లో 8 పరుగులో నాటౌట్‌గా భారత్ విజయంలో తమ వంతు పాత్ర పోషించారు. ఐర్లాండ్ బౌలర్లలో అమీ మగూర్ 3 వికెట్లు పడగొట్టగా, ప్రియ సర్జంట్ ఓ వికెట్ దక్కించుకుంది. ఈ మ్యాచ్‌లో ఐర్లాండ్ ప్లేయర్ ఓర్లా ప్రెండర్‌గాస్ట్ మూడు క్యాచ్‌లు పట్టింది. ఈ గెలుపుతో భారత్ మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది.

## వరల్డ్ బ్యాడ్మింటన్ టోర్నీలో.. సాత్విక్, చిరాగ్ జోడీ జోరు

**న్యూఢిల్లీ:** మలేసియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-1000 బ్యాడ్మింటన్ టోర్నీ పురుషుల డబుల్స్ విభాగంలో భారత్‌కు చెందిన సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జోడీకి కొత్త సీజన్‌లో శుభారంభం లభించింది. ఈ టోర్నమెంట్‌లో ఈ భారత్ ద్వయం తమ జోరును కొనసాగిస్తోంది. కౌలాలంపూర్‌లో జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్లో గత ఏడాది రన్నరప్ సాత్విక్-చిరాగ్ ద్వయం 21-15, 21-15తో మలేసియాకు చెందిన నూర్ మొహమ్మద్ అజ్రియాన్-టాన్ వీ కియోంగ్ జోడీపై గెలిచింది. 43 నిమిషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో రెండు గేముల్లో భారత జంట స్పష్టమైన ఆధిపత్యం కనబరిచింది.

ఇక మహిళల డబుల్స్‌లో భారత కథముగిసింది. ప్రిక్వార్టర్ ఫైనల్లో పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ ద్వయం 21-15, 19-21, 19-21తో చైనాకు చెందిన జియా యీ ఫాన్-జాంగ్ షు జియాన్ జోడీ చేతిలో పోరాడి ఓడిపోయింది. కాగా మిక్స్‌డ్ డబుల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్స్‌లో భారత్ ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో జంట 13-21, 20-22తో చైనాకు చెందిన చెంగ్ జింగ్-జాంగ్ చి ద్వయం చేతిలో, మరో భారత్‌కుచెందినజంట సతీశ్ కరుణాకరన్-ఆద్యా వరియత్ 10-21, 17-21తో మలేసియాకు చెందిన సూన్ హువార్ గో-షెవోన్ జెమీలాయ్ జోడీ చేతిలో పరాజయం చవిచూశాయి. కాగా సింగిల్స్ విభాగంలోనూ భారత పోరాటం ముగిసింది. పురుషుల సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో ప్రణయ్ 8-21, 21-15, 21-23తో చైనాకు చెందిన లీ షి ఫెంగ్ చేతిలో ఓటమి పాలయ్యాడు.

## తొలి మ్యాచ్‌లో సన్ రైజర్స్ చిత్తు

### 97 పరుగుల తేడాతో ఎంఐ కేఫ్ టౌన్ గెలుపు



**న్యూఢిల్లీ:** సౌతాఫ్రికా టి20 లీగ్-2025ను డిఫెండింగ్ ఛాంపియన్స్ సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ ఘోర ఓటమితో ఆరంభించింది. సెయింట్ జార్జ్ పార్క్ వేదికగా ఎంఐ కేప్ టౌన్‌తో జరిగిన మ్యాచ్‌లో 97 పరుగుల తేడాతో సన్ రైజర్స్ పరాజయం పాలైంది. 175 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన సన్ రైజర్స్ ఈస్టర్న్ కేఫ్ ఎంఐ బౌలర్ల ధాటికి 15 ఓవర్లలో కేవలం 77 పరుగులకే కుప్పకూలింది. ఎంఐ ఆల్ రౌండర్ డెలానో పోట్‌గిటర్ 5 వికెట్లతో ఈస్టర్న్ కేప్ పతనాన్ని శాసించాడు. ఈ మ్యాచ్‌లో 3 ఓవర్లు బౌలింగ్ చేసిన పోట్‌గిటర్ కేవలం 10 పరుగులు మాత్రమే ఇచ్చి 5 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. అతడితో పాటు ట్రెంట్ బౌల్ట్ రెండు, లిండే, ఒమర్జాయ్ తలా వికెట్ సాధించారు. సన్ రైజర్స్ బ్యాటర్లలో కెప్టెన్ ఐడెన్ మార్క్రమ్ 19 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలవగా, మిగితా బ్యాటర్లంతా పూర్తిగా తేలిపోయారు. అంతకుముందు టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఎంఐ కేప్టౌన్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. మొదటి ఓవర్లోనే సన్ రైజర్స్ పేసర్ మార్కో జానెసన్, రీజా హెండ్రిక్స్‌ను ఔట్ చేసిన కేప్‌టౌన్ జట్టుకు బిగ్ షాకిచ్చాడు. ఆ తర్వాత రాస్సీ వాన్ డెర్ డస్సెన్ 16 పరుగులు, కానర్ ఎస్టెరీహుజెన్ 22 పరుగులు చేసి ఎంఐ ఇన్నింగ్స్ చక్కదిద్దే ప్రయత్నం చేశారు. అయితే వీరిద్దరూ వరుస క్రమంలో ఔట్ కావడంతో కేప్టౌన్ జట్టు మళ్లీ కష్టాల్లో పడింది. ఈ సమయంలో క్రీజులోకి వచ్చిన యువ ఆటగాడు డెవాల్డ్ బ్రెవిస్ విధ్వంసం సృష్టించాడు. సన్ రైజర్స్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. మైదానం నలుమూలల బౌండరీల వర్షం కురిపించాడు. కేవలం 29 బంతులు మాత్రమే ఎదుర్కొన్న జూనియర్ ఏబీడీ 2 ఫోర్లు, 6 సిక్సర్లతో 57 పరుగులు చేసి ఔటయ్యాడు. అతడితో పాటు, పోట్‌గిటర్ ఆఖరిలో 12 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్సర్‌తో 25 పరుగులు చేసి మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. సన్ రైజర్స్ బౌలర్లలో మార్కో జానెసన్, గ్లీసన్ తలా రెండు వికెట్లు సాధించగా, బేయర్స్ స్వాన్‌పోయెల్, లైమ్ డాసన్, హర్మర్ తలా వికెట్ సాధించారు.

## ఖోఖో వరల్డ్ కప్‌కు భారత్ జట్లు ఖరారు

**న్యూఢిల్లీ:** తొలిసారిగా నిర్వహిస్తున్న ప్రపంచ కప్ ఖోఖో టోర్నమెంట్‌కు భారత్ జట్లను ఎంపిక చేశారు. ప్రపంచ కప్‌లో పాల్గొనే మహిళా, పురుష జట్లకు సంబంధించి క్రీడాకారులను ఖరారు చేస్తూ భారత్ ఖోఖో సమాఖ్య నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు వీటికి సంబంధించి ఖోఖో సమాఖ్య మహిళ, పురుష జట్ల వివరాలను ప్రకటించింది. ఖోఖో భారత్ మహిళా జట్టుకు ప్రియాంక ఇంగ్లే కెప్టెన్‌గా వ్యవహరించనుండగా, పురుషుల జట్టుకు ప్రతీక వాయకర్ నాయకత్వం వహించనున్నాడు. ప్రియాంక బృందానికి సుమిత్ భాటియా, ప్రతీక్ జట్టుకు అశ్వని కుమార్ ప్రధాన కోచ్‌లుగా మార్గదర్శనం చేస్తారు. కాగా ప్రపంచ కప్‌లో పాల్గొనే భారత పురుషుల జట్టులో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పోతిరెడ్డిశివారెడ్డికి అవకాశం లభించింది. ప్రకాశం జిల్లా ఈదర గ్రామానికిచెందిన 26 ఏళ్ల శివారెడ్డి అల్టిమేట్ ఖోఖో లీగ్‌లో ముంబై ఖిలాడీస్, గుజరాత్ జెయింట్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. ఇక ఖోఖో ప్రపంచ కప్ మ్యాచ్‌లను ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో, గ్రేటర్ నోయిడా స్టేడియంలో ఈ నెల 13 నుంచి 19వ తేదీ వరకు నిర్వహిస్తారు.

# బ్యాంకులదే బాధ్యత.. సుప్రీం హెచ్చరిక

**ముంబై, జనవరి 10:** అనధికార లావాదేవీలను గుర్తించడానికి, వాటిని నిరోధించడానికి బ్యాంకులు సాంకేతిక సామర్థ్యాలను గుర్తించాలని గువాహటి హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు ఇటీవల సమర్థించింది. థర్డ్ పార్టీ యాప్స్, టూల్స్ ఉల్లంఘనల వల్ల అనధికార లావాదేవీలను బ్యాంకులే కట్టడి చేయాలని తేల్చి చెప్పింది. ఈ విషయంలో నిబంధనల ప్రకారం నడుచుకున్న వినియోగదారులపై ఎలాంటి భారం మోపకూడదని, పూర్తి బాధ్యత బ్యాంకులదేనని ఆర్బీఐ మార్గదర్శకాలను ఉటంకించింది. తన ఖాతాలో మోసపూరిత లావాదేవీలు జరిగినట్లు నివేదించిన భౌమిక్ అనే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వినియోగదారుడికి రూ.94,204,80 తిరిగి చెల్లించాలని భారత సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు ఇచ్చింది. పల్లట్ బౌమిక్ అనే ఎస్ఐ కస్టమర్ ఆన్‌లైన్‌లో ఓ వస్తువు కొనుగోలు చేశాడు. అది డెలివరీ అయ్యాక తనకు కొన్ని కారణాల వల్ల ప్రోడక్ట్ రిటర్న్ పెట్టాడు. రిటర్న్ ప్రాసెస్ పూర్తవ్వడానికి, తన సిమెంట్ రిటర్న్ చేయడానికి కొన్ని వివరాలు చెప్పాలంటూ కస్టమర్ సర్వీస్‌గా నటిస్తూ భౌమిక్కు ఒక వ్యక్తి నుండి కాల్ వచ్చింది. అతను అనధికార లావాదేవీలను సులభతరం చేసే మొబైల్ యాప్(మొబిల్ యాప్)ను డౌన్‌లోడ్ చేయమని ఆదేశించాడు. కానీ తాను ఎలాంటి నగదు చెప్పాడు. దీనికి సంబంధించి 24 గంటల్లోనే బ్యాంకుకు సమాచారం అందించాడు. కానీ బ్యాంకు రీఫండ్ ఇవ్వలేదు. దాంతో భౌమిక్ కోర్టును ఆశ్రయించాడు. ఆ బౌమిక్ ఓటీపీలు, ఎంపీఐఎన్‌లు వంటి సున్నిత మైన వాటిని సైబర్ మోసగాళ్లతో షేర్ చేసుకున్నాడని ఎస్బీఐమొదట్లో వాదించింది. అయితే, తాను ఎలాంటి విషయాలను పంచుకోలేదని, రిటైలర్ వెబ్‌సైట్‌లో డేటా ఉల్లంఘన కారణంగానే ఈ మోసం జరిగింది. మోసగాళ్లతో షేర్ చేసుకున్నాడని ఎస్బీఐ మొదట వాధించింది. అయితే, తాను ఎలాంటి సమోచారాన్ని పంచుకోలేదని, రిటైలర్ వెబ్‌సైట్‌లో డేటా ఉల్లంఘన కారణంగానే ఈమోసం జరిగింది. థర్డ్‌పార్టీ యాప్‌లు, ఆన్‌లైన్‌టూల్స్ ఉల్లంఘనల వల్ల జరిగే అనధికార లావాదేవీలకు వినియోగదారుల బాధ్యులను చూడకూడదని ఆర్బీఐ మార్గదర్శకాలను ఉటంకిస్తూ గౌహతి హైకోర్టు సింగిల్ బెంచ్, డివిజన్ బెంచ్ బొమిక్కు అనుకూలంగా తీర్పు ఇచ్చాయి. దీన్ని సవాలు చేస్తూ ఎస్బీఐ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు తీర్పును సమర్థించింది. వినియోగదారుడికి రూ.94,204,80 తిరిగి చెల్లించాలని ఇటీవల తీర్పు ఇచ్చింది.



## వాల్‌స్ట్రీట్‌లో 2 లక్షల ఉద్యోగాలకు ఏఐ కత్తెర!

**వాషింగ్టన్, జనవరి 10:** గ్లోబల్ బ్యాంక్లు వచ్చే మూడు నుంచిఐదేళ్లలో దాదాపు 2 లక్షల ఉద్యోగాలను కత్తిరించొచ్చని బ్లూమ్ బర్గ్ ఇంటెలిజెన్స్ వెల్లడించింది. ఆ సంస్థ టెక్నాలజీ ఆఫీసర్ల సర్వే ఆధారంగా కనీసం 3శాతం మేరకు ఉద్యోగాల కోత ఉండొచ్చు. ఈ అంచనాలు గురువారం పబ్లిష్ చేసింది. ముఖ్యంగా బ్యాక్‌ఆఫీస్, మిడిల్ ఆఫీస్, ఆపరేషన్స్ వంటి విభాగాల్లో ఉద్యోగుల తగ్గింపు చోటుచేసుకొనే ప్రమాదం ఉంది. ఇక కస్టమర్ సర్వీసులో బాట్ మెసేజ్ విభాగాల్లో మార్పులు చోటు చేసుకొంటాయని ఈ నివేదిక తయారు చేసిన టోమస్ నోయెట్జెల్ వెల్లడించారు. నో యూవర్ కస్టమర్ విభాగం కూడా కృత్రిమ మేధ కారణంగా ప్రభావితం కావచ్చని తెలిపారు. రొటీన్గా ఒకేరకమైన పనిచేసే ఏ ఉద్యోగమైనా రిస్క్ ఉన్నట్లే అని వెల్లడించారు. అలాగని అన్ని ఉద్యోగాలను తీసేయకపోయినా, ఉద్యోగుల ట్రాన్స్ఫర్మేషన్‌కు దారి తీయొచ్చని వెల్లడించారు. దాదాపు బ్లూమ్ బెర్గ్ సర్వేలో సమాధానం చెప్పినవారిలో 93 మంది 5-10శాతం ఉద్యోగుల సంఖ్య తగ్గొచ్చని అభిప్రాయపడ్డారు. వీరు అంచనాలు తయారు చేసిన సంస్థల్లో సిటీగ్రూప్, జేపీ మోర్గాన్ చేస్, గోల్డ్ మాన్ శాక్స్ వంటివి ఉన్నాయి. ఇక బ్యాంకుల్లో టెక్నాలజీ మార్పులు 2027 నాటికి వాటి లాభదాయకతను పెంచి 12-17 శాతం వద్దకు చేర్చవచ్చు. వచ్చే మూడు నుంచి ఐదేళ్లలో జనరేటివ్ ఏఐ ద్వారా ఆదాయాలు 5శాతం వరకు వృద్ధి చెందొచ్చని అంచనా వేసింది. ఇప్పటికే ఏళ్లతరబడి ఆధునికీకరణ, ఐటీ సిస్టమ్స్‌పై వెచ్చించిన బ్యాంకులు తాజాగా ఏఐ టూల్స్ వైపు. మొగ్గు చూపుతున్నాయి. మిగిలిన రంగాలతో పోలిస్తే బ్యాంకింగ్లోనే అధిక ఉద్యోగాలు ఏఐతో ప్రభావితం కానున్నాయి. దాదాపు 54శాతం ఉద్యోగాలు ఆటోమేషన్ కావచ్చని సిటీ గ్రూప్ అభిప్రాయపడింది.



## 90% ప్రీమియంతో ఫ్యాబ్‌టెక్ లిస్టింగ్

**ముంబై, జనవరి 10:** ఫ్యాబ్రిక్ టెక్నాలజీస్ కంపెనీ షేర్లు శుక్రవారం స్టాక్ మార్కెట్ లిస్ట్ అయ్యాయి. భారీ ఎత్తున బిడ్లు దాఖలైన ఈ కంపెనీ షేర్లు అరుగేట్రంలో అదరగొట్టాయి. ఏకంగా 90 శాతం ప్రీమియంతో దలాల్ స్ట్రీట్‌లో ఎంట్రీ ఇచ్చాయి. ఇష్యూ ధర ప్రస్తుతం బీఎస్ఈలో రూ.161.50 వద్ద ట్రేడింగ్ ప్రారంభమైంది. ఎస్ఎంఈ వచ్చిన ఈ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్‌లో దూసుకెళ్లింది. చివరిరోజు ఏకంగా 700రెట్లు ఓవర్ సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. రూ.27.74 కోట్లు సమీకరించాలనే ఉద్దేశంతో పబ్లిక్ ఇష్యూకు వచ్చింది. ఇష్యూలో భాగంగా ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.8085గా ప్రకటించారు. ఐపీఓలో భాగంగా 32.64 లక్షల షేర్లను జారీ చేసింది. ముంబయికి చెందిన ఈ కంపెనీ ఫార్మా స్యూటికల్, హెల్త్‌కేర్, బయోటెక్ రంగాల కోసం ప్రీఇంజినీర్డ్, ప్రీఫ్యాబ్రికేటెడ్ మాడ్యులర్ ప్యానళ్లు తయారు చేస్తుంది.




# వాణిజ్యం

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 10:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం మరోసారి నష్టాల్లో ముగిసాయి. ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు, రోజంతా ఒడుదుడుకులు ఎదుర్కొన్నాయి. చివరికి వరుసగా మూడో రోజూ నష్టాల్లో ముగిసాయి. ముఖ్యంగా ఐటి షేర్లు లాభపడగా, ఫైనాన్షియల్, హెల్త్, ఆటోమొబైల్ షేర్లు నష్టాల్లో ముగిసాయి. నిఫ్టీ 23,450 పాయింట్ల దిగువకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 77,682.59 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. తర్వాత లాభనష్టాల మధ్యట్రేడయింది. ఇంట్రాడేలో 77,919.70 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరిన సూచి, మధ్యాహ్నం తర్వాత పూర్తిగా నష్టాల్లోకి జారుకుంది. చివరికి సెన్సెక్స్ 241.30 పాయింట్లు నష్టపోయి 77,378.91 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 95 పాయింట్లు నష్టపోయి 23,431 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ మరో 10 పైసలు పడిపోయి రూ.85.96కు చేరింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎన్‌టిపిసి, అల్ట్రాటెక్ సిమెంట్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, సన్‌ఫార్మా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. టిసిఎస్, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇన్ఫోసిస్, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 78.73 డాలర్ల వద్ద కొనసాగు తుండగా, బంగారం ఔన్సు 2700 మార్కు దాటి 2706 డాలర్ల వద్ద ట్రేడయింది.



## 'సండేని సన్-డ్యూటీ'గా మార్చాలేమో: హర్ష్ గోయెంకా

**ముంబై, జనవరి 10:** వారానికి 90 గంటల పాటు పని చేయాలని, ఆదివారం సెలవులను వదిలేయాలని ఎల్ అండ్ టీ ఛైర్మన్ ఎస్.ఎన్.సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారితీశాయి. ఈ అంశంపై ప్రముఖ పారిశ్రామికవేత్త, ఆర్పీజీ గ్రూప్ ఛైర్మన్ హర్ష్ గోయెంకా స్పందించారు. ఇది వినాశనానికే గానీ.. విజయానికి కాదు అంటూ తన అభిప్రాయాన్ని ఎక్స్ వేదికగా ఏర్పాటు చేసింది. వారానికి 90రోజుల పనా? సండేను సన్‌డ్యూటీ అని.. డే ఆఫ్ భావనను ఓ ఊహాజనిత అని ఎందుకు మార్చకూడదు. కష్టపడి తెలివిగా పని చేయడంపై నాకు నమ్మకం ఉంది. కానీ, జీవితాన్ని శాశ్వతమైన ఆఫీసు షిఫ్టుగా మారిస్తే అది వీక్షాశనానికి దారితీస్తే తప్ప విజయాన్ని తీసుకురాదు. లైఫ్ బ్యాలెన్స్ అనేది ఆప్షన్ కాదు. అవసరం అని నా అభిప్రాయం అని హర్ష్ గొయెంకా ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. వర్క్ స్మార్ట్ నాట్ స్లేవ్ అంటూ హ్యాష్యాగ్ను జత చేశారు. ప్రస్తుతం గోయెంకా పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. ఎల్ అండ్ టీ ఛైర్మన్ ఎస్.ఎన్.సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యలపై కంపెనీ స్పష్టతనిచ్చింది. ఎనిమిది దశాబ్దాలుగా జాతి నిర్మాణమే ఎల్ అండ్ టీకి ప్రధాన లక్ష్యంగా ఉంది. భారత మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, సాంకేతికసామర్థ్యాలను ఎల్అండ్‌టీ మెరుగుపరిచింది. అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగేక్రమంలో అసాధారణ లక్ష్యాలను చేరుకోవాలంటే అసాధారణ కృషి అవసరం. ఈ విస్తృత లక్ష్యాన్నే ఛైర్మన్ వ్యాఖ్యలు ప్రతిబింబించేలా కంపెనీ ప్రతినిధి వివరణ ఇచ్చారు.



## టిసిఎస్ షేర్ల ర్యాలీ

**ముంబై, జనవరి 10:** టాటా గ్రూప్‌కు చెందిన ఐటీ కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ స్టాక్ ఇన్వెస్టర్లకు మంచి లాభాలు తెచ్చిపెడుతోంది. శుక్రవారంసెషన్‌లో మంచి లాభాల్లో కొనసాగుతోంది. ఈ స్టాక్ పెరిగి 5 శాతం లాభంతో రూ.4240 పైనే కొనసాగుతోంది. ఇంట్రాడేలో ఇంకాస్త జోరు పెంచి ఎన్ఎస్ఈలో రూ.4245.90 వద్ద సంఖ్యను తాకింది. ఇన్వెస్టర్లు ఈ షేర్లు కొనుగోలు చేయడానికి మంచి ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. కిందటి సెషన్‌లో ఈ స్టాక్ రూ.4038.85 వద్ద ముగిసింది. అయితే శుక్రవారం ఆరంభంలోనే ఒక్కో షేరుపై దాదాపు రూ.160 వరకు పెరిగి 3 శాతంపైగా లాభంతో రూ.4200 వద్ద ప్రారంభం అయ్యింది. అక్కడి నుంచి ఇంకా ముందుకు దూసుకెళ్తుంది. ప్రస్తుతం టీసీఎస్ మార్కెట్ విలువ రూ.15.34 లక్షల కోట్లు. ఇక స్టాక్ 52 వారాల కంటే ఎక్కువ ధర రూ.4592.25 ఉండగా, కనిష్ట ధర రూ.3591.50గా ఉంది. గత ఐదు రోజుల్లో ఈ స్టాక్ ధర దాదాపు 3 శాతం పెరిగింది. నెల రోజుల్లో మాత్రం 4 పడిపోయింది. ఈ ఆరు నెలల్లో 8 శాతం పుంజుకుని ఏడాది వ్యవధిలో మాత్రం ఈ స్టాక్ 14 శాతం లాభాలను అందించింది. ఇప్పుడు ఈ టాటా స్టాక్ పుంజుకోవడానికి ప్రధాన కారణం అక్టోబర్-డిసెంబర్ త్రైమాసిక ఫలితాల్లో రాణించడం. గురువారం ఈ కంపెనీ క్యూ 3 ఫలితాలను చూపాయి. అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంతో పోల్చి చూస్తే నికర లాభం 11.95 శాతం పెరిగి రూ.12,380కోట్లుగా నమోదు అయ్యింది. ఈ శుక్రవారం సెషన్‌లో స్టాక్ దూసుకుపోయింది. కంపెనీ మార్కెట్ విలువ ఒక్క సెషన్‌లోనే ఏకంగా రూ.70వేల కోట్లకు పైగా పెరిగింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.